ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం : fb.com/vaartha Digital


Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

9-8-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 189 పేజీలు: 10+4 వెల: 6.50

గాజా స్వాధీనానికి ఇజ్రాయెల్ కేబినెట్ ఆమోదం

తమిళనాడుకు ఇక సొంత విద్యావిధానం

5లో

## భారత్‌కు రండి

### రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ప్రధాని మోడీ ఫోన్‌కాల్

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుండడంతో భారత్‌పై అమెరికా దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ఆక్రోశాన్ని వెళ్లగక్కుతున్నారు. తన మాట వినడం లేదంటూ భారత్‌పై ఆయన ప్రతీకార సుంకాలను అంతకంతకు పెంచుకుంటూ పోతున్నారు. అలాంటి వేళ రష్యా అధ్యక్షుడు పుతిన్‌కి భారత ప్రధాని నరేంద్ర మోడీ ఫోన్ చేశారు. భారత్‌లో పర్యటించాలని పుతిన్‌ను ఆహ్వానించారు. ఈ ఏడాది చివరిలో 23వ భారత్, రష్యా వార్షిక శిఖరాగ్ర సదస్సు జరగనుంది. ఈ సదస్సుకు హాజరు కావాలని రష్యా దేశాధ్యక్షుడు పుతిన్‌ను మోడీ కోరారు. దీంతో భారత్, రష్యా మధ్య భాగ స్వామ్యం మరింత బలోపేతం కావ డంపై వీరిరువురు చర్చించారు. ఉక్రెయిన్‌తో >>2

# పట్టణాల్లో ప్లెక్సీలు, హోర్డింగ్‌లకు చెక్

### తగిన అనుమతి ఉంటేనే ఏర్పాట్లు చేయాలి

### లైసెన్స్‌లున్న సంస్థలకే అనుమతులు

**విజయవాడ.ఆగస్టు8,ప్రభాతవార్తప్రతినిధి:** తగిన అనుమతులు లేకుండా ఎక్కడపడితే అక్కడ ప్లెక్లీలు,హోర్డింగులు ఏర్పాటు చేసే పద్ధతికి ఏపీ ప్రభుత్వం ఇక చెక్ పెట్టనుంది. హైకోర్టు ఆదేశాలను అనుసరించి ఈ విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై లైసెన్సులు తీసుకున్న సంస్థల ఆధ్వర్యంలోనే వాటిని ఏర్పాటు చేసేలా మార్గదర్శకాలు సిద్ధం చేస్తోంది. ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాల్లోనూ ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించేలా హోర్డింగ్‌లు పెట్టకుండా పాలసీలో పలు కీలక మార్పులు చేయనుంది. ఈ ప్రకటనల పాలసీలో పలు సవరణలు చేయనున్నారు.

ఏజెన్సీల నుంచి ఫీజులు వసూలు చేస్తారు.


**హోర్డింగ్‌లు పెట్టే ప్రతి ఏజెన్సీ పుర, నగరపాలక సంస్థల నుంచి విధిగా లైసెన్సులు తీసుకోవాలి.**

అక్రమంగా, అభ్యంతరకరమైన ప్రాంతాల్లో ఏర్పాటు చేసే హోర్డింగ్‌ల తొలగింపునకు ప్రత్యేక బృందాల ఏర్పాటు. కమిషనర్లు ఎప్పటికప్పుడు హోర్డింగ్‌లను తనిఖీ చేయాలి.

హైకోర్టు గతంలోనే ప్రశ్నించింది: హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు, బోర్డుల ఏర్పాటుకు అనుమతిచ్చే విషయంలో నగరపాలక సంస్థలు, పురపాలక సంస్థలు, స్థానిక సంస్థలకు మార్గదర్శనం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఏదైనా విధానాన్ని రూపొందించిందా? వర్షం, బలమైన గాలులు వీచినప్పుడు వాటి వల్ల ప్రమాదం జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను అందులో పొందుపరిచారా? రాష్ట్రంలో అధికారికంగా ఏర్పాటు చేసిన ప్రచార బోర్డులు, హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు ఎన్ని? అనధికారికంగా ఏర్పాటు చేసినవెన్ని, ఇలాంటి వాటిపై అందిన ఫిర్యాదులెన్ని, వాటిలో ఎన్నింటిని పరిష్కరించారుఖీ అని హైకోర్టు గతంలోనే ప్రశ్నించిన సంగతి తెలిసింది. ఈ వివరాలతో నివేదిక ఇవ్వాలని పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శిని ఆదేశించింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్‌ఠాకుర్, జస్టిస్ చీమలపాటి రవిలతో కూడిన ధర్మాసనం ఇటీవల ఈ ఉత్తర్వులిచ్చింది.

అక్రమంగా ఏర్పాటు చేస్తున్న హోర్డింగ్‌లు, బ్యానర్లను తొలగించడంలో అధికారులు విఫలమయ్యారంటూ డాక్టర్ అగరాల ఈశ్వర్‌రెడ్డి 2018లో హైకోర్టులో పిల్ వేశారు. ఇటీవల విచారణ జరిపిన ధర్మాసనం నగరాలు, పట్టణాలు ఉన్నది విచ్చలవిడిగా >>2

# గాడిన పడిన సంక్షేమం




### ఆదాయవనరుల వృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

### ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించాలి

### కేంద్రనిధులు పూర్తిగా రాబట్టాలి: సిఎం చంద్రబాబు

**విజయవాడ, ఆగస్టు 8, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆదాయ ఆర్జనరంగాలపై దృష్టి పెట్టాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. ఆ మేరకు సీఎం ఓ కార్యాలయం నుంచి వివిధ శాఖలకు ఆదేశాలు జారీ అయ్యాయి. సంస్కరణల అమలు ద్వారా రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను గాడిలో పెట్టామన్నారు. సంక్షేమం అందిస్తూ అభివృద్ధి కార్యక్ర మాలు చేపడుతున్నామని ఆదాయార్జన శాఖల ద్వారా మరింత రెవెన్యూ పెరగాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, మైనింగ్, స్టాంపులు రిజిస్ట్రేషన్లు, మున్సిపల్, పంచాయతీరాజ్, అటవీశాఖల అధికారులు దృష్టి పెట్టి పనిచేయాలన్నారు. ఆయా శాఖల్లో ఆదాయార్జనకు సంబంధించి పురోగతిపై అధికారులు ఎప్పటికప్పుడు అప్డేట్ నివేదికలు ఇవ్వాలన్నారు. లక్ష్యాలకు అనుగుణంగా ఆదాయ సముపార్జన అనేది ఎంత వరకు చేయగలిగామనే విషయంలో నిర్దేశిత లక్ష్యం, ఆలోచన ఉండాలన్నారు. రాష్ట్రంలోని ఆదాయార్జన శాఖలు సొంతంగా ఆదాయాలు పెంచుకోవడం పైనా దృష్టి సారించాలి. ఆదాయ సముపార్జనలో ఉన్న లీకేజీలను గుర్తించి వాటిని నివారిస్తూ రాష్ట్రానికి ఆదాయం పెంచేలా చూడాలి. ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాల్లో ఆదాయాలను ఎలా ఆర్జించాలనే అంశాలపై దృష్టి సారించాలి. వివిధ పథకాల్లో కేంద్రం నుంచి ఎలా నిధులు ఉన్నాయో గుర్తించి ఆ మేరకు ప్రతి పైసాను రాష్ట్రానికి తెచ్చుకునేలా కార్యాచరణ అమలు చేయాలి. రాష్ట్ర సొంత ఆదాయాలు పెంచుకుంటూనే కేంద్ర నిధులపై దృష్టి పెడితే రాష్ట్ర ఖజనాకు నిధుల ఇన్ ఫ్లో పెరుగుతుంది. ఈదిశగా అధికారులు నిరంతరం పని చేస్తూనే ఉండాలి అని ముఖ్యమంత్రి సూచించారు. 2014-19 మధ్య కాలంలో చేప ట్టిన రూ.180కోట్ల విలువైన ఉపాధి హామీ పనులను గత ప్రభుత్వం నిలిపేసింది. దీని వల్ల ఆ డబ్బులు కేంద్రం నుంచి రాలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆగిపోయిన ఉపాధి హామీ పనులను తిరిగి రీఓపెన్ చేయించాం. ఏడాది పాటు నిరంతరం ఫాలో అప్ చేయడం వల్ల 3.52లక్షలకు పైగా పనులను మళ్లీ రీ ఓపెన్ చేసేందుకు కేంద్రం అంగీకరించింది. దీనికి సంబంధించి కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేరకు త్వరగా ప్రాసెస్ చేయాలి. ఓ నెల రోజుల్లోగా ఈ పనులకు సంబంధించిన రూ.180 కోట్లు వచ్చేలా చేయాలి. ఇక గత ఏడాది లానే ఈసారి కూడా గ్రామాల్లో నరేగా పనులను ప్రాధాన్యతల వారీగా గుర్తించి గ్రామ సభల్లో ఆమోదం తీసుకోవాలి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎక్సైజ్, ఇసుక, మైనింగ్, స్టాంపులు రిజిస్ట్రేషన్ల లాంటి శాఖల్లో సంస్కరణలు తెచ్చాం. ఇవిసత్ఫలితాలు ఇస్తున్నాయి. ఈ సంస్కరణలతో ప్రజలకు మేలు జరుగుతోంది. రాష్ట్రానికి కొంతమేర ఆదాయం పెరిగింది. ప్రజలతో నిత్యంసంబంధం కలిగిఉండే ఆదాయార్జన శాఖల పనితీరు >>2



## మోడీజీ! మీరు చైనా రండి

### ఆహ్వానించిన జిన్‌పింగ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** భారత్‌తో వాణిజ్య చర్చలు నిలిపివేసినట్లు ట్రంప్ ప్రకటించడం అంతేకాకుండా 50శాతానికి సుంకాలు పెంచడం వంటి అంశాలపై విభేదించిన భారత్‌తో కటీఫ్ చెపుతున్న ట్రంప్ వైఖరి ఇలా ఉంటే మరోపక్క భారత్‌తో దౌత్యబంధాలు మరింతపెంచుకునేందుకు ప్రపంచదేశాలు తహతహలాడుతున్నాయి. ఇందులోభాగంగానే ఆగస్టు చివరిలో తియాంజిన్ నగరంలోజరిగే >>2

# ఇక న్యాయం జరగదా?

**పులివెందుల, ఆగస్టు 8, ప్రభాతవార్త:** ఈ ప్రాంత ప్రజలు కొత్త పులివెందులను కోరుకుంటున్నారని పూర్తిగా మార్పు చెందాలని హింస లేని న్యాయం,ధర్మం ఉండేప్రాంతం గా పులివెందుల మారాలని మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి కుమార్తె డాక్టర్ సునీత అన్నారు. దివంగత నేత వైయస్ వివేకానంద రెడ్డి 74వ జయంతిని పురస్కరించుకొని నివాళులర్పించడానికి ఆయన సతీమణి సౌభాగ్యమ్మ కుమార్తె సునీత అల్లుడు రాజశేఖర్‌రెడ్డిలు పులివెందులకు వచ్చారు. వైయస్ కుటుంబ సమాధితోట యందు వైయస్ వివేక సమాధికి పూలమాలవేసి నివాళులర్పించారు. పట్టణంలోని పాల డెయిరీకి సమీపంలో ఉన్న వివేకానంద రెడ్డి ఇంటి వద్ద డాక్టర్ సునీత మీడియాతో మాట్లాడుతూ మేమంతా పాత ఎస్బిఐ బ్యాంక్ సమీపంలో నివసిస్తున్నప్పుడు అవినాష్ రెడ్డి చిన్నపిల్లవాడిని మాతోపాటు ఆడు కుంటూ ఉండేవాడని అలాంటి అవినాష్ రెడ్డి ఇలా చేస్తాడని కలలో కూడా ఊహించుకోలేదని, అవినాష్ రెడ్డిని వైయస్ వివేకానంద రెడ్డి మంచి నాయకుడిగా మార్చాలనుకున్నాడు అని కానీ వారు అర్థం చేసుకోలేకపోయారన్నారు. నాన్న మృతి చెంది ఖచ్చితంగా ఆరు సంవ త్సరాలు అవుతుందని మృతి చెందిన రోజున నాన్నను చంపినది ఆదినారాయణ రెడ్డి బీటెక్ రవి సతీష్ రెడ్డి లని నమ్మించారని పోలీసులను నాడు బెదిరించి రక్తమంతా శుభ్రం చేసి కట్లు కట్టి మేము వచ్చే సమయానికి బయటకు తెచ్చి పెట్టారన్నారు. ఏనాడు కూడా అవినాష్ రెడ్డి ఇలా చేయించారన్న అనుమానం నాకు రాలేద న్నారు. అయితే ప్రభుత్వం మారింది విచారణ సిట్ బృందాలు మారుతున్నా యి కానీ న్యాయం జరగలేదు. పోలీసులను అడ్డుపెట్టుకొని చివరకు సిబిఐని కూడా నిర్బంధించారు. సిబిఐ అరెస్టు చేయడానికి వెళితే ఆసుపత్రికి వెళ్లే ఒక మార్గానంతటిని కూడా పోలీసులచే మూసి వేయించారు ఎవరు పోలీసులను అడ్డం పెట్టుకున్నారు, ఎవరు పక్షపాతం పోయి ఇచ్చారు, ఎవరికి తొత్తులుగా పనిచేశారు వైకాపా వారికి తెలియదా అని ప్రశ్నించారు.

నాడు అంతక్రియలకు వెళ్లే సమయంలో పులివెందుల పట్టణం గుండా వెళతారు అనుకుంటే అక్కడ జనాలు ఉండరు చూసేదానికి బాగుండదు షార్ట్ డిస్టెన్స్ లో వెళ్దాం అని చెప్పి నేడు ఘర్షణలో దెబ్బలు తగిలి నందుకే ప్రధాన వీధుల గుండా ర్యాలీగా వెళ్లారు అంటే నాడు వారే చేశారు కాబట్టి షార్ట్ డిస్టెన్స్ అన్నట్టు అర్థమవు తోందన్నారు. సుప్రీంకోర్టులో అయినా మాకు న్యాయం లభిస్తుంది అని విశ్వసిస్తున్నానన్నారు. పులివెందులలో పాత పులివెందులగా అంటే బెదిరింపులు, హత్య రాజకీయాలు ఉన్నటువంటి ప్రాంతంగా వైకాపా వారు చూడాలని చూస్తున్నారని ప్రజలందరూ ఆలోచించాలని పులివెందులలో ఒక మార్పు తీసుకురావాలని ఆమె కోరారు.

ఈ ఎన్నికల్లోనైనా ఆ మార్పు వైపు ప్రజలు ఆలోచించాలన్నారు.



శుక్రవారం మీడియాతో మాట్లాడుతున్న సునీత

### అవినాష్ అలా చేస్తాడనుకోలేదు..

### గత పాలనలో సిబిఐని కూడా నిర్బంధించారు

### హింసలేని పులివెందులను చూడాలి

### సంచలన వ్యాఖ్యలు చేసిన వివేకా కుమార్తె సునీత




# ఇసికి రాహుల్ 5 ప్రశ్నలు

### ఓటు హక్కుపై మీరు దాడిచేస్తే మీపై మేం చేస్తాం

### ఒక వ్యక్తి.. ఒక ఓటు మీకు లెక్కలేదా?

### తీవ్ర ఆరోపణలు చేసిన కాంగ్రెస్ అగ్రనేత

**బెంగళూరు, ఆగస్టు 8:** బీహార్ ఓటర్ల జాబితా సవరణ 'సర్'పై తీవ్ర ఆరోపణలుచేసిన ఎఐసిసి నాయకుడు రాహుల్‌గాంధీ ఆధారాలుచూపించాలని లేదంటే దేశప్రజలకు క్షమాపణలు చెప్పాలని సంజాయిషీ కోరిన భారత ఎన్నికల సంఘానికి రాహుల్‌గాంధీ కూడా ధీటుగా అల్టిమేటమ్ ఇచ్చారు. అంతేకాకుండా తాము సంధించిన ఐదు ఆరోపణలకు సమాధానాలు ఇవ్వాలని ఆరోపించారు. భారత ప్రజలకు రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కుపై మీరు దాడిచేస్తే, మీపై మేం దాడి చేస్తామని రాహుల్, కేంద్ర ఎన్నికల >>2

### ఆరోపణలు రుజువు చేయకుంటే క్షమాపణ చెప్పాల్సిందే: సవాల్ విసిరిన ఇసి

2లో



## భర్తల పేరుతో చెట్లకు రాఖీలు

### గోండు మహిళల వింత ఆచారం

**చింద్వారా(ఎంపి), ఆగస్టు 8:** రక్షా బంధన్ అంటే అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల పవిత్ర బంధానికి ప్రతీకగా రాఖీలు కట్టి ఒకరినొకరు తమ అప్యాయతలను తెలుపుకునే రోజుగా భావిస్తారు. అయితే మధ్యప్రదేశ్‌లోని కొన్ని గ్రామాల్లో మహిళలు నేటికీకూడా తమ సోదరుడిని తమ రక్షకుడిగా భావించరు. అందుకే వారు వారి సోదరులకు రాఖీలు కట్టరు. ఈగిరిజనతెగ మహిళలు తమ >>2

## ముగ్గురు కెజిహెచ్ వైద్యుల అరెస్ట్






### 'సృష్టి' కేసులో తవ్వేకొద్దీ అక్రమాలు

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త:** సృష్టి ఫెర్టిలిటీ కేసు రాష్ట్రవ్యాప్తంగాసంచలనం సృష్టిస్తోంది. శిశువుల అక్రమ రవాణా,మధ్యవర్తుల హస్తంతో నడిచిన ఈ అమానవీఘటనలో అరెస్టుల పర్వం కొనసాగుతోంది. తాజాగా విశాఖలోని కింగ్ జార్జ్ హాస్పిటల్ (కేజిహెచ్)కుచెందిన ఇద్దరు వైద్యులను గోపాలపురం పోలీసులు గురువారం అరెస్ట్ చేయగా వారిలో మత్తు వైద్య విభాగాధిపతి డాక్టర్ వాసుపల్లి రవి కుమార్, ప్రసూతి విభాగం అసిస్టెంట్‌ప్రొఫెసర్ ఉషాదేవి ఉన్నారు. ఇక వాసుపల్లి రవి కుమార్ మాజీ ఎమ్మెల్యే తమ్ముడు కావడంతో ఈ కేసులో మరోరాజకీయ కోణాన్ని తీసుకు రాబోతుంది. ఇదివరకు ఇదే కేసులో అరెస్టయి,బెయిల్‌పై విడుదలైన డాక్టర్ విద్యుల్లత కూడా కేజిహెచ్ పిల్లల విభాగంలో >>2

# డిసెంబరుకు టిడ్కో గృహాలు

### 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు


### తొలివిడతలో 650 పట్టాల అందజేత

### తల్లికివందనం కింద పదివేల కోట్లు జమ

**నెల్లూరు, ఆగస్టు 8 ప్రభాతవార్త- వైద్యం:** రాష్ట్రంలో ఆర్థిక లోటు ఉన్నప్పటికి అభివృద్ధి, సంక్షేమ పథకాలు రెండుకళ్ళుగా భావించి ముందుకు వెళ్తున్నామని రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి నారాయణ అన్నారు. శుక్రవారం స్థానిక 54వ డివిజన్‌లోని భగత్ సింగ్‌కాలనీలో నిర్వహించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుచేతుల మీదుగా వర్చువల్ విధా నంలో పట్టాలుపంపిణీ కార్యక్రమం సందర్భంగా >>2



శుక్రవారంనఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి నారాయణ తదితరులు



## 'సురక్షితం'లో ఇండియా.. 67

### దేశంలో టాప్ మంగళూరు

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** నంబియో సేఫ్టీ ఇండెక్స్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న సురక్షిత నగరాలు, దేశాలు2025 జాబితాను విడుదల చేసింది. అందులో భారత్‌లోని 10 నగరాలు కూడా ఉన్నాయి. భారతదేశానికి చెందిన సురక్షిత నగరాల్లో కర్ణాటకలోని మంగళూరు తొలి స్థానంలో నిలిచింది. దేశ రాజధాని ఢిల్లీ అట్టడుగున ఉంది. గుజరాత్‌లోని వడోదర, అహ్మదాబాద్, సూరత్ నగరాలకు కూడా టాప్ 10 ఈ జాబితాలో స్థానం దక్కింది. కానీ హైదరాబాద్ నగరానికి టాప్10 >>2

# రూ.44వేల కోట్లతో జాతీయ రహదార్లు

**విజయవాడ,ఆగస్టు 8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో రూ.44వేల కోట్ల విలువైన జాతీయరహదారుల నిర్మాణంఅమరావతిలో హరిత భవనాల నిర్మాణానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ పేర్కొన్నారు. వాటి నిర్మాణాన్ని ప్రోత్సహించేందుకు ఇంపాక్ట్ ఫీజు,రెరా రిజిస్ట్రేషన్ ఫీజుల్లో ప్రత్యేక రాయితీలు ఇస్తామని ప్రకటించారు. విజయవాడలో సీఐఐ ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్(ఐజీబీసీ),రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో గ్రీన్ ఆంధ్ర సమ్మిట్-2025లో ముఖ్య అతిథిగా మంత్రి పాల్గొని ప్రసంగించారు. 'రాష్ట్రంలో హరిత భవనాల విస్తీర్ణం పెంచాలని సిఎం చంద్రబాబు పలు సూచనలు చేశారు. పర్యావరణ హిత భవనాల నిర్మాణమే ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు ప్రత్యామ్నాయం.గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ, 20 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులు,ప్రకృతి వ్యవసాయం వంటి ప్రాజెక్టులను ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది, అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్,ఏపీ సీఆర్డీఏ కమీషనర్ కన్నబాబు,కో-చైర్మన్ గణేష్ సాయి,చైతన్య,సిఐఐ ఏపీ చాప్టర్ ఉపాధ్యక్షుడు నరేంద్రకుమార్,క్రెడాయ్ ఏపీ చాప్టర్ ప్రధాన కార్యదర్శి రాంబాబు,నరెడ్కో ఏపీ చాప్టర్ కార్యనిర్వాహక ఉపాధ్యక్షుడు కిరణ్‌కుమార్ పాల్గొన్నారు. ఐజీబీసీ ధృవీకరణ పొందిన హరిత భవనాలకు ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహకాలను ప్రకటించింది. సిల్వర్,గోల్డ్,ప్లాటినం రేటింగ్ పొందిన బహుళ అంతస్థుల భవనాలకు ఇంపాక్ట్ ఫీజులో 10,15,20 శాతం రాయితీ. ఇంధన సామర్థ్యం,మెరుగైన నీటి వ్యవస్థతో నిర్మించి, సిల్వర్, గోల్డ్,ప్లాటినం రేటింగ్ పొందిన భవనాలకు ఏపీ రెరా రిజిస్ట్రేషన్ ఫీజులో 10,15,20 శాతం రాయితీ ప్రాజెక్ట్ పూర్తియిన తర్వాత ఐజీబీసీ ధృవీకరణ సమర్పించిన వాటికి రాయితీ వర్తింపుకొత్తగా నిర్మించే మెట్రో రైల్వేస్టేషన్లలో గ్రీన్ బిల్డింగ్ విధానాలను అమలు చేసేలా ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీఎంఆర్‌సీఎల్), సిఐఐ ఐ.జీబీసీల మధ్య అవగాహన ఒప్పందం.దీని ద్వారా ఇంధన సామర్థ్యం,పర్యావరణ అనుకూల సామగ్రి,నీటి సంరక్షణ,పునరుత్పాదక ఇంధనం ఆధారంగా పట్టణరవాణా వ్యవస్థ వంటి అంశాలకు ప్రాధాన్యంవిశాఖలో హరిత భవనాల నిర్మాణం.వ్యర్థాల నిర్వహణలో ఆధునాతన విధానాలు కాలుష్యరహితంగా నగరాన్ని తీర్చిదిద్దే లక్ష్యంతో గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ >>2

### అమరావతిలో హరిత భవనాల నిర్మాణాలు

### విజయవాడలో గ్రీన్ ఆంధ్ర సమ్మిట్‌లో మంత్రి నారాయణ

## జిఎస్టీ జ్యుడీషియల్ సభ్యునిగా వేమిరెడ్డి



**విజయవాడ, ఆగస్టు 8, ప్రభాతవార్త :** సీనియర్ న్యాయవాది వేమిరెడ్డి భాస్కరరెడ్డి జిఎస్టీ జ్యుడిషియల్ సభ్యునిగా నియమితులయ్యారు. 1987నుండి న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న ఆయన పన్నుల చట్టాల్లో మంచి ప్రావీణ్యం సాధించారు. ఈ అనుభవంతో 1993లో పన్నుల విభాగంలో ప్రత్యేకఅసిస్టెంట్ ప్రభుత్వ ప్లీడర్‌గా నియమితులైనారు. తెలంగాణ హైకోర్టు ఆయనను సీనియర్ న్యాయవాదిగా గుర్తించింది. ఈ సందర్భంగా ఆయన >>2



శుక్రవారం బెంగళూర్‌లో జరిగిన 'ఓట్ అధికార్ ర్యాలీ'లో పాల్గొన్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, ఖర్గే, సిఎం సిద్దరామయ్య, డికె తదితరులు

# ఇసికి రాహుల్ 5 ప్రశ్నలు

>> సంఘాన్ని హెచ్చరించారు. ఎన్నికల్లో ప్రధానంగా ఐదు విధాలుగా అక్రమాలు జరిగాయని తాము లేవనెత్తిన ప్రశ్నలకు ఇసి సంజాయిషీ ఇవ్వాలని డిమాండ్‌చేసారు.

1. డిజిటల్ ఓటర్ల జాబితాను ఎందుకు దాచిపెడుతున్నారు?
2. సిసి ఫుటేజిని ఎందుకు ఎవరి ఆదేశాలతో తొలగిస్తున్నారు?
3. నకిలీ ఓట్ల నమోదును ఎందుకు అడ్డుకోలేకపోతున్నారు?
4. విపక్షాలను ఇసి ఎందుకు భయపెడుతోంది?
5. బిజెపి ఏజెంట్‌గా ఇసి మారిపోయిందా? అని ప్రశ్నలు సంధించారు.

ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్‌చేసారు. భారత ప్రజాస్వామ్యం ఎంతో అమూల్యమైనదని ప్రజలకు ఉన్న ఓటుహక్కుపై ఇసి దాడిచేస్తోందని మండిపడ్డారు. ఇది కేవలం తన గొంతుక కాదని, యావత్ హిందుస్థాన్ గొంతుక అని స్పష్టం చేశారు. ఎన్నికల మోసం ఫిర్యాదుపై తన నుంచి ఇసి అఫిడవిట్ కోరిందని, కానీ తాను ఇప్పటికే లోక్‌సభలో రాజ్యాంగంపై ప్రమాణం చేశానని రాహుల్ గుర్తుచేశారు. రాజ్యాంగ మౌలిక సూత్రం 'ఒక వ్యక్తి, ఒక ఓటు' అని, ఇసి అధికారులు దానిపైనే దాడి చేస్తున్నారని విమర్శించారు. మీరు పేదలపై దాడి చేస్తున్నారంటూ మండిపడ్డారు. ఎన్నికల్లో మోసం చేసి సులభంగా తప్పించుకో వచ్చని అనుకుంటే పొరపాటని, సమయం పట్టినా మిమ్మల్ని ఒక్కొక్కరిగా పట్టుకుంటామని రాహుల్ వార్నింగ్ ఇచ్చారు. బెంగళూరుసెంట్రల్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఒక్క మహాదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్‌పై మాత్రమే తాము దృష్టి సారించామని, అక్కడ బీజేపీ, ఈసీ కుమ్మక్కై మోసానికి పాల్పడినట్లు స్పష్టమైన ఆధారాలు లభించాయని రాహుల్‌గాంధీ ఆరోపించారు. ప్రతి ఆరుగురిలో ఒక ఓటును తారుమారు చేశారని రాహుల్‌గాంధీ చెప్పారు. ఈ మోసం ఐదు ప్రధాన పద్ధతుల్లో జరిగిందని ఆరోపించారు.

## ఆరోపణలు రుజువు చేయకుంటే క్షమాపణ చెప్పాల్సిందే: సవాల్ విసిరిన ఇసి

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన ఓటర్ల జాబితా అక్రమాల ఆరోపణలపై భారత ఎన్నికల సంఘం తీవ్రంగా స్పందించింది. రాహుల్ విశ్లేషణను అర్థం పర్థం లేనిదిగా అభివర్ణించిన ఇసి, ఆయన తన ఆరోపణలకు కట్టుబడి ఉంటే ప్రమాణ పూర్వకంగా ఫిర్యాదు చేయాలని, లేనిపక్షంలో దేశానికి క్షమాపణ చెప్పాలని శుక్రవారం సవాల్ విసిరింది. గురువారం సాయంత్రం జరిగిన ఇండియా కూటమి సమావేశంలో రాహుల్ గాంధీ, 2024 లోక్‌సభ ఎన్నికల సందర్భంగా కర్ణాటకలోని ఓ అసెంబ్లీ సెగ్మెంట్‌లో భారీగా ఓట్ల అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ ఒక ప్రజెంటేషన్ ఇచ్చారు. తమ సర్వేలో ఒకే ఓటరుపేరు పలుమార్లు నమోదు కావడం, ఇతర రాష్ట్రాల ఓటర్ల జాబితాలోనూ అదే వ్యక్తిపేరు ఉండటం, ఉనికిలోలేని చిరునామాలు, ఒకే ఇంటి నంబర్‌పై వందలాది ఓట్లు, ఫొటోలు సరిగా లేని గుర్తింపు కార్డులు, కొత్త ఓటర్ల కోసం ఉద్దేశించిన ఫారం6 దుర్వినియోగం వంటి అనేక అవకతవకలను గుర్తించినట్లు ఆయన వివరించారు. అంతేకాకుండా, అధికార బీజేపీకి ప్రయోజనం చేకూర్చేలా ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్‌ను రూపొందించిందని, డిజిటల్‌ఓటర్ల జాబితాను తమకు ఇవ్వడానికి నిరాకరిం చిందని రాహుల్ ఆరోపించారు. ఈ ఆరోపణలను ఇసి తీవ్రంగా ఖండించింది. "రాహుల్ గాంధీ తన విశ్లేషణను, ఈసీపై చేసిన ఆరోపణలను నిజమని నమ్మితే, ప్రమాణ పత్రంపై సంతకం చేయడానికి ఎలాంటి అభ్యంతరం ఉండకూడదు. ఒకవేళ ఆయన సంతకం చేయ కపోతే, ఆయన తన విశ్లేషణను నమ్మడం లేదని స్పష్టమవుతుంది. ఆ పక్షంలో ఆయన దేశానికి క్షమాపణ చెప్పాలి. ఆయన ముందు ఈ రెండే మార్గాలున్నాయి" అని ఇసి వర్గాలు స్పష్టం చేశాయి. ఈ వ్యవహారంపై బీజేపీ కూడా స్పందించింది. రాహుల్ గాంధీ తన ఆరోపణలకు సంబంధించిన అనర్హుల జాబితాను ఎందుకు సమర్పించడం లేదని బీజేపీ మీడియా సెల్ చీఫ్ అమిత్‌మాలవీయ ప్రశ్నించారు. ఆయన ఆధారాలు సమర్పిం చడంలో విఫలమైతే, ఇదంతా కేవలం రాజకీయ నాటకమని స్పష్టమవుతుంది. ప్రజల మనసుల్లో సందేహాలు రేకెత్తించి, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించే రాజ్యాంగబద్ధ సంస్థ ప్రతిష్ఠను దెబ్బతీయడానికే ఆయన ప్రయత్నిస్తున్నారని మాలవీయ విమర్శించారు.

# మరో రెండు రోజులు వర్షాలు

**విజయవాడ,ఆగస్టు8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పలు చోట్ల సాధారణ వర్షాలు కురిసాయి. కొన్ని ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు పడ్డాయి. ఒక్కటి, రెండు చోట్ల కుంభవృష్టి పడింది. ఆంధ్రప్రదేశ్‌లో వేడి, ఉక్కపోతతో ఇబ్బందిపడుతున్న ప్రజలకు వాతావరణశాఖ శుభవార్తతెలిపింది. వాతవరణ శాఖ ముందస్తుగానే రాయలసీమ, ఉత్తర తమిళనాడు మీదుగా ద్రోణి విస్తరించి ఉందని, దీని ప్రభావంతో శుక్రవా రం రాయలసీమలో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. శనివారం తరువాత రాష్ట్రవ్యాప్తంగా జోరుగా వానలు కురిసే అవకాశం ఉంటుందని అంచనా వేసింది. ఎపి లో నైరుతి రుతుపవనాలు చురుగ్గా మారుతుండడంతో ఇప్పటికే పలు ప్రాంతాల్లో వానలు కురుస్తున్నాయి. బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతుండగా.. మరో రెండు వారాల్లో ఎక్కువ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. రాష్ట్రంలో రుతుపవనాలు ప్రవేశం తరువాత ఆశించిన వర్షపాతం నమోదు కాలేదు. జూన్ 1వ తేదీ నుంచి ఇప్పటివరకు సగటున 288.8 మి.మీ వర్షం కురవాల్సి ఉండగా.. 215.6 మి.మీ వర్షం కురిసింది. ఈ నెలలో అధిక వర్షాలు కురిసేందుకు అవకాశం ఉంది. అయితే గతంలో మాదిరి ఏకధాటిగా వర్షాలు పడే అవకాశాలు తక్కువగా ఉన్నాయని ఐఎండి మాజీ డైరెక్టర్ జనరల్ కెజె.రమేశ్ వెల్లడించారు. సెప్టెంబర్ నెల నాటికి సాధారణ కంటే ఎక్కువ వర్షపాతం నమోదవుతుందని ఆయన అంచనా వేశారు. నేడు, రేపు.. మంగళవారం, బుధవారాల్లో కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ చెబుతోంది. శుక్రవారం మన్యం, అల్లూరి, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. పిడుగుపాటు పట్ల అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. మిగిలిన జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేశారు. కాగా గురువారం నెల్లూరు జిల్లాలోని వింజమూరులో అత్యధికంగా 73.5 మి.మీ వర్షపాతం నమోదైంది.

## మహిళల అభ్యున్నతికి పెద్దపీట:మంత్రి నారాయణ

**నెల్లూరు, ఆగస్టు 8, ప్రభాతవార్త -వైద్యం:** మహిళల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. ఇందులో భాగంగా మైపాడు గేట్ స్మార్ట్ సిటీలో ఏర్పాటు చేస్తున్న కంటైనర్లను మంత్రి నారాయణ పరిశీలించారు. ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. తమ ఆర్థికాభివృద్ధికి షాపులు కేటాయించి, లక్ష రూపాయలు ఆర్థిక సాయం చేసిన మంత్రికి మెప్మా మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. నెల్లూరు సిటీలో 1000 మంది మెప్మా మహిళలకు షాపులు కేటాయించాలన్నది తమ లక్ష్యమని అందులో భాగంగానే తొలి విడతలో 240 షాపులు ఆమోదం తెలిపామన్నారు. 120 షాపులు ఈ నెలలోనే ప్రారంభిస్తామని, ఒక్కో షాపు ఏర్పాటుకు నాలుగు లక్షలు ఖర్చు అవుతోందన్నారు. మెప్మా కార్పొరేసన్‌ల నుంచి రెండు లక్షలు సబ్సిడీ వస్తుందని, రెండు లక్షలు బ్యాంకు రుణం ఇస్తుందన్నారు. షాపులు తీసుకొన్న మహిళలకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు సొంత నిధి నుండి ఇస్తానన్నారు. బ్యాంకులోను లక్షరూపాయలే ఉంటుందన్నారు. చెన్నై బర్మబజార్‌లో వ్యాపారులను పరిశీలించేందుకు మెప్మా మహిళలను పంపించామన్నారు. ఈ ఐదేళ్లలో అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తామని ఘంటా పథంగా తెలిపారు. వెయ్యి మందికి నా కుటుంబం నుంచి లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తానన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాటను తూచా తప్పక అమలు చేస్తామని ఆర్థిక పరిస్థితి భాగా లేకపోయినా అభివృద్ధి, సంక్షేమం కొనసాగి స్తున్నామన్నారు. మంచి చేస్తుంటే వైఎస్సార్‌సీపీ ఓర్వలేకుందని, పని లేక కోడిగుడ్డు మీద ఈకలు పీకుతున్నారన్నారు.. నేను మాటలు మంత్రిని కాదని చేతల మంత్రిని నారాయణ తెలిపారు. ఎవరెన్ని చేసినా అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతాను అన్నారు. కార్యక్రమంలో కమీషనర్ నందన్‌తో పాటు టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ విజేతరెడ్డి, నగర అధ్యక్షుడు మామిడాల మధు, లెక్కల వెంకటరెడ్డి, నారాయణరెడ్డి, శేషమ్మ, రత్నమ్మ, టీడీపీ ముఖ్యనేతలు, తదితరులు పాల్గొన్నారు.

## పాడేరులో నేడు అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం

### హాజరు కానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**విజయవాడ ఆగస్టు8,ప్రభాతవార్తప్రతినిధి:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తూనే గిరిజన ప్రాంతాల్లో నూతన అధ్యాయం ఆరంభమైంది. ఏజెన్సీ జిల్లాల్లోని ఆదివాసీల జీవితాల్లో వెలుగులు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిత్యం కృషి చేస్తోంది. గతంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాలను మైదాన ప్రాంతాలతో సమానంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా ఆగస్టు 9వ తేదీన ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాడేరులో జరుగనున్న కార్యక్రమానికి హాజరు కానున్నారు.

# గాడిన పడిన సంక్షేమం

>>మెరుగ్గా ఉండాలి. ఆయా శాఖల పనితీరు మీద ప్రజల్లో సంతృప్తి స్థాయి కూడా పెరగాలి. ప్రస్తుతం అన్న క్యాంటీన్లు, పెన్షన్ల పంపిణీ వంటి వాటిల్లో సంతృప్తి స్థాయి 90 శాతం దాటింది. స్టాంపులు రిజిస్ట్రేషన్లు, మున్సిపల్, పంచాయతీ రాజ్, ఎక్సైజ్, గనులు వంటి శాఖల్లో కూడా సంతృప్త స్థాయి కూడా 90శాతం వచ్చేలా అధికారులు పని చేయాలని చంద్రబాబు ఆదేశించారు. ఆదాయార్జన శాఖలను లీడ్ చేస్తున్న అధికారులు వినూత్నంగా ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఈ శాఖలకు చెందిన అధికారులు చక్కటి నాయకత్వం అందిస్తే ఆయా శాఖల పని తీరు మరింత మెరుగ్గా ఉంటుంది. నాయకులుగా ఆలోచించి..పని చేస్తే..ఎలాంటి సమస్యకు అయినా పరిష్కారం లభిస్తుంది. రాష్ట్రానికి అభివృద్ధి ఎంత ముఖ్యమో.. సంక్షేమమూ అంతే ముఖ్యం. రెండు సమపాళ్లల్లో ఉండాల్సిందే. ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకుని.. రాష్ట్రాన్ని మరింత ప్రగతి బాటన పయనించే విధంగా పని చేయాలని సీఎం స్పష్టం చేశారు. అన్ని రంగాల్లో అభివృద్ధి సాధనే లక్ష్యంగా కుటుంబాన్ని ఒక యూనిట్‌గా చేసుకుని పథకాలను రూపొందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఆర్థిక, ప్రణాళిక, ఇతర కీలక శాఖల అధికారులతో ఆయన అభివృద్ధి, జిఎస్ డిపి వంటి అంశాలపై సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పీపుల్, విజన్, నేచర్, టెక్నాలజీ అంశాలకు పాలనలో ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. ప్రణాళికలు సిద్ధంచేసే సమయంలో నాణ్యమైన ప్రజల జీవన ప్రమాణాల సాధనను లక్ష్యంగా తీసుకోవాలన్నారు. కేంద్రంలో నీతి అయోగ్ తరహాలోనే రాష్ట్రంలోనూ ప్రణాళిక శాఖ ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలన్నారు. రాష్ట్రంలో తలసరి ఆదాయం పెంచడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరచాలని, ఈ ఆర్థిక సంవత్సరం చివరి నాటికి 3,47,871 రూపాయల తలసరి సాధించేలా చూడాలని నిర్దేశించారు. అలాగే 2029 నాటికి 5.42 లక్షల రూపాయల తలసరి సాధించాలని సూచించారు. అలాగే ప్రజలు, సమాజం. కుటుంబాలు, వ్యక్తులను దృష్టిలో పెట్టుకుని కార్యక్రమాలను, పథకాలను అమలు చేయాలన్నారు. పర్యావరణంపైనా అధికారులు దృష్టి సారించాలని చెప్పారు. ఒక పరిశ్రమలోని వ్యర్థాలను ఇంకో పరిశ్రమకు ముడి సరుకులా ఉపయోగపడేలా సర్క్యులర్ ఎకానమీని అమలు చేయాలని, సహజ వనరులను సమర్ధవంతంగా ఉపయోగించుకోవాలని సూచించారు. వస్తువుల విలువ పెంపుపై ప్రధానంగా దృష్టి సారించాలన్నారు. తద్వారా రాష్ట్ర జిఎస్టిడిపి కూడా పెరుగుతుందన్నారు. గనులు, వ్యవసాయం జివిఏకు కీలకమని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఉద్యానవన పంటల ద్వారా 1,26,098 కోట్ల వరకు జీవిఏ వచ్చిందని, ఆక్వా, అనుబంధ పరిశ్రమల ద్వారా 1.12 లక్షల కోట్ల జివిఏ నమోదైనట్లు ప్రణాళిక శాఖ అధికారులు వెల్లడించారు.

**రాష్ట్రంలో రైతులకు అవసరం మేరకు యూరియా.డిఏపీ ఎరువుల నిల్వలు:** రాష్ట్రంలో ప్రస్తుతం రైతుల అవసరం మేరకు తగిన యూరియా, డిఏపి ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులతో ఆగస్టు మాసానికి 1.65లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉందన్నారు. ప్రస్తుతం క్షేత్రస్థాయిలో 2.04లక్షల మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందన్నారు. డిఏపి 70 వేల మెట్రిక్ టన్నులు అవసరం ఉండగా ప్రస్తుతం 88,248 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందని వివరించారు. అగ్రిగ్రేడ్ యూరియాను పారిశ్రామిక అవసరాలకు, పశు, కోళ్ల పరిశ్రమల యూనిట్లు, ఆక్వా రైతుల దానా కోసం వినియోగించేందుకు దారి మళ్లించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను, అధికారులను ఆదేశించామన్నారు. జిల్లా స్థాయిలో వ్యవసాయ సంబంధిత శాఖల అధికారులతో వెంటనే కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించి రైతులకు పూర్తిస్థాయిలో ఎరువులు అందుబాటులో ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్నదాత సుఖీభవ, పిఎంకిసాన్‌లలో ఎన్‌పిసిఐ ఇన్‌యాక్టివ్, ఇకెవైసి మ్యాపింగ్ కానీ రైతుల ఖాతాలను వేగవంతంగా మ్యాపింగ్ ప్రక్రియను పూర్తిచేయాలని చెప్పారు. అర్హులైన రైతులందరికీ నిధులు జమయ్యేవిధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# పట్టణాల్లో ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లకు చెక్

>>హోర్డింగ్‌లు ఏర్పాటు చేయడానికికాదని ఘాటుగా వ్యాఖ్యానించింది. వాటి వల్ల ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని వెల్లడించింది. ఇందుకోసం భాగస్వామ్య పక్షాల(ఏజెన్సీ)తో పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ అధికారులు సమావేశాలు నిర్వహించి అభిప్రాయాలు సేకరిస్తున్నారు. అనుమతులు తీసుకోకుండా ఏర్పాటు చేస్తున్న హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలపై హైకోర్టు ఇటీవల అభ్యంతరం తెలిపింది. ఇలా అక్రమంగా ఏర్పాటు చేస్తున్నవాటిపై తీసుకున్న చర్యల గురించి తెలియజేయాలని ఆదేశించింది. దీంతో పురపాలకశాఖ అధికారుల్లో చలనం వచ్చింది. జీఎస్‌టీ చట్టం అమలులోకి వచ్చాక హోర్డింగ్‌లపై ప్రకటనల పన్ను వసూళ్లు నిలిచిపోయాయి. జీఎస్‌టీ చెల్లించాక మళ్లీ స్థానిక సంస్థలు పన్ను వసూలు చేయడంపై హోర్డింగ్‌లు పెట్టే పలు ఏజెన్సీలు కోర్టుకు వెళ్లాయి. అప్పటి నుంచి పురపాలక, నగరపాలక సంస్థలు నిర్లిప్తంగా వ్యవహరిస్తున్నాయి. విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, తిరుపతి, కర్నూలు, అనంతపురం తదితర నగరాల్లో మాత్రం ఏటా రూ.150 కోట్ల నుంచి రూ.200కోట్ల వరకు పన్నులు వసూలు చేస్తున్నారు. ఇటీవల కొత్తగా అనేక ఏజెన్సీలు పుట్టుకొచ్చాయి. లైసెన్సులు తీసుకోకుండానే హోర్డింగ్‌లు విచ్చలవిడిగా పెడుతున్నాయి. కొందరికి రాజకీయ అండ ఉండటంతో వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో అధికారులు వారి జోలికి వెళ్లలేదు.

# డిసెంబరుకు టిడ్కో గృహాలు

>> ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో 10 లక్షల కోట్లు అప్పులు ఉన్నప్పటికి సంక్షేమ పథకాలు నిర్వహిస్తున్నామని అన్నారు. గత 30, 40 సంవత్సరాలుగా భగత్ సింగ్ కాలనీలో ప్రజలు ఎటువంటి పట్టాలు లేకుండా జీవిస్తున్నారని అన్నారు. మొత్తం 1400 పట్టాలకు గాను సుమారుగా 650 పట్టాలను అందజేయనున్నామని ఆయన తెలిపారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన దృవపత్రాలపై బ్యాంకు రుణాలు రాక చాలా మంది ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. అంతే కాకుండా చాలా మందికి బ్యాంకు లోన్ తీసుకున్నట్లుగా గుర్తించారని వారందరికి సంబంధించి 144 కోట్ల రూపాయలను జమ చేసినట్లు ఆయన తెలిపారు. మిగిలిన పట్టాలను త్వరలో అందిస్తామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఆర్థిక లోటు ఉన్నప్పటికి పింఛన్లను 3000 రూపాయల నుండి 4 వేలకు పెంచడం జరిగిందని అదే విధంగా అంగవైకల్యం కలిగిన వారికి రూ.6వేలు, శాశ్వత చికిత్స పొందుతున్న వారికి రూ.15వేలు అందిస్తున్నామన్నారు. తల్లికి వందనం కింద 67లక్షల మందికి పది వేల కోట్ల రూపాయలు ఒకే సారి జమ చేయడం జరిగిందన్నారు. ఆగస్టు 15 తేదీ నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పిస్తున్నామన్నారు. మహిళలకు సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లను అందిస్తున్నామన్నారు. మేనిఫెస్టోలో తెలిపిన విధంగా మెగా డీఎస్సీ నిర్వహించామని అర్హత పొందిన వారికి త్వరలో ఉద్యోగ పత్రాలను అందించనున్నామని ఆయన తెలిపారు. ప్రతి మహిళకుటుంబసభ్యులతో కలిసి సంతోషంగా జీవించే విధంగా టిడ్కో గృహాలను మంజూరు చేయనున్నామన్నారు. 430 చదరపు అడుగులు ఆ 365 చదరపు అడుగుల గృహాలను డిసెంబర్ నాటికి చేయడం జరుగుతుందన్నారు. భగత్ సింగ్ కాలనీ వద్ద పలు ప్రాంతాలను సందర్శించి అవసరమైన చర్యలు చేపట్టే విధంగా అధికారులకు ఆదేశా లు జారీ చేశారు. జాయింట్ కలెక్టర్ కే.కార్తీక్, కమీషనర్ నందన్, రెవెన్యూ డివిజనల్ అధికారి అనూష, టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభా స్కర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ విజేతరెడ్డి, నగర అధ్యక్షుడు మామిడాల మధు, 53,54 డివిజన్ క్లస్టర్ ఇన్‌ఛార్జీ జహీర్, నెల్లూరు నగర కార్పొరేషన్ కోఆప్షన్ సభ్యులు జమీర్, 54వ డివిజన్ అధ్యక్షులు షాహిద్, యూనిట్ ఇన్‌ఛార్జీ ఖాదర్ భాషా, యువత అధ్యక్షులు ముస్తాక్, టీడీపీ ముఖ్య నేతలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భర్తల పేరుతో చెట్లకు రాఖీలు

>> సోదరులను కాకుండా తమ భర్తలను రక్షకులుగా భావిస్తారు. మధ్యప్రదేశ్‌లోని చింద్వారా జిల్లాలోని గ్రామాల్లో గోండ్ తెగకు చెందిన మహిళలు ఇప్పటికీ తమ సోదరులకు కాకుండా తమ భర్తలను మాత్రమే తమ సంరక్షకులుగా భావించి పొలాలను పూజించి చెట్లకు, ఇతరత్రా తమ భర్తలు సంరక్షించేవాటికి రాఖీలు కడతారు. ఎందుకంటే తమ భర్తలే తమ సంరక్షకులుగా భావిస్తారు. తమను రక్షించే వ్యక్తికే రాఖీ కట్టాలని వారు విశ్వసిస్తారు. ఈ గోండు మహిళలు తమ భర్తలే తమకు జీవితాంతం తోడుగా ఉంటారని అందుకే సోదరులకు బదులు వారు పొలాలకువెళ్లి వాటిని పూజించిన తర్వాత పంటలకు రాఖీలు కడతారు. మహిళలు తమ జీవనోపాధికి మార్గంగా ఉన్న చెట్లు మొక్కలకు కూడా రాఖీలు కడతారు. గిరిజనుల్లోని గోండు తెగ సాధారణంగా అడవులపైనే ఆధారపడి ఉంటారు. రక్షాబంధన్ సందర్భంగా వారి పండగ మొత్తం పొలాల్లో పంటలు, అడవుల్లోని చెట్లతో జరుపుకుంటారు. ఇక్కడి మహిళలు పొలాలకువెళ్లి పూజలుచేసాక పంటలకు రాఖీలు కడతారు. వీరి రాఖీలు కూడా ప్రత్యేకంగా ఉంటాయి. మణికట్టుపై కట్టుకోడానికి అనేక రంగుల రాఖీలు వస్తాయి. మరోరాఖీని దేవ్‌రాఖీ అంటారు పసుపుదారంలో దూదిని ఉంచి రాఖీని తయారుచేస్తారు. ఈ రాఖీలను పూజించి వాటిని పొలాలు, పశువుల దొడ్లు, అడవుల్లో దేవుళ్లకు కడుతుంటారు. దేశంలోని అతిపెద్ద గిరిజన తెగల్లో గోండ్ తెగ ఒకటి. సుమారు 1.3 కోట్లు జనాభా ఉంది. భారత్‌లోని డక్కన్ ద్వీపకల్పంలో ఎక్కువ ఉంటారు. మధ్యప్రదేశ్, బీహార్, ఛత్తీస్‌ఘర్, ఒడిశా, జార్ఖండ్‌లలో వీరంతా విస్తరించారు.

# 'సురక్షితం'లో ఇండియా.. 67

>> జాబితాలో చోటు దక్కకపోవడం గమనార్హం. ఇక ప్రపంచంలోని అత్యంత సురక్షితమైన దేశాల జాబితాలో భారత్ 67వ స్థానంలో నిలిచింది. ఈ ర్యాంకింగ్స్‌లో భారత్ 55.8 స్కోర్‌ను సాధించింది. దేశంలో టాప్10నగరాలు వరుసగా మంగళూరు టాప్‌వన్ ప్రపంచ స్థాయిలో 49 ర్యాంక్ వచ్చింది. వడోదర రెండో ర్యాంకులోను, అహ్మదా బాద్, సూరత్, జైపూర్, నవీముంబయి, తిరువనంతపురం, చెన్నై, పూణె, చండీ గఢ్‌నగరాలు వరుసగా పదిర్యాంకులు సాధించుకున్నాయి. అయితే ఈజాబితాలో హైదరాబాద్ నగరానికి స్థానం లేకపోవడాన్నిచూస్తే మనభాగ్యనగరం సురక్షితనగరం కాదన్నట్లుగా సంకేతాలు పంపిస్తోంది.



శుక్రవారం సితామర్హిలో ఎన్నికల ప్రచారసభలో పాల్గొన్న బీహార్ సిఎం నితీష్‌కుమార్, కేంద్రహోంమంత్రి అమిత్‌షా

# ముగ్గురు కెజిహెచ్ వైద్యుల అరెస్ట్

>> పనిచేశారు. ఈ వైద్యులు కేజీహెచ్లో విధులు నిర్వహిస్తూనేఖీసృష్టిఖీ ఫెర్టిలిటీ ఆసుపత్రిలో వైద్య సేవలు అందించేవారనిఆరోపణలు ఉన్నాయి. కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్‌వాణి ఈ అరెస్టులపై తనకు వివరాలు తెలియవనితెలిపారు. డాక్టర్ వాసుపల్లి రవి కుమార్ గత మూడురోజులుగా సెలవులో ఉన్నట్లు సమాచారం. ఇక మరో వైపు, ప్రధాన నిందితురాలు డాక్టర్ నమ్రతతోసంబంధాలు కలిగి ఉన్న ఇద్దరు వైద్యులు డాక్టర్ రమ్య, డాక్టర్ రవిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీంతోఇప్పటివరకు ఈ కేసులో అరెస్టైన వారి సంఖ్య 28కి చేరింది. దర్యాప్తులో బయటపడ్డ వివరాల ప్రకారం, సరోగసి పేరుతోడాక్టర్ నమ్రత ఇప్పటి వరకు సుమారు 50 మంది బాధితువద్ద నుంచి రూ.20 కోట్లకు పైగా వసూలు చేశారు. మరోకీలక నిందితురాలు సంతోషి ఏజెంట్ల ద్వారా 18 మందిశిశువులను సేకరించినట్లు తేలింది. ముఖ్యంగా గిరిజన మహిళలను ప్రలోభపెట్టి వారి నుంచిశిశువులను రూ.5 లక్షలకు కొనుగోలు చేసి, తల్లయింట్లకు ఒక్కో శిశువును రూ.50 లక్షలకువిక్రయించినట్లు వెల్లడైంది. మొత్తం 80 మంది పిల్లలనుఅమ్మిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ నేపథ్యంలోపోలీసులు డాక్టర్ నమ్రత బ్యాంక్ ఖాతాలను ఫ్రీజ్ చేశారు. తల్లులను గుర్తించి శిశువులను తిరిగి వారికిఅప్పగించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. విశాఖలో శిశువుల అక్రమ రవాణా: విశాఖ కేంద్రంగా జరిగిన ఈ స్కాంలో ఇప్పటి వరకూఆరుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. తాజాగా, హైదరాబాద్ పోలీసులు విచారణలో భాగంగావిశాఖలో ముగ్గురు మధ్యవర్తులు అయిన విజయ్, సరోజ, రత్నాను అరెస్టు చేశారు. ఈ మధ్యవర్తులు శిశువులకొనుగోలు, అమ్మకాల్లో కీలకంగా వ్యవహరించినట్లు ఆధారాలు లభించాయని సమాచారం. సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ వ్యవహారంలో నవజాత శిశువులను పేద కుటుంబాల నుంచి తీసుకొని దరఖాస్తు చేసుకున్న జంటలకు పెద్ద మొత్తాలకు విక్రయించినట్లు పోలీసులు గుర్తించారు. ఇది పూర్తిగా వ్యాపార ధోరణితో నడిచిన శిశువుల అక్రమ ముఠాగా భావిస్తున్నారు.

## జిఎస్టీ జ్యుడీషియల్ సభ్యునిగా వేమిరెడ్డి

>> మాట్లాడుతూ సమర్ధవంతమైన జిఎస్టీ అప్పిలేట్ వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా వివాదాల పరిష్కారానికి పట్టే సమయం తగ్గి, పరోక్ష పన్నుల వ్యవస్థపై నమ్మకం పెరుగుతుందన్నారు.

## రూ.44వేల కోట్లతో జాతీయ రహదార్లు

>> (జీవీఎంసీ),సిఐఐ ఐజీబీసీల మధ్య అవగాహనా ఒప్పందం. గ్రీన్ ఆంధ్ర సమిట్-2025 వేదికపై రాష్ట్రంలో నిర్మాణంలోఉన్న 116 కొత్తప్రాజెక్టుల నమోదుకు అవకాశం. దీంతో ఐజీబీసీలో రిజిష్టర్ ప్రాజెక్టుల సంఖ్య 500కు చేరిక. 612 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో హరిత భవనాల నిర్మాణం.

## 'స్థానిక' ఉప ఎన్నికలకు భద్రతా చర్యలు చేపట్టండి

**విజయవాడ,ఆగస్టు8,ప్రభాతవార్తప్రతినిధి:** స్థానిక సంస్థల ఉప ఎన్నికల నిర్వహణలో భాగంగా శాంతిభద్రతల రక్షణకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని (ఎస్ఇసి) హైకోర్టు ఆదేశించింది. ఉప ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు పోలీసు భద్రత కల్పించడంతో పాటు, సిసిటివిలు ఏర్పాటు చేసి ఎన్నికల ప్రక్రియను నెట్ క్యాస్టింగ్ చేసేలా రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఉత్తర్వులు ఇవ్వాలంటూ వైసిపి ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి పిటిషన్ వేశారు. ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షణకు స్వతంత్ర పరిశీలకులను నియమించాలని కోరారు. ఈ మేరకు ఎస్ఇసికి వినతిపత్రాలు కూడా సమర్పించామని లాయర్ వడ్లమూడి కిరణ్ కుమార్ గురువారం కోర్టుకు తెలిపారు. దీనికి ఎస్ఇసి న్యాయవాది స్పందిస్తూ పిటిషనర్ వినతిపత్రాన్ని డిజిపికి పంపినట్లు చెప్పారు. ఎన్నికల పర్యవేక్షకులుగా జేసీలు ఉన్నారని తెలిపారు. వాదనలు విన్న జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు ఎన్నికల ప్రక్రియ మొదలైన తర్వాత కోర్టుల జోక్యం చేసుకునే అవకాశాలు తక్కువగా ఉంటాయని చెప్పారు. శాంతిభద్రతలకు ఇబ్బంది లేకుండా ఎస్ఇసి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## భారత్‌కు రండి

>> యుద్ధం నేపథ్యంలో తాజా పరిణామా లను ప్రధాని మోడీకి ఈ సందర్భంగా పుతిన్ వివరించారు. ఇరుదేశాల మధ్య నెలకొన్న ఈ వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోవా లని పుతిన్‌కు ప్రధాని మోడీ సూచించారు. అలాగే ఈ ఇరుదేశాల మధ్య వ్యూహాత్మక భాగ స్వామ్యం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ట్రంప్ పాలనపగ్గాలు చేపట్టిన ప్పటినుంచి భారత్‌పై నిప్పులు చెరుగుతూనే ఉన్నారు. పాక్‌పై యుద్ధాన్ని తానే నివారించా నని 30 సార్లు చెప్పినా భారత్ సమర్థించక పోవడం, ట్రంప్‌నకు నోబెల్ శాంతిపురస్కారం ఇవ్వాలన్న ప్రతిపాదనలు ఎండార్స్ చేయక పోవడం వంటి వాటితోపాటు రష్యా ముడి చమురు కొనుగోళ్లవల్లనే ఉక్రెయిన్ యుద్ధానికి పరోక్షంగా సాయం చేస్తున్నదంటూ ట్రంప్ అను చిత వ్యాఖ్యలుచేస్తున్న సంగతితెలిసిందే. ఈక్రమంలోనే ఇక భారత్‌తో వాణిజ్య చర్చ లుండవని కూడా ట్రంప్ స్పష్టంచేసారు. ఈతరుణంలో ప్రధాని మోడీ పుతిన్‌కు ఫోన్‌చేసి భారత్‌పర్యటనకు రావాలని ఆహ్వానించడం సంచలన అంశంగా మారింది.

## మీరు చైనా రండి

>> షాంఘై సహకారసంస్థ (ఎస్సీవో) సదస్సుకు రావాలని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ప్రధాని నరేంద్రమోడీకి ఆహ్వానం పలికారు. 2020లో గల్వాన్‌లోయలో జరిగిన హింసాత్మక ఘర్షణలు తర్వాతప్రధానిమోడీ ఇపుడు తొలి సారిగా చైనాలో పర్యటిస్తున్నారు. ఈనెల 31, సెప్టెంబరు ఒకటితేదీల్లో తియాంజిన్‌లో ఎస్సీఓ సదస్సు జరగనున్నదని ఆ సదస్సుకు రావాలని చైనా విదేశాంగప్రతినిధి గువోజియాకున్ బీజింగ్‌లో ధృవీకరించారు. గల్వాన్ సంఘర్షణల తర్వాత ఇరుదేశాలమధ్య ద్వైపాక్షిక బంధం దెబ్బతిన్న సంగతి తెలిసిందే. సుమారు నాలుగేళ్లపాటు సరిహద్దుల్లో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. వాస్తవాధీనరేఖ వెంబడిగస్తీ పరంగా కూడా ఇరుదేశాలుమధ్య ఒక అంగీకారం కుదరడంతోప్రతిష్టంభన వీడింది. ఈక్రమంలోనే 2019 తర్వాత మోడీ తొలిసారి చైనా పర్యట నకు వెళుతుండటం ప్రాధాన్యతను సంతరించు కుంది. విదేశాంగ మంత్రి జైశంకర్, రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్; జాతీయ భద్రతా సలహాదారు అజిత్‌దోవ్ ఇటీవలేచైనాలోపర్యటించారు. ఉగ్రవాదంపై ద్వంద్వవైఖరి వీడాలని, లష్కరే తోయిబా, జైషేమహ్మద్ వంటిసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని అజిత్‌దోవల్ ఎస్సీఓ భద్రతా సలహాదారుల సమావేశంలో స్పష్టం చేసిన సంగతి తెలిసిందే.

## వారం - వర్జ్యం

9-08-2025, శనివారం (రక్షాబంధన్)
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
○ పౌర్ణమి మ.1.21
శ్రవణ మ.2.20
వర్జ్యం : సా.6.15-7.49
దు.తె.5.51-7.30
శుభసమయం:ఉ.7.45-8.25, సా.6.30-7.15
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం:** జీవితభాగస్వామితో విభేదాలు రాకుండా సామరస్యంగా ఉండేటట్లు మెలగడం చెప్పదగిన సూచన.

**వృషభం:** కొత్త పెట్టుబడులను వాయిదా వేయడం మంచిది. పాతబాకీలు వసూలవుతాయి.

**మిథునం:** వాహనాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.

**కర్కాటకం :** వివాదాలకు దూరంగా ఉండండి. మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**సింహం:** ఆర్థికపరమైన లావాదేవీలలో మధ్యవర్తి వ్యవహారాలు లాభించవు.

**కన్య :** సన్నిహితులకు మీవంతు సహాయాన్ని అందిస్తారు. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమవుతాయి.

**తుల :** దూరప్రాంతాలనుండి అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు. ఆర్థికప్రగతిని సాధిస్తారు.

**వృశ్చికం:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమవుతాయి. వస్తు లాభం పొందుతారు.

**ధనుస్సు:** భూములు, ఇళ్లకు సంబంధించిన అగ్రిమెంట్లు చేసు కుంటారు, సోదరులనుండి శుభవార్తలు.

**మకరం:** సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి.

**కుంభం:** బాధ్యతలు సమర్ధవంతంగా నెరవేర్చి పలువురి ప్రశంసలు పొందుతారు.

**మీనం :** ఆస్తి వివాదాలు తీరి లాభం పొందుతారు. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కో౦, హైదరాబాద్

# భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం



బ్రహ్మగుడి ఆవరణలో నిర్వహిస్తున్న సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరిస్తున్న మహిళా భక్తులు, హాజరైన ఇఓ

**పూజలతో పునీతం వెల్లి విరిసిన భక్తి భావం**

**శ్రీకాళహస్తి,ఆగస్టు 8 ప్రభాతవార్త** పుణ్యక్షేత్రం దక్షిణ కైలాసం. భక్తి భావంతో పునీతం. శ్రావణ మాసం మహిళలకు ప్రత్యేకం. నెల నెలా ఓ ఉత్సవాన్ని శ్రీకాళహస్తీశ్వరాలయం నిర్వహించటం ఆనవాయితీ. శ్రావణ మాసం వరలక్ష్మీ వ్రతాన్నిగతంలో ప్రసన్న వరదరాజస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించటం ఆనవాయితీ. అయితే ఇక్కడ జీర్ణోద్ధారణ జరుగుతున్న దృష్ట్యా వేదికను మార్చారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి సమీపంలోని బ్రహ్మగుడి వద్ద వేదికను చక్కగా ఏర్పాట్లు చేసారు. ప్రత్యేక షెడ్డులు ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు ,దీపావళి నోముల్ని ఆలయంలో నిర్వహించటం ప్రత్యేక ఏర్పాట్లు చేయటం ఆనవాయితిగా వస్తుంది. ఈ ఏడాది వరలక్ష్మీ వ్రతాన్ని స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సూచనలతో ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి, డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఇఇ మురళీధర్‌రెడ్డి పర్యవేక్షణలో చక్కటి ఏర్పాట్లు చేపట్టారు. శ్రీకాళహస్తీశ్వరాయం శ్రావణ శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మీ వ్రతపూజలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయం తమ అనుబంధ ఆలయమైన బ్రహ్మగుడి వద్ద సంప్రదాయబద్దంగా శాస్త్రోక్తంగా నిర్వహించారు. మహిళలు విశేష సంఖ్యలో హాజరై పూజలు నిర్వహించారు. మహిళా భక్త జనులతో నిర్వహించటం వేలాది మంది మహిళలు నోములు నోచుకున్నారు. సుమారు 5వేల మంది నోములు నోచుకున్నారు. వర్షం వచ్చినా ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేసారు. కానీ సూర్యభగవానుడు తమ ప్రతాపం చూపాడు. పట్టణ నలుమూలల నుంచే కాకుండా చుట్టు పక్కల గ్రామాల నుంచి కూడా మహిళా భక్తులు తండోపతండాలుగా తరలి వచ్చారు. గతం కన్నా ఈ ఏడాది మహిళ సంఖ్య బాగా పెరిగింది. శ్రావణ మాసం మహిళలు నియమనిష్టలతో నిర్వహించే వ్రతం 'వరలక్ష్మీ వ్రతం' ఇందుకు ప్రతి ఏడాది శ్రీకాళహస్తీశ్వరాయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయటం ఆనవాయితి. ఇక్కడి కార్యక్రమాల్ని డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, అనుబంధ ఆలయాల ఇన్‌చార్జి లక్ష్మయ్యల పర్యవేణలో టెంపుల్ ఇన్స్పెక్టర్లు, చిన్న ఆలయాల ఇన్‌చార్జిలు నిర్వహించారు. అధికారుల పర్యవేక్షణలో జరిగే కార్యక్రమాలు కాబట్టి మహిళలకు సంబంధించి ఎలాంటి విమర్శలు, ఆరోపణలు లేకుండా ఏర్పాట్లును చేపట్టారు. మహిళల సెంటిమెంటుకు సంబంధించి వ్రతం కాబట్టి రెండు రోజులుగా ఇఓ బాపిరెడ్డి స్వయంగా పర్యవేక్షించారు. ఆలయానికి సమీపంలోని ఓం కార మఠం . నుంచి ఆలయం వరకు మామిడి తోరణాలు పూల తోరణాలు, అరటి చెట్లతో ముస్తాబు చేశారు.

## మహిళలకు వరలక్ష్మీ వ్రతం శుభాకాంక్షలు - సిఎం చంద్రబాబు

**విజయవాడ, ఆగస్టు8,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతి సంవత్సరం, శ్రావణ మాసంలో వరమహాలక్ష్మి పండుగను జరుపుకుంటారు. ఈ రోజున మహిళలు ఉపవాసం ఉంటూ దీర్ఘకాలం సుమంగళిగా ఉండాలని వరలక్ష్మీ వ్రతం చేస్తారు. సిరుల తల్లి లక్ష్మీదేవిని భక్తితో పూజించడం వల్ల అష్టైశ్వర్యాలు లభిస్తాయని వారి నమ్మకం. ఈ పండుగ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలుగింటి ఆడపడుచులందరికీ వరలక్ష్మీ వ్రతం శుభాకాంక్షలు తెలిపారు. ఆ మహాలక్ష్మి మీ ఇంటిల్లిపాదికీ అష్టైశ్వర్యాలు, ఆరోగ్య, ఆనందాలను అనుగ్రహించాలని కోరుకుంటున్నట్లు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలను ఆయన తెలిపారు. మహిళలకు ఈ నెల్లోనే "స్త్రీశక్తి" ఉచిత బస్సు ప్రయాణ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు.

**మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు**

ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ మహిళలకు శ్రీవరలక్ష్మి వ్రతం శుభాకాంక్షలు తెలిపారు. లోకేశ్ ఎక్స్ లో స్పందిస్తూ.. వరలక్ష్మీ వ్రతం మహిళలకు ఎంతో ప్రత్యేకమైనదన్నారు. వరలక్ష్మీ దేవి అనుగ్రహం అందరికీ అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలు కలుగ చేయాలని ఆకాంక్షించారు. అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరికీ కలగాలని కోరుకుంటూ శ్రావణ శుక్రవారం, వరలక్ష్మి వ్రతం శుభాకాంక్షలు మంత్రి నారా లోకేశ్ తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ వరలక్ష్మీ వ్రతం పూజలు ఘనంగా జరుగుతున్నాయి. మహిళలు ఉదయానే లేచి భక్తిశ్రద్ధలతో పూజలు ప్రారంభించారు. వరలక్ష్మి వ్రతం అనేది హిందూ సంప్రదాయంలో ఒక ముఖ్యమైన పండుగ. వరలక్ష్మీ దేవి విష్ణుమూర్తి భార్య, లక్ష్మిఅవతారంగా భావిస్తారు. ఈ రోజున స్త్రీలు ఉపవాసం ఉండి, వరలక్ష్మి దేవిని భక్తితో పూజిస్తారు. తమ కుటుంబ సభ్యుల ఆరోగ్యం, సుఖం కోసం దీవెనలు కోరుకుంటారు.

## నేతన్నలకు నూలును రాయితీపై ఇవ్వండి - పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల



**విజయవాడ.ఆగస్టు8,ప్రభాతవార్తప్రతినిధి:** నేతన్నలకు నూలును సబ్సిడీపై అందించాలని పిసిసి చీఫ్ వై.ఎస్ షర్మిల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేనేత వస్త్రాలపై 5 శాతం జిఎస్‌టి విధించి కేంద్రం వెన్నుపోటు పొడిస్తే, ప్రతి మగ్గానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇచ్చామని హామీ ఇచ్చి ఇప్పుడు సగానికి కోత పెట్టి చంద్రబాబు తీరని అన్యాయం చేశారని గురువారం ఒక ప్రకటనలో విమర్శించారు. రాష్ట్రంలో 1.70 లక్షల మగ్గాలు ఉంటే కేవలం 62 వేల మగ్గాలకు ఉచిత విద్యుత్ ఇచ్చి చేతులు దులుపుకోవడం దుర్మార్గమన్నారు. గత ఎన్నికల్లో చేనేతలకు ఇచ్చిన 25 హామీలను ప్రభుత్వం బుట్టదాఖలు చేసి, చేనేత సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. చేనేతల సంక్షేమానికి 5 వేల కోట్లు బడ్జెట్‌లో కేటాయిస్తామని చెప్పిన ప్రధాని మోడి ముష్టి రూ.200 కోట్లు మాత్రమే ఇవ్వడం దారుణమని తెలిపారు. చేనేతలకు సబ్సిడీ కింద బకాయి పడిన రూ. 152 కోట్లు వెంటనే విడుదల చేయాలన్నారు. ప్రతి చేనేతకు హెల్త్ కార్డు అందించాలని, భీమా సౌకర్యాన్ని కల్పించాలని కోరారు.

## పట్టణ పేదలకు సేవలను చేరువ చేసేందుకు 'డిజి లక్ష్మి' కియోస్క్ సెంటర్ల ఏర్పాటు

**విజయవాడ.ఆగస్టు8,ప్రభాతవార్తప్రతినిధి:** పట్టణ స్వయం సహాయ సంఘాల సభ్యుల్లో డిగ్రీ చదివిన మహిళలకు ఉపాధి కల్పించడంతో పాటు ప్రజలకు డిజిటల్ సేవలు అందించే ఉద్దేశంతో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) "డిజి లక్ష్మి" కార్యక్రమాన్ని రూపొందించింది. ఇందుకు సంబంధించి మెప్మా కీలక సమాచారాన్ని విడుదల చేసింది సీఎస్‌ఈ ఈ గవర్నెన్స్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ తోడ్పాటుతో స్లమ్ లెవల్ సమాఖ్య (ఎస్‌ఎల్‌ఎఫ్) పరిధిలో ఒక కామన్ సర్వీస్ సెంటర్ (సీఎస్‌సీ) నెలకొల్పుతారు. వీటిలో మీసేవ కేంద్రాల్లో అందించే అన్ని రకాల ప్రభుత్వ డిజిటల్ సేవలు అందిస్తారు. త్వరలోనే ప్రారంభించనున్న వీటి ద్వారా పౌర సేవలు సులభం కావడంతో పాటు మహిళలకు స్వయం ఉపాధి లభించనుంది. "డిజి లక్ష్మి" పేరుతో కియోస్క్ సెంటర్లు అందు బాటులోకి తీసుకుని వస్తారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. వ్యాపార లైసెన్సులు, రేషన్ కార్డు కోసం దరఖాస్తులు, ఇలా ప్రతి పనికీ డిజిటల్ సేవలు అవసరం అవుతున్నాయి. పట్టణ పేదలకు ఈ సేవలను చేరువ చేసేందుకు ప్రభుత్వం "డిజి లక్ష్మి" పేరుతో కియోస్క్ సెంటర్లను ఏర్పాటు చేస్తోంది. ఒక్కో కేంద్రంలో డిగ్రీ చదివిన మహిళతో పాటు మరో ఇద్దరు అతివలకు ఉపాధి లభించనుంది. మెప్మా పరిధిలో మున్సిపాల్టీల్లో ఉన్న స్వయం సహాయ సంఘాలు ఉన్నాయి. వాటిలో పరిధిలో వేలాది మంది సభ్యులున్నారు. ఆ సభ్యుల పరిధి నుంచి 300 పేద కుటుంబాలకు ఒకటి చొప్పున కియోస్క్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తారు. పది మున్సిపాల్టీల్లో 874 స్లమ్ లెవల్ సమాఖ్య (ఎస్‌ఎల్‌ఎఫ్)లలో కియోస్క్ సెంటర్లు ప్రారంభించనున్నారు. ఈ సెంటర్ ఏర్పాటుకు అవసరమైన కంప్యూటర్, ప్రింటర్, స్కానర్, ఇతర పరికరాల కోసం బ్యాంకుల నుంచి రూ.2 లక్షల వరకు రుణం అందుతుంది. 874 ఎస్‌ఎల్‌ఎఫ్‌లకు గాను ఇప్పటి వరకు 801 మంది డిజి లక్ష్మిలను మాత్రమే ఎంపిక చేశారు.

## నాణ్యత ప్రమాణాలకు హామీగా ఎన్‌ఎబిఎల్ గుర్తింపు పొందిన వ్యవసాయశాఖ ప్రయోగశాలలు, పరీక్ష కేంద్రాలు: ఢిల్లీ రావు

**విజయవాడ,ఆగస్టు8,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయ శాఖ నాణ్యత ప్రమాణాలకు హామీగా ఎన్‌ఏబిఎల్ గుర్తింపు పొందిన రాష్ట్ర వ్యవసాయ ప్రయోగశాలలు/పరీక్ష కేంద్రాలుకు ఎన్‌ఏబిఎల్ గుర్తింపు లభించింది. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ రంగంలో నాణ్యత ప్రమాణాలను బలోపేతం చేసేందుకు వ్యవసాయ శాఖ తీసుకుంటున్న చర్యలలో ఇది మరొక కీలకమైన మైలురాయి అని ఢిల్లీ రావు వ్యాఖ్యానించారు. పురుగు మందుల, జీవ సంబంధిత ,సేంద్రీయ, ఎరువుల రసాయనిక విశ్లేషణలకు ఆధునిక సదుపాయాలను కల్పిస్తూన్న నెల్లూరు, బాపట్ల, కర్నూలు లోని ప్రయోగశాలలకు నేషనల్ అక్రిడిటేషన్ బోర్డు ఫర్ టెస్టింగ్ అండ్ కాలిబ్రేషన్ లాబొరేటరీస్ సంస్థ గుర్తింపు లభించింది. ఇది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయ శాఖకు గర్వకారణమైన విషయమన్నారు. అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం ఎన్‌ఏబిఎల్ గుర్తింపు పొందినవిగా గుర్తించబడ్డాయి అని అన్నారు .ఎరువుల నియంత్రణ ప్రయోగశాల బాపట్ల జీవ మరియు సేంద్రీయ ఎరువుల నాణ్యత నియంత్రణ ప్రయోగశాల నెల్లూరు. పురుగుమందుల పరీక్ష కేంద్ర ప్రయోగశాల కర్నూలులను తమ సాంకేతిక నైపుణ్యం,గ్లోబల్ ప్రమాణాలతో నాణ్యత పరీక్షల రంగములో సామర్థ్యం, ప్రమాణాలు నిరూపించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విశ్వసనీయతను సంపాదించాయని తెలిపారు. ఎన్‌ఏబిఎల్ గుర్తింపు ద్వారా వ్యవసాయ వనరుల నాణ్యతపై రైతులకు నమ్మకం మరింత బలపడుతుంది అని, ఉత్పాదకతలో నాణ్యతా ప్రమాణాలను స్థిరపరిచే దిశగా కీలక అడుగు అని తెలిపారు.

# గోవిందుని మహిళా భక్తులకు 'స్త్రీ శక్తి' వర్తించదు!

**ఆర్టీసి ఎండి ద్వారకాతిరుమలరావు**

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగాఈనెల 15వతేదీ నుండి అమలుచేయనున్న "స్త్రీ శక్తి"పథకం మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం తిరుపతి-తిరుమల,తిరుమల -తిరుపతి మధ్య ఘాట్‌లో తిరిగే ఆర్టీసి సప్తగిరి ఎక్స్‌ప్రెస్‌బస్సులు, విద్యుత్ ఏసి బస్సుల్లో వర్తించదు. ఈ విషయంపై ఆర్టీసి ఎండి ద్వారకాతిరుమలరావు ఒకరోజు క్రిందట స్పష్టంచేయడంతో తిరుమలకు వచ్చే మహిళ ప్రయాణీకులు ఎప్పటిలాగే టిక్కెట్ కొనుగోలుచేసి ఆర్టీసి బస్సుల్లో ప్రయాణించడం తప్పనిసరి. ప్రస్తుతం 18కిలోమీటర్ల దూరం వున్న తిరుమలఘాట్‌లో నడిచే ఆర్టీసి బస్సుల్లో బస్సు ఛార్జీ ఒక్కోప్రయాణీకునికి 90రూపాయలు (ఒకవైపుప్రయాణం)వసూలుచేస్తున్నారు. తిరుగుప్రయాణంలోనూ (తిరుపతికి)90 రూపాయలు టిక్కెట్ ధరగా అమల్లో ఉంది. ఎవరైనా భక్తులు రానుపోను (అప్,డౌన్)టిక్కెట్లు కొనుగోలుచేస్తే వీరికి 20 రూపాయలు ఆదా అవుతుంది. 160 రూపాయలతోనే టిక్కెట్ పొందిన భక్తులు తిరుమలకు చేరుకుంటే ఆ భక్తులు 72గంటల్లో (మూడురోజులపాటు )తిరుమల నుండి తిరుపతికి ఏ ఆర్టీసి బస్సుల్లోనైనా ప్రయాణించే సదుపాయం ఉంది. 12సంవత్సరాలు దాటిన పిల్లలకు 50రూపాయలు బస్సుటిక్కెట్ అమలులో ఉంది. రెండువైపులా టిక్కెట్ 100 రూపాయలు .అయితే రానుపోను టిక్కెట్ ఒకేసారి తీసుకుంటే వీరికి 10 రూపాయలు ఆదా అవుతుంది. ఇక విద్యుత్‌తో నడుస్తున్న ఆర్టీసి ఏసి బస్సుల్లో ఒక్కో ప్రయాణీకునికి 110రూపాయలు ఛార్జీ వసూలుచేస్తున్నారు. తెలుగురాష్ట్రాల నుండి తిరుమలకు ప్రతిరోజూ భక్తులు పెద్దసంఖ్యలోనే వస్తున్నారు. ఇలా వస్తున్నవారిలో 30శాతంమంది మహిళ భక్తులు ఉన్నారు. దేశం నలుమూలల నుండి రోజుకు సరాసరి లక్షమందివరకు భక్తులు తిరుమలకు చేరుకుంటుండగా వీరిలో 40వేలమంది నుండి 50వేలమంది వరకు భక్తులు ఆర్టీసి బస్సుల్లోనే ప్రయాణిస్తున్నారనేది ఆర్టీసి అధికారుల సమాచారం. తిరుమల బస్సుల్లో బస్సుఛార్జీలు కూడా అధికమేననేది అనాదిగా భక్తుల నుండి వస్తున్న విమర్శలు. పైగా 2013వ సంవత్సరంలోనే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం, టిటిడి పాలకమండలి ఛైర్మన్ కనుమూరి బాపిరాజు కూడా తిరుమల ఘాట్‌లో భక్తులకు బస్సుఛార్జీలు తగ్గిస్తామని భరోసానిచ్చారు. అయితే ఆయన హామీ నెరవేరేలోపు ప్రభుత్వం మార్పుజరిగింది. 2019లో రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత బస్సుఛార్జీలు విపరీతంగా పెంచారు. ఈ పెరిగిన ఛార్జీలు తిరుమల ఘాట్‌లో ప్రయాణీకులకు వర్తించింది. ప్రస్తుతం 90రూపాయలు తిరుమలకు బస్సు టిక్కెట్ వసూలుచేస్తున్నారు. తిరుమలకు 450వరకు వివిధ డిపోలకు చెందిన ఆర్టీసి సప్తగిరి ఎక్స్‌ప్రెస్ బస్సులు ప్రతిరోజూ నడుస్తున్నాయి. ఎన్నికల హామీల్లో భాగంగా 15నెలల క్రిందట అప్పటి తెలుగుదేశం పార్టీ మహిళలకు ఉచిత బస్సుప్రయాణ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చింది.

ఆ హామీని ఇప్పుడు నెరవేర్చేందుకు ఆగస్టు 15 శుభముహూర్తంగా నిర్ణయించారు. రాష్ట్రంలో ఎక్కడ నుండి ఎక్కడికైనా మహిళలు ఆధార్‌కార్డు,

ఓటరుకార్డు,డ్రైవింగ్ లైసెన్స్ ఆధారంతో చూపి ఉచితంగా ఆర్టీసి నడుపుతున్న పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ప్రయాణించేలా చూస్తారు.

## సీమాంధ్ర మీదుగా తిరిగే పలు రైళ్లకు అదనపు బోగీలు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 8,ప్రభాతవార్త** రాయల సీమ జిల్లాల నుంచి వివిధ ప్రాంతాల మధ్య రాకపోకలు సాగించే పలు రైలు సర్వీసులకు ప్రయాణికుల సౌకర్యార్థం అదనపు బోగీలను ఏర్పాటు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. మచిలీపట్నం-ధర్మవరం-మచిలీపట్నం మధ్య తిరిగే నెంబర్ 17215/16టైర్ బోగీని ఏర్పాటు చేశారు. అలాగే తిరుపతి-హుబ్లీ-తిరుపతి మధ్య తిరిగే నెంబర్ 57401/02ఇంటర్ సిటీ రైలుకు ఈ నెల 13నుంచి తిరుపతి-గుంతకల్లు-తిరుపతి మధ్య తిరిగే నెంబర్ 57403/04పాసింజర్‌కు ఈ నెల 13నుంచి తిరుపతి-కదిరిదేవరపల్లి-తిరుపతి మధ్య తిరిగే నెంబర్ 57405/06 పాసింజర్ రైలు సర్వీసులకు ఈ నెల 15నుంచి అదనంగా మరో రెండేసి చొప్పున స్లీపర్ క్లాస్ బోగీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## పోలీసు శాఖకు చెందిన 14 మందికి ఐపిఎస్‌లుగా పదోన్నతులు కల్పిస్తూ.. కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు

**విజయవాడ,ఆగస్టు8,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆంధ్ర ప్రదేశ్ పోలీసు శాఖకు చెందిన 14 మందికి ఐపీఎస్‌లుగా పదోన్నతులు కల్పిస్తూ..కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఐపీ ఎస్‌లుగా ఎన్నికైనా అభ్యర్థులు ఒక సంవత్సరం పాటు ప్రొబేషన్‌లో ఉండాలని సూచించింది. యూపీఎస్సీ ఛైర్మన్ అధ్యక్షతన పదోన్నతి కమిటీ పదోన్నతులకు ఆమోదం తెలిపింది. 2010 గ్రూప్1 బ్యాచ్‌కు చెందిన చౌడేశ్వరి, లక్ష్మీనారాయణ, ఈశ్వర్‌రావు, హిమావతి, లావణ్య లక్ష్మి, వెంకటరత్నం, లత మాధురి, సురేష్ బాబు, కరీముల్లా షరీఫ్, సత్తిబాబు, సుప్రజ, కృష్ణ ప్రసన్న, శ్రీనివాస్, కె.శ్రీనివాస్‌లకు కన్ఫర్డ్ ఐపీఎస్‌లుగా పదోన్నతి ఇచ్చింది. దీనికి సంబంధించిన అధికారిక గెజిట్ నోటిఫికేషన్‌ను ఇవాళ కమిటీ విడుదల చేసింది. 2010 గ్రూప్1 బ్యాచ్‌కు చెందిన కందుల చౌడేశ్వరి, లక్ష్మీనారాయణ, ఈశ్వర్‌రావు, హిమావతి, లావణ్య లక్ష్మి, వెంకటరత్నం, లత మాధురి, సురేష్ బాబు, కరీముల్లా షరీఫ్, సత్తిబాబు, సుప్రజ, కృష్ణ ప్రసన్న, శ్రీనివాస్, కె.శ్రీనివాస్‌లకు కన్ఫర్డ్ ఐపీఎస్‌లుగా పదోన్నతి ఇచ్చింది. దీనికి సంబంధించిన అధికారిక గెజిట్ నోటిఫికేషన్‌ను కమిటీ విడుదల చేసింది.

## విజయవాడ రైల్వే స్టేషన్‌లో అదృశ్యమైన చిన్నారి లభ్యం

**విజయవాడ,ఆగస్టు8,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ రైల్వేస్టేషన్ వెయిటింగ్ హాల్ వద్ద మూడేళ్ల చిన్నారి అదృశ్యమైంది. గుర్తుతెలియని వ్యక్తులు కిడ్నాప్ చేసినట్లు జీఆర్‌పీ పోలీసులకు తలిదండ్రులు ఫిర్యాదు చేశారు. రైల్వే సీఐ నేతృత్వంలో రెండు ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి. సీసీ కెమెరాల దృశ్యాలను పరిశీలించారు. పాప ఆచూకీని పోలీసులు గుర్తించారు. ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. వెయిటింగ్ హాల్ వద్ద నుంచి చిన్నారిని ఇద్దరు దంపతులు తీసుకెళుతున్నట్లు పోలీసులు గుర్తించారు. వారు అక్కడి ఉంచి ఎక్కడికి వెళ్లారనే విషయంపై పలు సీసీ టీవీలను పరిశీలించారు. చిన్నారిని రాజమహేంద్రవరానికి తీసుకెళుతుండగా గుర్తించి మార్గమధ్యలో పట్టుకున్నారు.

మరోవైపు చిన్నారి తల్లిదండ్రుల మధ్య గొడవలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. కిడ్నాప్ ఘటనపై అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

## వైఎస్ భాస్కర్ రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డిలకు 41 ఎ నోటీసులు

**మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలని కోరిన పోలీసులు**

**పులివెందుల,ఆగస్ట్ 8, ప్రభాత వార్త:** వైకాపా నుంచి తెదేపాలో చేరిన మాజీ ఎంపీపీ విశ్వనాథరెడ్డిని ఇటీవల చరవానిలో బెదిరించిన కేసులో వైఎస్ భాస్కర్ రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డికి పులివెందుల పోలీసులు 41ఏ నోటీసులు జారీ చేశారు. శుక్రవారం పోలీసులు హైదరాబాద్ వెళ్లి ఇద్దరికీ నోటీసులు అందజేశారు. మాజీ మంత్రి వైయస్ వివేకానంద రెడ్డి హత్య చేసినట్టు కేసులో వీరిద్దరూ నిందితులుగా ఉన్న విషయం తెలిసిందే. పులివెందుల మండల ఉపా ధ్యక్షుడు, ఆర్ తుమ్మల పల్లికి గ్రామానికి చెందిన విశ్వనాథ రెడ్డి ఇటీవల బీటెక్ రవి సమక్షంలో తెదేపాలో చేరారు. ఈ నేపథ్యంలో భాస్కర్ రెడ్డి , శివశంకర్ రెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డి పిఏ రాఘవరెడ్డి, తుమ్మలపల్లి గ్రామానికి చెందిన గంగాధర్ రెడ్డి తదితరులు విశ్వనాథ రెడ్డిని చరవాణి ద్వారా తీవ్ర స్థాయిలో బెదిరించినట్లు విశ్వనాథ రెడ్డి ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా ఫోన్ కాల్ డేటా ఆధారాలను కూడా పులివెందుల పోలీసులకు అందజే యడంతో కేసు నమోదు చేశారు. వీరందరిపైనా పోలీసులు ఈనెల 5వ తేదీన కేసు నమోదు చేశారు. అయితే, వివేకా హత్య కేసులో నిందితులుగా ఉన్న భాస్కర్ రెడ్డి, దేవి రెడ్డి శివ శంకర్ రెడ్డి హైదరాబాద్ లో ఉండాలని కండిషన్ బెయిల్ ఉన్నందువల్ల పులివెందుల పోలీసులు అక్కడికి వెళి 41 ఏ నోటీసులు అందజేశారు. రెండు మూడు రోజులలో వివరణ ఇవ్వాలని నోటీస్ లలో పేర్కొన్నారు.

## నాయీ బ్రాహ్మణులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పట్ల ముఖ్యమంత్రికి ధన్యవాదాలు: అన్నవరపు బ్రహ్మయ్య

**విజయవాద,ఆగస్టు8,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్లో హెయిర్ కటింగ్ సెలూన్ నిర్వహిస్తున్న నాయి బ్రాహ్మణులకు నెలకి 150 నుంచి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సదుపాయం కల్పించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు బ్రహ్మయ్య ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు.

# తిరుమల సమాచారం

## స్వర్ణరథంపై సిరులతల్లి - అశ్వాలుగా రథంలాగిన మహిళా భక్తులు



**తిరుపతి ,ఆగస్ట్ 8ప్రభాతవార్తప్రతినిధి:** శ్రావణమాసం వరలక్ష్మీవ్రతం పర్వదినాన తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారు శుక్రవారం సాయంత్రం సిరులతల్లి స్వర్ణరథం అధిరోహించి ఊరేగారు. బంగారురథంపై పద్మావతిదేవి భక్తులను కటాక్షించారు. ఆలయం ముందు వేద మంత్రోచ్ఛరణల నడుమ అమ్మవారిని బంగారు రథంపై అధిరోహింపజేశారు. అర్చకులు కర్పూరహార తులిచ్చి ఆలయమాఢవీధుల్లో ప్రదక్ష ణగా బయలుదేరింది. పద్మావతిదేవి పాహిమాం అంటూ నామస్మరణలతో మహిళా భక్తులు స్వయంగా ఈ రధాన్నిలాగి భక్తిపారవశ్యంతో పునీతులయ్యారు. భక్తులు తిరుమాఢవీధులలో అడుగడుగునా నీరాజనాలు సమర్పించారు. టిటిడి ఇఒ శ్యామలరావు దంపతులు, ఆలయ సూపరింటెండెంట్ వాణి,మహిళ భక్తులు పాల్గొన్నారు. ఉరుములుమెరుపులతో భారీ వర్షం కురవగా వరుణదేవుడు పద్మావతిదేవిని సేవించినట్లు భక్తులు వానలోనే స్వర్ధరధాన్ని లాగారు.

## నేడు మాదిరి గరుడసేవ

**- శ్రావణపౌర్ణమి రోజు బ్రహ్మోత్సవ తరహాలో నిర్వహణ**



**తిరుమల,ఆగస్ట్ 8ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో ఏటా సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజురాత్రి జరిగే గరుడవాహనసేవకు అత్యంత ప్రాముఖ్యత సంతరించుకుంటుంది. ఆరోజు నిర్వహించే గరుడసేవ మాదిరి ప్రయోగాత్మకంగా శ్రావణమాస పౌర్ణమి గరుడసేవ జరిపించడం తిరుమలలో ఆనవాయితీ. శనివారం (నేడు)ఎంతో పవిత్రమైన విశిష్టమైన శ్రావణపౌర్ణమి సందర్భంగా రాత్రి 7గంటలకు మారిది గరుడసేవ నిర్వహిస్తారు. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తి మలయప్పస్వామికి సాయంత్రం నిత్యకైంకర్యాలు అనంతరం వాహనంమండపం వద్దకు వేంచేపుచేస్తారు. స్వామివారు లక్ష్మీకాసులహారం, పచ్చలహారం, మరిన్ని అమూల్యమైన ఆభరణాలు ధరిస్తారు.

## అందరూ సంతోషంగా ఉండాలని వేడుకున్నాం



**తిరుమల,ఆగస్ట్ 8 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకుంటే అందరికీ మంచి జరుగుతుందని ,ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల ప్రారంభసమయంలో తెలంగాణా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రవీణ్‌కుమార్, సింగర్ గజల్‌శ్రీనివాస్ ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారం దర్శనం చేయించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వారాంతం.. వరుస సెలవులు - తిరుమలలో పెరిగిన భక్తులు




**తిరుమల,ఆగస్ట్ 8 ప్రభాతవార్తప్రతినిధి:** వారాంతం...ఆపై వరుసగా మూడురోజులు సెలవులు రావడంతో తెలుగురాష్ట్రాల నుండేగాక తమిళనాడు, కర్నాటక, కేరళ రాష్ట్రాల నుండి భక్తులు భారీగా తిరుమలకు తరలివస్తున్నారు. శుక్రవారం వరలక్ష్మీవ్రతం, నేడు(రెండవ శనివారం),ఎల్లుండి ఆదివారం కావడంతో వరుసగా వచ్చిన మూడురజులు సెలవులతో ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామి దర్శనంకోసం భక్తులు భారీగా తిరుమలకు చేరుకున్నారు. ఎలాంటి దర్శన టిక్కెట్లు, టోకెన్లు లేకుండా ఉన్న భక్తులు సర్వదర్శనం కోసం నారాయణగిరి ఉద్యానవనాల్లోని షెడ్లవరకు బారులుతీరారు. సాయంత్రానికి రద్దీ పెరగడంతో శిలాతోరణం వరకు క్యూలైన్లు వ్యాపించాచి. వైకుంఠం-1,2లో కంపార్టుమెంట్లలో భక్తులు నిండిపోయారు. సాదారణ సర్వదర్శనానికి భక్తులు 20గంటలు నిరీక్షిస్తున్నారు. తిరుమలలో వున్నభక్తులకు వైకుంఠం, నారాయణగిరి ఉద్యానవనాల్లో క్యూలైన్లలో, వెలుపల క్యూలైన్లలో భక్తులకు అన్నప్రసాదాలు, టీ,మజ్జిగ, పాలు,తాగునీరు శ్రీవారిసేవకులు నిరంతరాయంగా పంపిణీచేస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సత్వర దర్శనం అయ్యేలా అదనపు ఇఒ వెంకయ్యాచౌదరి ఆలయ అధికారులకు సూచనలు చేశారు. సాయంత్రంవరకు 43వేలమంది భక్తులు శ్రీవారిని దర్శనం చేసుకున్నారు.

## రెండోఘాట్‌లో జింకపిల్ల మృతి



**తిరుమల, ఆగస్ట్ 8ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి నుండి తిరుమలకు వచ్చే రెండోఘాట్‌లో శుక్రవారం ఉదయం జింకపిల్ల మృతి చెందింది. అడవిలో కొండపైనుండి జారిపడి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలుస్తోంది. ఈ సంఘటనను గమనించిన వాహనదారులు అటవీఅధికారులకు సమాచారం అందించారు. అధికారులు ఘటనాస్థలికి చేరుకుని చనిపోయిన జింకపిల్లను పోస్టుమార్టమ్ కోసం ఎస్వీపశువైద్యకళాశాలకు తరలించారు. అనంతరం జూపార్కులో ఖననం చేశారు. కాగా జింకపిల్ల ఆహారం కోసం వెదుకులాడుతూ కొండపైనుండి పడటంతోనే ప్రమాదంలో మృతి చెందిందని వైద్యులుతెలిపారు.

## తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో సామూహిక వరలక్ష్మీవ్రతం



**తిరుపతి,ఆగస్ట్ 8ప్రభాతవార్తప్రతినిధి:** శ్రావణమాసంలో పౌర్ణమి ఘడియలకు ముందు శుక్రవారం రోజు వరలక్ష్మీవ్రతాన్ని తిరుచానూరు శ్రీపద్మావతిఅమ్మవారి ఆలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం శాస్త్రోక్తంగా నిర్వ హించింది. అమ్మవారి ఆలయంలోని ఆస్థాన మండపంలో శుక్రవారం ఉదయం అమ్మవారి ఉత్సవమూర్తిని ఆస్థానమండపానికి ఆలయఅర్చకులు వేంచేపు చేశారు. అక్కడ పద్మపీఠంపై ఆశీనులను చేసి విశ్వక్సేనారాధన, పుణ్యాహావచనం, కలశస్థాపన, అమ్మవారి ఆరాధన, అంగపూజ, లక్ష్మీసహస్రనామార్చన, అష్టోత్తరశతనామావళి నిర్వహించారు. ఈసందర్భంగా పద్మావతిఅమ్మవారిని చామంతి, మల్లె, సంపంగి, తులసీ, పన్నీరు ఆకు, మరువం, తామరపూలు, వృక్షి వంటి సాంప్రదాయ పుష్పాలతో ఆరాధించారు. అమ్మవారిని తొమ్మిదిగ్రంధులతో ఒక్కో గ్రంధిని ఒక్కో దేవతకు గుర్తుగా ఆరాధించారు. 12 రకాల నైవేద్యాలను నివేదించారు. అనంతరం మహామంగళహారతితో వరలక్ష్మీవ్రతం ముగిసింది. భక్తులను విశేషంగా ఆకట్టుకునేలా వ్రతమండపాన్ని 3టన్నులసంప్రదాయ పుష్పాలు, ఆరు రకాల 30వేల కట్‌ఫ్లవర్స్‌తో ,బత్తాయి, ఆపిల్ వంటి పలురకాల పండ్లుతో సర్వాంగసుందరంగా అలంకరించారు. ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు సామూహిక వరలక్ష్మీవ్రతం ఆలయ అర్చకులు వేదోక్తంగా జరిపించారు. భక్తులందరికీ శుభాలు కలగాలని, మహాలక్ష్మీవరలక్ష్మీదేవి అనుగ్రహం లభించాలని అర్చకులు ప్రార్థించారు. మహిళా భక్తులకు అమ్మవారి కంకణాలు, పసుపుదారాలు,గాజులు,కుంకుమ,పండ్లు సౌభాగ్యంగా పంపిణీ చేశారు.

వార్త


మానవుడి కష్టాలన్నిటికి కారణం అతని అజ్ఞానం, క్రమశిక్షణారాహిత్యం.

-కౌటిల్యుడు.

# భారత్ నెత్తిన సుంకాల పిడుగు

ట్రంప్‌కు కోపమొచ్చింది. ఒక్కసారిగా చిరిగి చాటంతయ్యింది. భారత్ ఎగుమతులపై సుంకాల శంఖం ఊదేశారు. శత్రు దేశాలతోనే కాదు మిత్ర దేశాలతో కూడా శ్వేతసౌధాధినేతది అదే తీరు. ఎదురుగానున్నది ఎవరైనా సరే తన,పర విచక్షణ ఉండదు. ఒకే వేగం, ఒకే వ్యవహారశైలి. ముందూవెనుకా చూడడు. భారత్‌ది మృత ఆర్థిక వ్యవస్థగా ఏనాడైతే చిత్రీకరించాడో ఆనాడే అర్థమైంది. భారత్‌కు ట్రంప్‌తో ఉన్న స్నేహ బంధం తుమ్మితే ఊడిపోయే ముక్కులాంటిదని ట్రంప్ వ్యాఖ్యలలో నిజంలేదని ఇప్పటికే రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ సంజయ్ మల్హోత్రా జవాబిచ్చారు. ప్రపంచవృద్ధిలో భారత్ వాటా 18 శాతంగా ఉంటే, అమెరికా వాటా 11 శాతం కంటే తక్కువగా ఉందని తేల్చిచెప్పారు. ఏదో అక్కసుతో అలా అన్నారు కానీ, ట్రంప్‌కు ఈ విషయాలు తెలియవని అనుకోలేం. అమెరికాతో కయ్యానికి కాలు దువ్వే ఆలోచన భారతదేశానికి లేనేలేదు. అందుకనే 'ట్రంప్' నిర్ణయాలను ఓపికతో పరిశీలిస్తున్నారు మన పాలకులు. రష్యా నుంచి చాలా కాలంగా భారత్ ముడి చమురును చౌకగా దిగుమతి చేసుకుంటోంది. ట్రంప్ బెదిరించిన మేరకు ఆయా ఒప్పందాలను ఉల్లంఘించేందుకు భారత్‌కు సుతరామూ ఇష్టం లేదు. 'మన దేశం –మన నిర్ణయం' అనే ధోరణిలో ప్రధాని మోడీ ఆచితూచి అడుగులేస్తున్నారు. ప్రపంచంలో అత్యధికంగా చమురును వినియోగించే దేశాలలో భారత్ మూడో స్థానంలో ఉంది. పెట్రో ఉత్పత్తుల కొనుగోలు పెరిగి వాటి వినియోగం మరికొంత పెరిగే అవకాశముంది. చమురు దిగుమతుల్లో 36శాతం చమురు రష్యా నుంచే వస్తోంది.కాగా అమెరికా అదనపు సుంకాలు సహేతుకం కాదని భారత్ భావిస్తోంది. ఈ ప్రతీకార సుంకాల వల్ల భారత్ వాణిజ్యంపై 86 మిలియన్ డాలర్ల ఎగుమతులపై ప్రభావం పడుతుంది. ట్రంప్ సంతకం చేసిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ వలన దాదాపు 24దేశాల్లో సుంకాలు పెరిగాయి. పాత 25శాతం సుంకాలు అమల్లోకి వచ్చేసాయి. ఈ నెల 27 నుంచి అదనపు ప్రతీకార సుంకాలు కూడా అమల్లోకి వస్తాయి. దీనివలన భారతీయ వస్త్ర పరిశ్రమ, ఆక్వారంగం, తోలు ఉత్పత్తులపై ప్రభావం పడుతుంది. చెప్పాలంటే ట్రంప్ సుంకాల బాధిత దేశంగా భారత్‌ది రెండోస్థానం. రష్యా నుంచి కొన్న చమురును బహిరంగ మార్కెట్‌లో అమ్ముకొని విపరీతమైన లాభాలు ఆర్జిస్తోందన్నది ట్రంప్ అక్కసుకు మరో కారణం. అందుకేనట అదనపు సుంకాలు. ఇంత బహిరంగంగా బరితెగించి అభివృద్ధి చెందుతున్న దేశాలపై విరుచుకుపడడం ట్రంప్‌కు ఏమాత్రం తగదని, వివిధ దేశాల అధినేతలు,కొందరు స్వపక్షంలోని వారు కూడా వారిస్తున్నారు. అయినా ఆయన ధోరణిలో మార్పులేదు. అమెరికా ఆధిపత్య ధోరణికిది పరాకాష్ఠ.భారత్‌లో సూక్ష్మ, చిన్న మధ్యతరహా పరిశ్రమల ఉత్పత్తుల ఎగుమతి సంక్షోభంలో పడే అవకాశాలున్నాయి. అలానే సముద్ర ఉత్పత్తులు, తోలు, సాన బెట్టిన వజ్రాలు, రత్నాభరణాల వంటి ఎగుమతులపై అదనపు భారం పడుతుంది.ఎంతో అత్యవసరంగా దుష్ప్రభావం పడే వస్తువులను భారతీయ ఎగుమతుల సంస్థ అంచనా వేసింది.దాదాపు 50శాతం మేరకు ఎగుమతులు తగ్గిపోతాయి.అమెరికా తన ఇరుగు పొరుగు, మిత్ర దేశాలతో ఏ దేశాన్నీ వదల్లేదు. తనతో అంటకాగే దేశాలతో పాటు తన ప్రలోభాలకు బెదిరింపులకు లొంగని వారికి కూడా సుదీర్ఘస్థాయిలో సుంకాలు విధిస్తోంది.చైనా,కెనడాలపై కన్నా భారత్‌పైన అధికంగా సుంకాలు విధించారు. అమెరికా అత్యధికంగా బ్రెజిల్‌తోపాటు భారత్‌పైనా సుంకాలు విధించింది. ఇరుదేశాల దిగుమతులపై 50శాతమే. ఆ తర్వాత స్థాయిలో స్విట్జర్లాండ్ (39 శాతం), కెనడా, ఇరాక్ (35శాతం), చైనా 30 శాతంసుంకాల భారం పడింది. ఇంకా 69దేశాల నుంచి వచ్చే అన్ని దిగుమతులపై 10 నుంచి 41శాతం వరకు ప్రతీకార సుంకాలను విధించింది. ఈ గురువారం నుంచి అవి అమల్లోకి వస్తాయి. బ్రెజిల్‌తో ముందుగా అనుకున్న 40శాతం సుంకాలతోపాటు ప్రతీకార సుంకాలు 10 శాతం అమల్లోకి వస్తుంది. అమెరికాకు ఎగుమతి చేసే వస్తువుల్లో 48 మిలియన్ డాలర్ల విలువ చేసే ఎగుమతులపై అదనపు సుంకాల ప్రభావం పడుతుంది. ఫార్మా సెమీకండక్టర్లు, స్మార్ట్‌ఫోన్లు వంటి 30 బిలియన్ డాలర్ల విలువ చేసే ఎగుమతులు మినహాయింపుల జాబితాలో ఉంచారు. కనుక పెద్దగా ఇబ్బందేమీ రాదు.విదేశీ ఔషధాలపై 250 శాతం వరకు సుంకాలు విధిస్తానంటూ ట్రంప్ ఈసరికే బెదిరించారు. అదే జరిగితే భారత్‌లో ఫార్మారంగం సంక్షోభంలో పడుతుంది. అమెరికా భారత్ నుండి ఎగుమతి చేసే వ్యవసాయోత్పత్తులు సుమారు 5.6 మిలియన్ డాలర్ల మేరకు ఉంటాయి. వీటి సుంకాల విషయంలో ట్రంప్ ఆంక్షల నేపథ్యంలో భారత్ పూర్తి అభ్యంతరం పెట్టింది. అమెరికా మార్కెట్‌లో భారతీయ ఉత్పత్తుల ధరలు పెరుగుతాయి. రైతులు,పశుపోషకులు, మత్స్యకారుల ప్రయోజనాలే భారతప్రభుత్వానికి అత్యంత ప్రాధమ్యాలు అయినందున ఆయారంగాలను కాపాడుకుంటామని, రాజీపడబోమని ప్రధాని నరేంద్రమోడీ ఎం.ఎస్. స్వామినాథన్ శతాబ్దిఉత్సవాల సందర్భంగా జరిగినఅంతర్జాతీయ సదస్సులో వెల్లడించారు. ప్రస్తుతం అమెరికా చర్యల వలన ప్రభావం దీర్ఘకాలంలో ఎక్కువవుతుందని ఆర్బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు వంటి ఆర్థికవేత్తలు అంచనా వేస్తున్నారు. భారత జిడిపిలో మొత్తం ఎగుమతుల వాటా 22 శాతం కాగా, అందులో అమెరికా వాటా 17శాతం అయినందున ప్రభావం తప్పదన్నారు. అమెరికా సుంకాల వల్ల ఎకానమీ కన్నా చిన్న ఆదాయ వర్గాలపై ప్రభావం చూపిస్తుందని, వాటిని ప్రభుత్వం పరోక్షంగా ఆదుకోవాలని విజ్ఞుల మాట.

మాట్లాడిన మాట, వదిలిన బాణం, జరిగిన కాలం, వదులుకున్న అవకాశం, ఈ నాలుగు వెనక్కి రావు.



ప్లేటో

శత్రువుని జయించిన వాడు విజేతకాడు. శత్రుత్వాన్ని జయించినవాడే నిజమైన విజేత.



స్వామి వివేకానంద

# ప్రకృతి దోషం కాదు మనిషి ద్రోహమే!

**సాంకేతిక పరిజ్ఞానం ఎంత సంపాదించినా ఆధునికంగా ఎంతో పురోభివృద్ధివైపు పయనించినా ప్రకృతి ముందు తలవంచని పరిస్థితుల నుండి మానవుడు బయటపడలేకపోతున్నాడు. మొన్న ఆ మధ్య చైనాలో ప్రకృతి సృష్టించిన విలయంతో ప్రజాజీవనమే అస్తవ్యస్తమైంది. ఆర్థికంగా, సాంకేతికపరంగా ఎన్నో రంగాల్లో సాటిలేని అభివృద్ధి సాధించామని విర్రవీగే చైనీయులు కూడా ప్రకృతి ముందు తలవంచక తప్పలేదు. చైనాయే కాదు అమెరికా లాంటి దేశాలు కూడా ఈ పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. భారత్‌లో పరిస్థితి మరింత దారుణంగా ఉంటున్నది. రోజుల తరబడి జనజీవనం స్తంభించిపోతున్నది. తుఫాన్‌ల బారి నుండి తీర ప్రాంతాలు తప్పించుకోలేకపోతున్నాయి. దివిసీమలో సంభవించిన తుఫాన్ సిరిధాన్యాలతో తులతూగే దివిసీమను శవాల సీమగా మార్చేసింది. ఇప్పటికీ ఆ బీభత్సం గురించి కథలుకథలుగా చెప్పుకుంటారు. దేవభూమిగా భావించే ఉత్తరాఖండ్ పరిస్థితి అంచనాలకే అందదు.**

దామెర్ల సాయిబాబ

తమలపాకుతో నువ్వట్లంటే తలుపు చెక్కతో నేను ఇట్లంటా అన్నట్లుగా వ్యవహరిస్తున్నది మానవాళితో ప్రకృతి. విశ్వవ్యాప్తంగా మానవ తప్పిదాల వల్లనే విపత్తులు ఒకదాని వెంట ఒకటి తోసుకువస్తున్నాయి. అపార ప్రాణ, ఆస్తి నష్టాలకు కారణమవుతున్నాయి. వాతావరణంలో తలెత్తుతున్న అనూహ్యమైన మార్పులు ప్రకృతి వైపరీత్యాలకు దారితీస్తున్నాయి. ఇందుకు ప్రధానంగా తప్పుపట్టాల్సింది నిందించాల్సింది మానవుడినే. మానవాళి పర్యావరణ విధ్వంస చర్యలే ఈ బీభత్సానికి, విపత్తులకు కారణమవుతున్నాయని ఎన్నో అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. పర్యావరణాన్ని కాపాడు కోలేకపోతే మానవుడి మనుగడ భవిష్యత్తులో ప్రశ్నార్థకంగా మారుతుందని ఎందరో పర్యావరణ శాస్త్రవేత్తలు, ప్రేమికులు దశాబ్దాల తరబడి పదేపదే చెబుతూ ఆందోళనలు వ్యక్తం చేస్తున్నా పట్టించుకునే నాథుడే లేకుండాపోతున్నాడు. 'ముప్పుముంచు కొస్తున్నది. ఒక్కరోజు కూడా ఆలస్యం చేయడానికి వీలు లేదు. తక్షణం కార్యాచరణ ప్రారంభించాల్సిందేనంటూ' వాతావరణ మార్పులపై అంతర్ ప్రభుత్వాల కమిటీ (ఐపీసీసీ)ఆరో అంచనా నివేదిక నాలుగేళ్ల క్రితమే హెచ్చరించింది. రాబోయే ఇరవై యేళ్లలో పారిశ్రామిక యుగానికి ముందు (1850–1900) స్థాయి కంటే సగటు భూతాపం 1.5 డిగ్రీలు సెలియస్ పెరుగుతుందని ఇది మానవాళికి 'కోడ్ రెడ్' అని (ఐపీసీసీ) ఆ నివేదికలో వెల్లడించింది. సముద్రాల మట్టాలు పెరగడం వల్ల భారతే కాదు ప్రపంచవ్యాప్తంగా భారీ నష్టం వాటిల్లుతుందని కూడా హెచ్చరించింది. అయితే ఏడువేల ఐదు వందల కిలోమీటర్లకుపైగా పొడవైన తీరప్రాంతం ఉన్న భారతదేశం లోనే ఎక్కువ భూమి ముంపునకు గురవుతుందని ఫలితంగా వరదలు, భూమికోత వంటి విపత్తులు సంభవిస్తాయని వివరించింది. ఉద్గారాలు అదేస్థాయిలో కొనసాగితే ఈ శతాబ్దపు మధ్యకాలానికి భారత్‌లో యేటా వరదల బారినపడే వారి సంఖ్య మూడున్నర కోట్లకు చేరుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. ప్రస్తుతం వాతావరణంలో వచ్చిన మార్పుల కారణంగా దాదాపు మూడువందల ఎనభైకిపైగా విపత్తులు ఇప్పటికే యేటా చోటు చేసుకుంటున్నాయి. ఇవి మరింత పెరిగే అవకాశాలు కన్పిస్తున్నాయని వాతావరణ శాస్త్రజ్ఞులు అభిప్రాయపడుతున్నారు. తాజాగా మొన్న మంగళవారం ఆధ్యాత్మిక ధామాలను దర్శించే పర్యాటకులతో ప్రకృతి సోయగాలతో అలలారే రమణీయమైన హిమాలయ గ్రామం 'ధారలీ'పై ప్రకృతి విరుచుకుపడింది. క్లౌడ్‌బరస్ట్ కారణంగా ఎగువ ప్రాంతాల నుంచి కొట్టుకు వచ్చిన వరద బురద ఆ గ్రామంలోని ఇళ్లను, రెస్టారెంట్లు, హోటళ్లను భూస్థాపితం చేసింది. అప్పటి వరకు ప్రకృతి అందాలతో తులతూగిన ఉత్తరాఖండ్‌లోని ఆ గ్రామం ఒక్కసారిగా మరుభూమిని తలపిస్తున్నది. మెరుపు వరద ధాటికి చాలా వరకు గ్రామం ధ్వంసమైంది. పలువురిని సజీవంగా కప్పేసింది. కొందరు ఆ బురద నుంచి దూసుకుంటూ బయటకు రాగలిగారు. హిమాచల్‌ప్రదేశ్‌లో ఇలా వరదలకు గ్రామాలకు గ్రామాలే ఊడ్చుకుపోవడం, ఎందరో అసువులు బాయడం సర్వసాధారణమైపోయింది. ప్రపంచ వ్యాప్తంగా కూడా పర్యావరణంలో వస్తున్న మార్పుల కారణంగా పరిస్థితి అదుపు తప్పుతున్నది. ఇందుకు కారణాలు, కారకులు ఎందరో ఉన్నారు. అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు చేపడుతున్న కొన్ని కార్యక్రమాలు పర్యావరణానికి చేటు తెస్తున్నాయి. ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాల నుంచి మొదలు పెడితే కొండలను తొలచి ప్రాజెక్టులు రహదారుల నిర్మాణం, నగరీకరణ పేరుతో ప్రపంచవ్యాప్తంగా కోట్లాది

## ఒక్క మాట

ఎకరాల పంటపొలాలను జనవాసాలుగా మార్చడం ఒకటేమిటి ఎన్ని విధాలుగా పర్యావరణానికి నష్టం చేయగలుగుతారో అన్ని మార్గాల్లో నిత్యం అన్వేషణ కొనసాగుతూనే ఉన్నది. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం త్వరలో భారత జనాభా నూటనలభై కోట్లకుపైగా చేరుకుంటుందని అందుకు తగినట్లుగా దేశంలోని సహజ వనరులపై ఒత్తిడి పెరుగుతుందని ప్రధానంగా అటవీ సంపద వేగంగా హరించుకుపోతుందని స్పష్టం చేసింది. భారతదేశంలో రోజూ దాదాపు మూడువందల యాభై ఎకరాలకుపైగా అటవీ భూమి అదృశ్యమైపోతుందని గతంలోనే ఐక్యరాజ్యసమితి నివేదిక వెల్లడించింది. బొగ్గుగనులు, థర్మల్‌విద్యుత్ కేంద్రాలు, పరిశ్రమలు, నదీలోయ ప్రాజెక్టుల కోసం యథేచ్ఛగా అడవులను నరికివేస్తున్నారు. పాలకుల అంతులేని నిర్లక్ష్యంతో అటవీ వనరులు, జీవవైవిధ్యం విధ్వంసానికి గురవుతున్నాయి. పర్యావరణ సమతుల్యం దెబ్బతింటున్నది.ప్రభుత్వ, ప్రైవేట్ ప్రాజెక్టులకు ప్రభుత్వ భూములను బదలాయించడంపై ఇప్పటికే ఎన్నో విమర్శలు ఎదురవుతున్నాయి. పర్యావరణ అటవీ చట్టాలపై 2014లో అత్యున్నతస్థాయి కమిటీ సమగ్ర అధ్యయనం జరిపి ఇచ్చిన ప్రతిపాదనలు అటకెక్కించారనే చెప్పొచ్చు. ప్రస్తుతం అమలులో ఉన్న పర్యావరణ, అటవీ చట్టాలన్నిటిని ఒకేగొడుకు కిందకు తీసుకురావాలని సూచించింది. అటవీపర్యావరణ అనుమతుల ప్రక్రియలో పారదర్శకత పెంచాలని ప్రతిపాదించింది.అన్నింటికంటే మించి నిర్వహణలో పరిశ్రమలు, ప్రాజెక్టుల యాజమాన్యాలు హరిత చట్టాలను ఉల్లంఘిస్తే తీవ్రనేరంగా పరిగణించి శిక్షలు వేసి మార్పులు తీసుకురావాలని స్పష్టంచేసింది. ఆప్రతిపాదనలు అమలు చేసే విషయంలో దృష్టి సారించకపోవడం దురదృష్టకరం. ఇక ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించలేకపోతున్నారు. ఇందువల్ల పర్యావరణానికి జరుగుతున్న నష్టం అంతాఇంతా కాదు. ఒక ప్లాస్టిక్ సంచి మట్టిలో కలిసిపోవడానికి కొన్ని వందల సంవత్సరాలు పడుతుంది. కొన్ని ప్లాస్టిక్ వస్తువులను నిషేధించినా అది కాగితాలకే పరిమితమవుతుంది. ఇక వాహన కాలుష్యం నియంత్రణ మాటలకే పరిమితమవుతున్నది. పెరుగుతున్న వాహనాల సంఖ్యకు రెట్టింపుస్థాయిలో వాహన కాలుష్యంతో పాటు పరిశ్రమలు వదులుతున్న పొగ, తదితరాలన్నీ కలిపి వాయుకాలుష్యాన్ని పెంచుతున్నాయి.దేశరాజధాని ఢిల్లీ లాంటినగరాల్లో వాయు కాలుష్యం అదుపులేని స్థాయికి పెరిగిపోయింది. చలికాలంలో ఢిల్లీపౌరులు కొందరునగరాన్ని వదిలిపోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇలా ప్రకృతితో మనిషి ఆటలాడుకుంటే అందుకు ప్రతిగా ప్రకృతి కూడా తీవ్రంగానే స్పందిస్తున్నది. పర్యావరణం సమతుల్యత దెబ్బతిన్న కారణంగా సకాలంలో వర్షాలు కురియకపోవడం,కురిస్తే ఒకేసారి, ఒకే ప్రాంతంలో కుంభవృష్టి కురవడం ఇటీవల కాలంలో పెరిగిపోతున్నది. దానినే 'క్లౌడ్ బరస్ట్' అంటున్నారు.ఇప్పుడు ధరాలీ గ్రామంలో అలాంటి క్లౌడ్‌బరస్ట్‌తోనే విలయం సృష్టించింది. గురువారం సాయంత్రం తెలంగాణా రాజధాని హైదరాబాద్ ప్రాంతాల్లోగంటపాటు కురిసిన కుంభవృష్టితో నగరప్రజలకు నరకం చూపించింది. ప్రపంచవ్యాప్తంగా యేటా లక్షలాది మంది ఈ ఉపద్రవా లతో ప్రాణాలు వదులుతుంటే కోట్ల సంఖ్యలో బాధితులుగా మారుతున్నారు.మరెందరో రోగపీడితులు అవుతున్నారు. ఇక ఆస్తులనష్టం గురించి చెప్పాల్సిన పనిలేదు.అయితే పాలకులు తీసుకుంటున్నముందుజాగ్రత్తల చర్యల వల్ల ప్రాణ,ఆస్తుల నష్టం కొంతవరకు నియంత్రించగలుగుతున్నారు. కానీ పర్యావరణ సమతుల్యం దెబ్బతిన్న కారణంగా ప్రకృతి విధ్వంసానికి అడ్డుకట్ట వేయలేక పోతున్నారు. సాంకేతిక పరిజ్ఞానం ఎంత సంపాదించినా ఆధునికంగా ఎంతో పురోభివృద్ధివైపు పయనించినాప్రకృతి ముందు తలవంచని పరిస్థితుల నుండి మానవుడు బయటపడలేకపోతున్నాడు. మొన్న ఆ మధ్య చైనాలో ప్రకృతి సృష్టించిన విలయంతో ప్రజాజీవనమే అస్తవ్యస్తమైంది.ఆర్థికంగా, సాంకేతికపరంగా ఎన్నోరంగాల్లో సాటిలేని అభివృద్ధి సాధించామని విర్రవీగే చైనీయులు కూడా ప్రకృతి ముందు తలవంచక తప్పలేదు. చైనాయే కాదు అమెరికా లాంటి దేశాలు కూడా ఈ పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. భారత్‌లో పరిస్థితి మరింత దారుణంగా ఉంటున్నది. రోజుల తరబడి జనజీవనం స్తంభించిపోతున్నది. తుఫాన్‌ల బారినుండి తీరప్రాంతాలు తప్పించుకోలేకపోతున్నాయి. దివిసీమలో సంభవించిన తుఫాన్ సిరిధాన్యాలతో తులతూగే దివిసీమను శవాల సీమగా మార్చేసింది. ఇప్పటికీ ఆ బీభత్సం గురించి కథలుకథలుగా చెప్పుకుంటారు. దేవభూమిగా భావించే ఉత్తరాఖండ్ పరిస్థితి అంచనాలకే అందదు. ఎప్పుడు ఏ రూపంలో భూకంపాలు, వరదలు ముంచుకొస్తాయో చెప్పలేని పరిస్థితి. ఏదిఏమైనా ఈ ఉపద్రవాలను నియంత్రించేందుకు పర్యావరణ పరిరక్షణే మార్గం. అందుకు పాలకులు త్రికరణశుద్ధిగా కృషి చేయాల్సిన అవసరం ఉంది. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా ఇలాంటి ప్రళయాలు తప్పవు. భారీ మూల్యం చెల్లిస్తూనే ఉండాల్సిందే! ●

# భారత్ ఆర్థిక స్వాతంత్ర్యం ఎవరి చేతుల్లో?

డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్

అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ భారత దేశంపై విధించిన టారిఫ్ పెంపులు, రష్యాతో వ్యాపార సంబంధాలను ఛేదించమన్న డిమాండ్లు కేవలం ఆర్థిక విధానాలే కాదు, భారత సార్వభౌమత్వంపై సవాళ్లు. ట్రంప్ ప్రభుత్వం భారతీయ ఎగుమతులపై 50 శాతం సుంకాలు విధించి, రష్యాతో క్రూడ్ ఆయిల్ ఒప్పందాలను నిషేధించడానికి ప్రయత్నించిన సందర్భంలో, భారత ప్రభుత్వంనిశ్శబ్దం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ట్రంప్‌తో సన్నిహిత సంబంధాలు ప్రచారం చేసినా, ఆయన భారత ప్రయోజనాలను సమర్థవంతంగా పరిరక్షించలేకపోయారు. ఈ పరిస్థితి భారత ఆర్థిక విధానాలలోని దౌర్బల్యాన్ని, అమెరికాపై ఉన్న అతిగా ఆధార పడటాన్ని బహిర్గతం చేస్తుంది. రష్యా భారతదేశానికి కేవలం వాణిజ్య భాగస్వామి మాత్రమే కాదు, సామరస్య పూర్వకమైన జియోపాలిటికల్ మిత్రుడు. 1971లోబంగ్లాదేశ్ యుద్ధంలో రష్యా భారతానికి అండగా నిలిచింది. కాశ్మీర్ విషయంలో ఐక్యరాజ్యసమితిలో మద్దతు ఇచ్చింది. ఇప్పటికీ భారత రక్షణ వ్యవస్థలో 60శాతం సైనిక సామగ్రి రష్యాదే. ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాపై పాశ్చాత్య దేశాలు ఆర్థిక ఆంక్షలు విధించినప్పటికీ, భారతదేశం తన జాతీయ ప్రయోజనాలను ప్రాధాన్యతనిచ్చి రష్యాతో క్రూడ్ ఆయిల్‌కొనుగోలు కొనసాగించింది. ఇది ట్రంప్‌కు మింగుడు పడని విషయం. ట్రంప్ ప్రకారం, 'భారత్ అమెరికా శత్రువులతో వ్యాపారం చేయకూడదు'. కానీ, అమెరికా ఎప్పుడూ భారత ప్రయోజనాలను ప్రధానంగా పరిగణించలేదు. 1960లలో భారత్‌లోని తేలికపాటి చమురు నిల్వలు లభించవు అని ప్రకటించింది. సోవియట్ యూనియన్ సహాయంతో బాంబే హైలో భారీ నిల్వలు కనుగొనబడ్డాయి. ఇది అమెరికా విశ్వసనీయతపై ప్రశ్నార్థకాలను ఎత్తుతుంది. ట్రంప్ భారత ఆర్థిక వ్యవస్థను 'మృతప్రాయం'గా వర్ణించినా, అతని సొంత సంస్థలు భారత్‌లో అపార లాభాలు ఆర్జిస్తున్నాయి.ముంబై, హైదరాబాద్, బెంగళూరు, నోయిడాలలో ట్రంప్ ఆర్గనైజేషన్ 11 మిలియన్ చదరపు అడుగుల భవన నిర్మాణ ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టింది. హైదరాబాద్‌లోని 63 అంతస్తుల ట్రంప్ టవర్ ద్వారా 3,500 కోట్ల రూపాయల లాభం ఆయన కంపెనీలకు వస్తుంది. ట్రంప్ చెప్పినట్లు భారత్ 'మృతప్రాయ ఆర్థిక వ్యవస్థ' అయివుంటే ఈ లాభాలు ట్రంప్‌కు ఏలా వచ్చేవి? ట్రంప్ భారత్ నుండి ఒకవైపు లాభాలు దండుకుంటూ, మరోవైపు అదే భారత దేశాన్ని ఆర్థికంగా బలహీనపరచడానికి ప్రయత్నిస్తున్నాడు. అతని డబుల్ స్టాండర్డ్ స్పష్టంగా కనిపిస్తుంది. "మీ దేశం పేదది, కాబట్టి నేను మీపై పన్నులు విధిస్తాను. కానీ నా కంపెనీలు మీ భూమిలో కొనసాగాలి' అనే ధోరణి ప్రమాదకరమైన పరిస్థితికి తార్కాణం. ట్రంప్ భారత్‌పై ఆర్థికదాడులు చేస్తున్నప్పుడు, ప్రధాని మోడీ ఎందుకు నిశ్శబ్దంగా ఉన్నారు? అదానీ వ్యాపార సంస్థల గుట్టు అమెరికా ఫెడరేషన్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ చేతికి చిక్కటం వల్ల దానిని అరెస్టు చేస్తామని భయపెట్టడం, బ్లాక్ మేయిలింగ్ చేయటం కారణం కావచ్చు అనే అభిప్రాయం సర్వత్రా వ్యాపించింది. అలాగే భారత రక్షణ వ్యవస్థలో అమెరికా సామగ్రి, టెక్నాలజీకి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం. మోడీ ప్రభుత్వం ట్రంప్ సంస్థలకు భారత్‌లో వ్యాపార విస్తరణకు అనుకూల వాతావరణం కల్పించింది. ఇది రాజకీయవ్యాపార ఒప్పందంగా కనిపిస్తుంది. చివరిగా భారత దేశం స్వదేశీ ఉత్పత్తులపైన, బహుళ ధ్రువ ప్రపంచ వైఖరి పైనా దృష్టి పెట్టటం అత్యంత కీలకమైన అవసరం. ట్రంప్ వ్యవహారాలు భారతదేశానికి ఒక ముఖ్యమైన పాఠం నేర్పాయి.' అమెరికా ఎప్పుడూ తన ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తుంది'.భారతదేశం తనఆర్థిక, రక్షణ విధానాలలో బహుళధ్రువ వైఖరినిఅనుసరించక తప్పదు. రష్యా,ఫ్రాన్స్, చైనా, ఇజ్రాయెల్ వంటి దేశాలతో సమతుల్యమైన సంబంధాలు పెంపొందించుకోవడమే సరైన మార్గం.అలాగే, విదేశీ పెట్టుబడులను నియంత్రించే నియమాలు కఠినంగా అమలు చేయాలి. ట్రంప్ లాంటి వ్యక్తులు భారత ఆర్థికవ్యవస్థను దోచుకునే అవకాశాలను, పరిస్థితులను నియంత్రించాలి. భారత్ 'స్వదేశీ విధానం'అనేది కేవలం నినాదంకాకుండా, ఆర్థికస్వాతంత్ర్యానికి ఆయుధంగా మారాలి. భారత ప్రభుత్వం, ప్రజలు ధృఢ సంకల్పంతో స్వదేశీ ఉత్పత్తులను మాత్రమే కొనుగోలు చేయాలి. మన దేశంలో లభించని అరుదైన ఉత్పత్తులను,సైన్స్,టెక్నాలజీని మాత్రమే విదేశాలనుండి దిగుమతి చేసుకోవాలి. ●

# ప్రత్యేక చట్టాలకు నోచుకోని ఆదివాసీలు



రామ కిష్టయ్య సంగన భట్ల

జెనివాలో ఆగస్టు 9, 1982న అటవి వనరుల హక్కులకు సంబంధించిన సమస్యలపై 26 మంది స్వతంత్ర మానవ హక్కుల మేధావులతో వర్కింగ్ గ్రూప్‌ల సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో 140 దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఆదివాసీల కోసం కూడా ఒక రోజు ఉండాలని ఐక్యరాజ్య సమితిని కమిటీ కోరగా, ఆదివాసుల సంరక్షణ చట్టాలకుఐక్యరాజ్య సమితి ఆమోదం తెలిపింది. మేధావుల వర్కింగ్ కమిటీ 1992 నుండి పది సంవత్సరాల పాటు ప్రపంచ వ్యాప్తంగా తిరిగి ఆదివాసీల సమస్యలను సమగ్రంగా అధ్యయనం చేసి విశ్లేషించింది. అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం ప్రతి సంవత్సరం ఆగస్టు 9న ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించబడుతుంది. ఆదివాసుల హక్కుల పరిరక్షణ కోసం ఏటా ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం నిర్వహించాలని 1994లో ప్రకటించింది. 1994 నుండి 2014 వరకు ఆ మధ్య కాలాన్ని ఆదివాసీల అభివృద్ధి కాలంగా పరిగణించి ఆగస్టు 9న అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవంగా ప్రకటించింది. ప్రపంచ వ్యాప్తంగా ఆదివాసీలు అంతరించిపోతున్న తరుణంలో వారి సంరక్షణ దిశగా ఐక్యరాజ్య సమితి చర్యలు చేపట్టింది. 1997లో గిరిజనులకు ప్రత్యేక చట్టాలు, హక్కులను కల్పిస్తూ,ప్రపంచ దేశాల ప్రతినిధులను తీర్మానానికి ఆహ్వానించింది. 143 ఐరాస సభ్యదేశాలు ఓటింగ్‌లో పాల్గొనగా 125 దేశాల ప్రతినిధులు తీర్మానాన్ని ఆమోదించారు. 14 మంది తటస్థ వైఖరి తెలపగా, కేవలం నలుగురు వ్యతిరేకించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఈ సనాతన ప్రజలను కాపాడవలసిన బాధ్యత మనపై ఉన్నది. అందుకు ప్రతి దేశం కొత్త చట్టాలు రూపొందించడం, వాటిని అమలు చేయడం, తద్వారా జీవించే హక్కుతోసహా ఆధునిక మానవునికి గల అన్నిహక్కులూ వారికి ఇవ్వవలసి ఉన్నదని 1994 డిసెంబర్ 23న ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ 49/214 తీర్మానంలో పేర్కొన్నది. అప్పటి నుంచి గిరిజన హక్కులు, వారికి ప్రభుత్వాలు కల్పిస్తున్న రాయితీల గురించి అవగాహన కల్పించేందుకు ఏటా ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. బ్రతుకు పోరాటంలో ఆరితేరిన వారు ఆదివాసీలు. వారు నివసించే ప్రాంతాలు పుష్కలమైన సహజ వనరులతో కళకళలాడుతుండేవి. సాటి



మానవులుగా అనేక దేశాలలో వారికి తగిన గుర్తింపు, రక్షణ లేదు.ఆయాదేశాలలో కనీసపు చట్టాలు కూడా లేవు. ప్రపంచంలో సుమారు ఏడు వేల భాషలు ఉంటే అందులో ఆదివాసీ తెగలు మాట్లాడే భాషలే నాలుగు వేలు ఉన్నట్లు రికార్డులు చెపుతున్నాయి. నేడు అత్యధికులు మాట్లాడే, వాడే ఆరు భాషలు గతంలో అంతరించిపోయిన ఆదివాసీ తెగలు వాడినవే. నాగరిక సమాజపు కొత్త పోకడలకు దూరంగా తమ కట్టు, బొట్టూ, ఆచార వ్యవహారాలు, సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుంటూ భావితరాలకు అందిస్తున్నారు. యేడాది పొడవునా వారు జరుపుకునే పండుగలు, వేడుకల్లో వారి సంస్కృతి ప్రతిబింబిస్తుంది. ఆదివాసీలు ఒడిషా, మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్, రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, మిజోరం, అండమాన్ నికోబార్ దీవులలో ఎక్కువగా జీవిస్తున్నారు. మన దేశంలో సుమారు 600 ఆదివాసీ తెగలు గుర్తించబడ్డాయి. భారత రాజ్యాంగం వీరికి చట్టపరమైన రక్షణలు కల్పించింది. 1874లోనే ప్రత్యేక షెడ్యూల్డ్ జిల్లాల చట్టం చేయబడింది. 1917లో ఆదివాసీ తెగల నివాస ప్రాంతాలలో ఉమ్మడి భూమి హక్కులు ఇవ్వబడ్డాయి. ఆదివాసీ తెగలకు అటవీ భూములపై హక్కులు కల్పిస్తూ 2006లో చట్టం చేయబడింది. చట్టం ప్రకారం అటవీ భూమిపై ఆధారపడి జీవిస్తున్న ప్రతి గిరిజన కుటుంబానికీ 10 ఎకరాల వరకూ పట్టా ఇవ్వవచ్చు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు కావస్తున్నా ఆదివాసీ తెగలు తమ సంప్రదాయపు భూముల నుంచి, అటవీ ప్రాంతం నుంచి నెట్టివేయబడుతున్నారు. అవిభక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1/70 చట్టం అమలులో ఉన్నది. గిరిజనుల సాంప్రదాయక భూములు గిరిజన తెగలకే దక్కాలి. గిరిజనేతరులకు షెడ్యూల్డ్ భూమిపై ఎట్టి హక్కులేదు. ఉభయ తెలుగు రాష్ట్రంలో షెడ్యూల్డ్ ప్రాంతంలో 48 శాతం సంప్రదాయక గిరిజన భూములను గిరిజనేతరులు ఆక్రమించుకున్నారు. ఆదివాసీ తెగల వాయిద్య పరికరాలు, వారి నృత్యాలు ప్రభుత్వం ప్రోత్సాహం లేక అంతరించిపోతున్నాయి. ఆదివాసీ ప్రాంతాలలోకి పర్యాటకం ప్రవేశించాక ఆదివాసీ కళలు వ్యాపార సరుకులుగా మారిపోయాయి. స్వాతంత్ర్యం వచ్చి యేళ్లు గడుస్తున్నా అభివృద్ధికి నోచుకోని గిరిపల్లెలు నేటికీ ఉన్నాయి. విద్య, వైద్య, రవాణా విషయంలో గిరిజన గూడాలు, తాండాల్లో నేటికీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నడవడానికి రోడ్డు, తాగటానికి నీటి సౌకర్యం కూడా లేని పల్లెలున్నాయి. ఇప్పటికీ పోడు భూముల సమస్య, అటవీ భూములకు పట్టాలు, ప్రభుత్వ అజమాయిషీ కాకుండా గ్రామసభల ద్వారా స్వయం పాలన ఉద్దేశిత పీసా చట్టం అమలు కోసం గిరిజన ప్రాంతాల్లో ఆదివాసీ సంఘాలు పోరాటాలను కొనసాగిస్తూనే ఉన్నాయి. ●

# ప్రజావాక్కు



## ట్రంప్ చర్యలను ఖండించాలి

రాను రాను అమెరికా అధ్యక్షుని పరిపాలనా విధానాలు చిన్నపిల్లవాడి మనస్తత్వం లాగా పిచ్చివాడి చేష్టలు లాగా కనబడుతున్నాయి. లేకపోతే ఏమిటీ సుంకాల గోల? ఇప్పటికే ఇండియా మీద దిగుమతుల సుంకాలు 25 శాతం పెంచి రష్యా నుండి చమురు కొనుగోలును భారత్ ఆపలేని కారణంగా ఈ నెల 27 నుంచి ఈ సుంకాన్ని 50శాతానికి పెంచుతానని భయపెడుతున్నాడు. మన ప్రధాని నరేంద్రమోడీ ఈ దుశ్చర్యలను ఖండించకమౌనం వహించడంలో ఆంతర్య మేమిటీ? ఆపరేషన్ సిందూర్‌ను తానే భారత్‌కుచెప్పి ఆపానని అహర్నిశలు జపం చేస్తున్న ట్రంప్ గోబెల్స్‌ను తలపోస్తున్నాడు.దీన్నికూడా గట్టిస్వరంతో ట్రంప్‌ను మందలించ లేదు. చైనా మీద చిన్న మాట కూడాఅనేధైర్యంలేదు ట్రంప్‌కు.ప్రపంచదేశాలన్నీ ట్రంప్ వ్యవహార శైలిని గమనిస్తున్నాయని ఆయన గ్రహించాలి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## యువతకు అవకాశం ఇవ్వాలి

ఒక ఉద్యోగి పని చేసి చేసి అలసిపోతాడు.కొంత కాలానికి ఆ పని మీద విసుగు వచ్చేస్తుంది. దాంతో చేస్తున్న పని మీదఆసక్తి తగ్గిపోతుంది. ఈ కారణాలతో పని బాగా చేయలేడు. ఇలాంటి వారికి రిటైర్‌మెంట్ ఇచ్చి ఇంటికి పంపించేస్తుంటారు.తరువాత వారిస్థానంలో పని చేసేందుకు ఉత్సాహవంతులైన యువకులు ముందుకు వస్తారు. వయసు మీరాక ఉద్యోగస్థుల్లానే అత్యున్నత పదవుల్లో ఉన్న రాజకీయ నాయకులు కూడా రిటైర్‌మెంట్ తీసుకోవాలి. యువకులకుఅవకాశంఇవ్వాలి.కాని రాజకీయ రంగంలో అలా జరగడంలేదు. వయోవృద్ధులైన నాయకులు పదవులను వదలటం లేదు. వృద్ధుల స్థానంలో యువత రావాలి.

- శాస్త్రి, హైదరాబాద్

## రీడర్ అలవెన్సు పెంచాలి

అంధలెక్చరర్స్,టీచర్స్ గురుకులాలలో, ప్రభుత్వ విద్యా సంస్థలలో బోధన చేయడంలో, సహాయకుల అవసరత ఎక్కువగా ఉంటుంది.సూక్ష్మ అక్షరాలు, కంప్యూటర్ క్లాసులు, టీచింగ్ డైరీ రాయడం, హౌస్‌మాస్టర్ డ్యూటీలు ఇబ్బందికరంగా ఉంటుంది. సహాయకులకు ఇచ్చే ఆర్థిక సహాయం రీడర్ అలవెన్స్ పెంచాలి.

-రాపాక రవీందర్, జనగాం

## ప్రజా సమస్యల మాటేమిటి?

నరేంద్రమోడీ పాకిస్థాన్‌లో ఉన్న ఉగ్రవాదస్థావరాలపై దాడి చేసి విజయం సాధించాడు. విదేశాలలో పర్యటిస్తూ పురస్కారాలు, విదేశీ ప్రముఖుల ప్రశంసలు అందుకోవటంలోను విజయం సాధించారు. ఇలానే ఇందిరాగాంధీ పాలనా కాలాన్ని అధిగమించడంలోను ఆయన విజయం సాధించారు. అయితే 2014 ఎన్నికల సమయంలో ధరలు తగ్గిస్తానని యువతకు యేడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానని పేదల బ్యాంకు ఖాతాల్లో విదేశీ బ్యాంకుల్లో నల్లకుబేరులు దాచి ఉంచిన కోట్లాది రూపాయలను వెనక్కి తెప్పించి 15 లక్షల రూపాయలు జమ చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ హామీలు నెరవేర్చటంలో దారుణంగా ఓడిపోయారు. అంతేకాదు మోడీ అధికారంలోకి వచ్చాక కొన్ని ప్రాంతాల్లో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయి.

-మిథునం, హైదరాబాద్

## ట్రంప్ సుంకాల బాంబులు

భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మరోసారి తన అక్కసు వెళ్లగక్కారు. ఇప్పటికే ప్రకటించిన 25 శాతం సుంకాలకు తోడు,పెనాల్టీరూపంలో మరో 25శాతం సుంకాలు విధిస్తూ కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేశారు. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేస్తుండడం వల్లనే ఈ పెనాల్టీ విధిస్తున్నట్లు స్పష్టం చేశారు. తాజా పెనాల్టీతో భారత్ నుంచి అమెరికాలోకి ప్రవేశించే వస్తువులపై విధించిన సుంకాలు 50 శాతానికి పెరిగాయి. ట్రంప్‌కావాలని ఈ సుంకాలు విధిస్తున్నారు భారత్‌పై విధించే సుంకాల విషయంలో సొంత పార్టీ నుంచి కూడా తీవ్ర వ్యతిరేకత ఎదురవుతున్నా ట్రంప్ ఏ మాత్రం వెనక్కి తగడం లేదు.

-కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

## ఖర్చులు తగ్గించాలి

అనేక పరీక్షలు వ్రాసి కఠినమైన అలజడిని వత్తిడిని తట్టుకొని పిల్లలతోట్రాన్స్ఫర్లు ఎదుర్కొని దీర్ఘకాల సర్వీస్‌చేసి రిటైర్ అయ్యేటువంటి వారికి వారు జీవితాంతం చేసిన సేవల గుర్తింపుకు పెన్షన్‌లు ఇవ్వడం ఒక మహాసహాయం.అంతేగాని పార్టీ నుంచి పార్టీలు మారి 5 సంవత్సరాలు కూడాసొంత ప్రయోజనాలకే సమయం కేటాయించి కోట్ల ఆస్తులు పెంచుకోనే ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు జీతాలు వరకూ బానేవుంది.ఎంత సర్వీస్ చేశారని అంతపెద్ద పెన్షన్లు సార్. ప్రభుత్వం కొంచెం ఆలోచించాలి.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# గాజా స్వాధీనానికి ఇజ్రాయెల్ కేబినెట్ ఆమోదం

## మరో కీలకమలుపు తిరిగిన యుద్ధం, నెతన్యాహు వ్యాఖ్యలపై హమాస్ తీవ్ర స్పందన

**జెరూసలెం,ఆగస్టు 8:** ఇజ్రాయెల్-హమాస్ మధ్య దాదాపు 23 నెలలుగా కొనసాగుతున్న యుద్ధం మరో కీలక మలుపు తిరిగింది. గాజా సిటీని పూర్తిగా తమ నియంత్రణలోకి తీసుకునేందుకు రూపొందించిన ప్రణాళికకు ఇజ్రాయెల్ భద్రతా క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ మేరకు ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కార్యాలయం శుక్రవారం ప్రకటించింది. ఈ నిర్ణయంతో గాజాలో సైనిక కార్యకలాపాలు మరింత విస్తృతం కానున్నాయి. భద్రతా కేబినెట్ సమావేశానికి ముందు మీడియాకు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ప్రధాని నెతన్యాహు ఈ విషయంపై కీలక వ్యాఖ్యలు చేశారు. మా భద్రతను పటిష్ఠం చేసుకునేందుకు, హమాస్‌ను పూర్తిగా తొలగించేందుకు, అక్కడి ప్రజలకు స్వేచ్ఛ కల్పించేందుకు గాజా మొత్తాన్ని నియంత్రణలోకి తీసుకోవాలని ఇజ్రాయెల్ భావిస్తోందని స్పష్టం చేశారు. అయితే, గాజాను శాశ్వతంగా అట్టిపెట్టుకునే ఉద్దేశం తమకు లేదని, అక్కడ ఒక భద్రతా వలయాన్ని ఏర్పాటు చేసి, సరైన రీతిలో పాలించగల అరబ్ దళాలకు పాలనా బాధ్యతలు అప్పగిస్తామని నెతన్యాహు వివరించారు. నెతన్యాహు వ్యాఖ్యలపై హమాస్ తీవ్రంగా స్పందించింది. చర్చల ప్రక్రియను దెబ్బ తీసేందుకే ఆయన ఈ ప్రకటన చేశారని, యుద్ధం వెనుక ఉన్న ఆయన నిజమైన ఉద్దేశాలు ఇప్పుడు బయటపడ్డాయని హమాస్ ఒక ప్రకటనలో ఆరోపించింది. మరోవైపు, గాజాలో మానవతా సంక్షోభం రోజురోజుకు తీవ్రమవుతోంది. 2023 అక్టోబర్‌లో యుద్ధం మొదలైనప్పటి నుంచి ఇప్పటివరకు మొత్తం 61,258 మందిపాలస్తీనియన్లు మరణించగా, 1,52,045 మంది గాయపడినట్లు గాజా ఆరోగ్య అధికారులు గురువారం తెలిపారు. ఇజ్రాయెల్ దిగ్బంధనం కారణంగా గాజాలో కరవు పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో యూఏఈ, జోర్డాన్, జర్మనీ, బెల్జియం, ఫ్రాన్స్ దేశాలు బుధ వారం 107 సహాయక ప్యాకేజీలను విమానాల ద్వారా గాజాలో జారవిడిచాయి. అయితే, భూమార్గాల ద్వారా పెద్ద ఎత్తున సహాయాన్ని అనుమతిస్తే తప్ప, ఈఎయిర్‌డ్రాప్స్ వల్ల పెద్దగా ప్రయోజనం ఉండదని ఐక్యరాజ్యసమితి అధికారులు పేర్కొంటున్నారు. మానవతా సహాయం అందించేందుకు వీలుగా జులై 27నుంచి గాజాలోని కొన్ని జన సాంద్రత అధికంగా ఉన్న ప్రాంతాల్లో ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు సైనిక కార్యకలాపాలకు వ్యూహాత్మక విరామం పాటిస్తున్నట్లు ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. డేర్ అల్‌బలా, అల్‌మవాసి, గాజా సిటీ వంటి ప్రాంతాల్లో ఈ విరామాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపింది.



# భారత్‌తో ఎలాంటి వాణిజ్య చర్చల్లేవు



## అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్పష్టీకరణ

**వాషింగ్టన్, ఆగస్టు 8:** రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారత్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారీగా సుంకాల భారాన్ని మోపారు. దీనికి భారత్ కూడా దీటుగా స్పందిస్తూ.. దేశంలోని రైతుల ప్రయోజనాలే ముఖ్యమని పేర్కొంది. ఈ క్రమంలో ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ విధించిన సుంకాల భారాన్ని చర్చలతో పరిష్కరించుకోవాలని భారత్ చూస్తోంది. అయితే, అందుకు అధ్యక్షుడు సిద్ధంగా లేనట్లు తెలుస్తోంది. టారిఫ్‌ల వివాదం పరిష్కారం అయ్యేవరకు న్యూఢిల్లీతో ఎలాంటి వాణిజ్య చర్చలు ఉండవని ఓవల్ కార్యాలయంలో ఓ వార్తా సంస్థ అడిగిన ప్రశ్నకు ట్రంప్ సమాధానమిచ్చారు.

**భారత్ వ్యూహాత్మక భాగస్వామి..**

ట్రంప్ వ్యాఖ్యలకు విరుద్ధంగా అమెరికా విదేశాంగ శాఖ మరో ప్రకటన చేసింది. విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి టామీ పిగోట్ విలేకరులతో మాట్లాడుతూ భారత్ అమెరికాకు వ్యూహాత్మక భాగస్వామి అని పేర్కొన్నారు. టారిఫ్‌ల నేపథ్యంలో ఇరుదేశాల మధ్య సంబంధాల్లో ఉద్రిక్తత కొనసాగుతున్నప్పటికీ ఆ దేశంతో పూర్తిస్థాయి చర్చల్లో పాల్గొంటామన్నారు. వాణిజ్యం, రష్యా నుంచి చమురు కొనుగోలు వంటి విషయాల్లో ట్రంప్ స్పష్టంగా ఉన్నారన్నారు. దానికి ప్రతిస్పందనగానే ట్రంప్ నేరుగా చర్యలు తీసుకున్నారన్నారు. రష్యా నుంచి చమురు కొనొద్దన్న తన హెచ్చరికలను పట్టించుకోని భారత్‌పై ట్రంప్ భారీగా సుంకాలు విధించారు. ఇప్పటికే 25శాతం సుంకాలను విధించిన ఆయన దానిని 50 శాతానికి పెంచారు. పెంచిన 25 శాతం సుంకాలు ఈ నెల 27నుంచి అమలులోకి రానున్నాయి. అయితే, ట్రంప్ టారిఫ్‌లకు భారత్ కూడా ధీటుగా స్పందించింది. దేశంలోని రైతులు, మత్స్యకారులు, పాల ఉత్పత్తుల రంగంలోని వారి ప్రయోజనాలే తమకు ముఖ్యమని ప్రధాని మోడీ స్పష్టం చేశారు. అవసరమైతే ఆ భారాన్ని తామే మోస్తామన్నారు.

# శృంగారానికి సమ్మతి వయసును తగ్గించే ప్రశ్నేలేదు..

## సుప్రీంకోర్టుకు తెలిపిన కేంద్రం



**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** శృంగార కార్యకలాపాలకు చట్టపరమైన అంగీకార వయసును 18 ఏళ్ల నుంచి తగ్గించే ప్రసక్తే లేదని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తేల్చి చెప్పింది. కౌమార దశలో ఉండే ప్రేమ వ్యవహారాలను కారణంగా చూపి, ఈ వయసును తగ్గించాలన్న వాదనలను తీవ్రంగా వ్యతిరేకించింది. మైనర్ల రక్షణే ప్రభుత్వానికి అత్యంత ముఖ్యమని, ఈ విషయంలో రాజీ పడేది లేదని స్పష్టం చేసింది. ఈ వయోపరిమితిని 18 నుంచి 16 ఏళ్లకు తగ్గించాలంటూ సీనియర్ న్యాయవాది ఇందిరా జైసింగ్ చేసిన వాదనకు స్పందనగా ప్రభుత్వం ఈ విషయాన్ని కోర్టుకు తెలిపింది. మైనర్లను లైంగిక వేధింపుల నుంచి కాపాడేందుకు 18 ఏళ్ల వయోపరిమితి చాలా కీలకమని ప్రభుత్వం తన వాదనలో పేర్కొంది. ఈ నిబంధనను కఠినంగా, దేశవ్యాప్తంగా ఒకేలా అమలు చేయాలని నొక్కి చెప్పింది. ఒకవేళ ఈ వయసును తగ్గిస్తే, బాలల పరిరక్షణ కోసం దశాబ్దాలుగా చేసిన కృషి నీరుగారిపోతుందని, పోక్సో లైంగిక నేరాల నుంచి బాలల పరిరక్షణ చట్టం వంటి కఠిన చట్టాలు బలహీనపడతాయని ఆందోళన వ్యక్తం చేసింది. 18 ఏళ్ల లోపు వారికి లైంగిక అంగీకారంపై సరైన అవగాహన, పరిణతి ఉండవని, వయసు తగ్గింపు వారి సంక్షేమానికి పెను ముప్పుగా మారుతుందని కేంద్రం వివరించింది. యువతీ యువకుల మధ్య శృంగార భరిత ప్రేమ పేరుతో ఈ వయోపరిమితిని సవరించడం చట్టవ్యతిరేకమే కాక ప్రమాదకరం కూడా అని అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి లిఖితపూర్వకంగా తెలియజేశారు. కౌమార వయసులో ఉన్నవారి మధ్య ఇష్టపూర్వక సంబంధాలను కూడా ప్రస్తుత చట్టం నేరంగా పరిగణిస్తోందన్న వాదనలపై సుప్రీంకోర్టు విచారణ జరుపుతున్న నేపథ్యంలో కేంద్రం ఈ స్పష్టత నిచ్చింది. టీనేజ్ ప్రేమ వ్యవహారాల వల్ల యువకులు క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సి వస్తోందని, దీనివల్ల సామాజికంగా నష్టం జరుగుతోందని మార్పును కోరుతున్న వారు వాదిస్తున్నారు. అయితే, ప్రేమ పేరుతో బాల్య వివాహాలను ప్రోత్సహించే ప్రమాదం ఉందని, వయసు తగ్గింపును దుర్వినియోగం చేసే అవకాశం ఉందని ప్రభుత్వ ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు హెచ్చరిస్తున్నారు.




# డయాబెటిస్‌పై భారతీయులకు అవగాహన తక్కువే!

**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** భారతీయుల్లో మధుమేహంపై అవగాహన కాస్త తక్కువేనని తాజాసర్వేలు చెపుతున్నాయి. చాలామందికి తాము మధుమేహంతో బాధపడుతున్న విషయం తెలియదని, ఫలితంగా జాగ్రత్తలు తీసుకోవడం లేదని తేలింది. 2019లో లాన్సెట్ గ్లోబల్ హెల్త్ జర్నల్ ప్రచురించిన పరిశోధనాత్మక కథనం ప్రకారం 40 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఐదుగురిలో ఒకరు మధుమేహంతో బాధపడుతున్నారని పేర్కొంది. ఇందులో 40 శాతం మందికి తాము మధుమేహంతో బాధపడుతున్నట్లు అసలు తెలియకపోవడం విచారకరమని తెలిపింది. ఆరోగ్య స్పృహతో ముందుజాగ్రత్త చర్యగా బ్లడ్ షుగర్ స్థాయిలను తరచూ పరీక్షించుకుంటున్న వారి సంఖ్య చాలా తక్కువని ఆందోళన వ్యక్తం చేసింది. ఇక, మధుమేహం బారిన పడిన విషయం తెలిసి జాగ్రత్తలు తీసుకుంటున్న వారి సంఖ్య కూడా తక్కువేనని, కేవలం 46 శాతం మంది తమ బ్లడ్ షుగర్ స్థాయులను నియంత్రణలో ఉంచుకోగలుగుతున్నారని తెలిపింది. ఆహారంలో మార్పులు, జాగ్రత్తల ద్వారా వారు మధుమేహాన్ని నియంత్రించుకుంటున్నారని వివరించింది. దాదాపు 60 శాతం మంది విజయవంతంగా బ్లడ్ షుగర్ స్థాయులను తగ్గించుకుని జీవక్రియకు సంబంధించిన వ్యాధుల ముప్పును దూరం పెట్టగలుగుతున్నారని లాన్సెట్ నివేదిక తెలిపింది. మరోవైపు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న మధుమేహ బాధితులు ప్రతీ ఏడుగురిలో ఒకరు భారత్‌లోనే ఉన్నారని ఈ నివేదిక వెల్లడించింది. మధుమేహ బాధితులలో పురుషులు 19.6 శాతం, మహిళలు 20.1 శాతం ఉన్నారని లాన్సెట్ నివేదిక వెల్లడించింది. భారతీయుల్లో మధుమేహంపై అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని ఈ నివేదిక తెలిపింది.

# విద్యార్థుల డేటాను ఇవ్వాల్సిందే

## భారత్‌కు ట్రంప్ సూచన




**వాషింగ్టన్, ఆగస్టు 8:** అమెరికా విశ్వవిద్యాలయాలు, విద్యాసంస్థలను శ్వేత జాతీయులకు అనుకూలంగా మార్చేందుకు ట్రంప్ సర్కారు మరో చర్య తీసుకొంది. తమ విద్యార్థుల జాతి, లింగ, టెస్ట్ స్కోర్, గ్రేడింగ్ పాయింట్ల సగటు వివరాలను ఇక నుంచి అక్కడి విద్యా శాఖ ఇవ్వాల్సిందేనని ప్రభుత్వం పేర్కొంది. ఈ మేరకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురువారం ఆదేశాలు జారీ చేశారు. కాలేజీలు మైనారిటీ విద్యార్థులకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాయేమో గమనించేందుకు ఈ నిర్ణయం తీసుకొన్నారు. కాలేజీల్లో అడ్మిషన్ల సమయంలో జాతిని పరిగణనలోకి తీసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ 2023లో అక్కడి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును విద్యాసంస్థలు బైపాస్ చేస్తున్నాయనే ఆరోపణలున్నాయి. ఆ తీర్పును అమలు చేయాలంటూ ఎప్పటి నుంచో చేస్తున్న అమెరికాలోని సంప్రదాయవాదుల డిమాండ్‌కు అనుకూలంగా ఈ నిర్ణయం తీసుకొన్నారు. విద్యాసంస్థల్లో వామపక్ష భావజాల నియంత్రణకు తీసుకొంటున్న చర్యల్లో దీనిని భాగంగా చూస్తున్నారు.

జాతి ఆధారంగా అడ్మిషన్లు ఇచ్చే చాలా విశ్వవిద్యాలయాలపై ఇది ప్రతికూల ప్రభావం చూపిస్తుందని అక్కడి న్యాయనిపుణులు చెబుతున్నారు. దీనిపై యేల్ లా స్కూల్ ప్రొఫెసర్ జస్టిస్ డ్రైవర్ మాట్లాడుతూ ట్రంప్ కార్యవర్గం విద్యావ్యవస్థపై చేస్తున్న దాడిలో ఇది మరో వినాశకర పరిణామం అని అభివర్ణించారు. అమెరికా విద్యా సంస్థల్లో బ్లాక్, బ్రౌన్ వర్ణ విద్యార్థులు చేరకుండా అణచివేసేందుకు తీసుకొంటున్న చర్యగా పేర్కొన్నారు. ఆ విద్యార్థులను చేర్చుకోకుండా యూనివర్సిటీలను బెదరించడానికి దీనిని ట్రంప్ కార్యవర్గం వాడుకొంటుందన్నారు. ఇప్పటికే అమెరికా కాలేజీలు, విశ్వవిద్యాలయాలపై ట్రంప్ తీసుకున్న చర్యలను కోర్టుల్లో సవాల్ చేశారు. హార్వర్డ్ విశ్వవిద్యాలయం కేసులో ఇదే జరిగింది. తాజాగా గురువారం జారీ చేసిన మార్గదర్శకాలతో అక్కడి విద్యా శాఖకు స్కూళ్లు, ఇతర విద్యా సంస్థలపై బలమైన నియంత్రణలను కట్టబెట్టినట్లయింది. ఇప్పటికే ఉన్నతవిద్య కోసం అక్కడి ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో అడ్మిషన్ తీసుకొన్న అంతర్జాతీయ విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. సరికొత్త నిబంధనల కారణంగా వారికి వీసాల జారీలో తీవ్ర జాప్యం చోటుచేసుకొంది. దీంతో ఇప్పటికే విద్యా సంవత్సరం ప్రారంభమైనా తాము తరగతులకు వెళ్లలేకపోతుండటంపై పలువురు విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.

# 80యేళ్ల వృద్ధుడిని వలలో వేసుకున్న సైబర్ చీటర్

## రెండేళ్లపాటు రూ.8.7కోట్లు కొల్లగొట్టిన వైనం



**ముంబయి, ఆగస్టు 8:** ఆన్‌లైన్‌లో అపరిచితుల పట్ల ఎంత జాగ్రత్తగా ఉండాలో చాటిచెప్పే దారుణ ఘటన ముంబయిలో వెలుగుచూసింది. ఫేస్‌బుక్‌లో పరిచయమైన మహిళల ప్రేమ, సానుభూతి వలలో చిక్కుకున్న 80 ఏళ్ల వృద్ధుడు ఏకంగా రూ.8.7 కోట్ల వరకు పోగొట్టుకున్నారు. దాదాపు రెండేళ్ల పాటు 734 ఆన్‌లైన్ లావాదేవీల ద్వారా ఈ భారీ మోసం జరిగింది. చివరికి ఈ షాక్‌తో బాధితుడు ఆసుపత్రి పాలవ్వగా, ఆయనకు డిమెన్షియా ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. 2023 ఏప్రిల్‌లో బాధితుడైన వృద్ధుడు ఫేస్‌బుక్‌లో షార్వి అనే మహిళకు ఫ్రెండ్ రిక్వెస్ట్ పంపారు. అయితే ఆమె యాక్సెప్ట్ చేయలేదు. కొద్దిరోజుల తర్వాత ఆమె నుంచే రిక్వెస్ట్ రావడంతో ఆయన ఇంకేమీ ఆలోచించకుండా యాక్సెప్ట్ చేశారు. అక్కడి నుంచి వాట్సాప్‌లో వారి సంభాషణలు మొదలయ్యాయి. తాను భర్త నుంచి విడిపోయానని, పిల్లల ఆరోగ్యం బాగోలేదని నమ్మబలికిన షార్వి, నెమ్మదిగా డబ్బు అడగడం ప్రారంభించింది. ఆమె మాటలు నమ్మిన వృద్ధుడు డబ్బు పంపడం మొదలుపెట్టారు. కొద్ది రోజులకే, షార్వి స్నేహితురాలినంటూ కవిత అనే మరో మహిళ రంగంలోకి దిగింది. అసభ్యకర సందేశాలు పంపుతూ ఆమె కూడా డబ్బు డిమాండ్ చేసింది. ఆ తర్వాత, షార్వి సోదరినంటూ దైనాజ్ అనే మహిళ పరిచయమైంది. షార్వి చనిపోయిందని, ఆసుపత్రి బిల్లులు కట్టాలని కోరింది. పాత వాట్సాప్ చాట్‌లను చూపించి బెదిరించి డబ్బు గుంజింది. డబ్బు తిరిగి ఇవ్వాలని అడిగితే ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించింది. చివరగా, దైనాజ్ స్నేహితురాలి నంటూ జాస్మిన్ కూడా సహాయం పేరుతో డబ్బు వసూలు చేసింది. ఇలా 2023 ఏప్రిల్ నుంచి 2025 జనవరి మధ్య కాలంలో బాధితుడు మొత్తం 734 లావాదేవీల ద్వారా రూ. 8.7 కోట్లు బదిలీ చేశారు. తన ఆస్తంతా అయిపోవడంతో కోడలి దగ్గర రూ.2లక్షలు అప్పు చేశారు. అయినా వేధింపులు ఆగకపోవడంతో తన కొడుకును రూ. 5లక్షలు అడిగారు. దాంతో ఆయనకు అనుమానం వచ్చింది. తండ్రిని నిలదీయగా అసలు విషయం బయటపడింది. తాను మోసపోయానని గ్రహించిన వృద్ధుడు తీవ్ర షాక్‌కు గురై ఆసుపత్రిలో చేరగా, వైద్యులు ఆయనకు డిమెన్షియా ఉన్నట్లు నిర్ధారించారు. ఈ ఘటనపై గత నెల 22న సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు అందింది. పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ నలుగురు మహిళల పాత్రల వెనుక ఉన్నది ఒక్కరే అయి ఉండవచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# సంక్షిప్తంగా..

## ప్రధాన తంత్రికే నేలమాళిగ తెరిచే నిర్ణయం..

**తిరువనంతపురం,ఆగస్టు 8:** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన కేరళలోని శ్రీపద్మనాభస్వామి ఆలయంలో అత్యంత రహస్యమైన 'నేల మాళిగ' తెరిచే అంశం మరోసారి తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దాదాపు ఐదేళ్ల విరామం తర్వాత తెరపైకి వచ్చిన ఈ వివాదంపై తుది నిర్ణయం తీసుకునే కీలక బాధ్యతను ఆలయ తంత్రికే (ప్రధాన పూజారి)అప్పగించారు. దీంతో ఈ మిస్టరీ వీడుతుందా లేదా అనే ఉత్కంఠ మళ్లీ మొదలైంది. తిరువనంతపురంలో ఆలయపాలక మండలి, సలహా మండలి సంయుక్త సమావేశం జరిగింది. ఈసమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధినెలమాళిగ అంశాన్ని ప్రస్తావించారు. 2020లోసుప్రీంకోర్టు దీనిపై నిర్ణయం తీసుకునే అధికారాన్ని కమిటీలవిచక్షణకే వదిలేసినా, ఇప్పటివరకు ఎలాంటి ముందడుగుపడలేదని ఆయన గుర్తుచేశారు. అయితే, ఈ కీలక సమావేశానికి ఆలయతంత్రి గైర్హాజరయ్యారు. ఈ నేపథ్యంలో, కమిటీలు ఈ సున్నితమైన విషయంపై తుది నిర్ణయాన్ని తంత్రికే వదిలేశాయి.

## చేయని నేరానికి 20 యేళ్లు జైల్లో..



**మెల్‌బోర్న్, ఆగస్టు 8:** కడుపున పుట్టిన నలుగురు పిల్లలను కడతేర్చిందన్న నేరారోపణలపై 20 యేళ్లుగా జైలు జీవితం గడిపిన ఓ మహిళకు 2 మిలియన్ ఆస్ట్రేలియన్ డాలర్లు (రూ. 11 కోట్లు) పరిహారంగా ఇచ్చేందుకు ఆస్ట్రేలియా ప్రభుత్వం ముందుకొచ్చింది. ఈ కేసులో ఆమె నిర్దోషి అని తేలడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. న్యూసౌత్ వేల్స్‌కు చెందిన కాథ్లీన్ ఫోల్బిగ్ (58)కు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. 1989-99 మధ్య కాలంలో ఆ నలుగురూ ఆకస్మికంగా మృతి చెందారు. కన్నతల్లే వారిని హత్య చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం, పిల్లల పెంపకం, కష్టాలపై కాథ్లీన్ ఫోల్బిగ్ తన డైరీలో రాసుకున్న రాతలు, ఇతరత్రా సాక్ష్యాల ఆధారంగా 2003లో ఆమెకు 30 యేళ్ల జైలు శిక్ష విధించింది. తాను ఏ తప్పు చేయలేదని ఆమె న్యాయపోరాటం చేశారు. ఆమె పిల్లలు నలుగురూ సహజ కారణాలతోనే మరణించి ఉంటారని శాస్త్రీయ ఆధారాలు తేల్చాయి.

## కొత్త ఆదాయపు పన్ను బిల్లుపై విపక్షాల అభ్యంతరం




**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** ఆరు దశాబ్దాలుగా అమలులో ఉన్న ఆదాయపు పన్ను చట్టం 1961 స్థానంలో కొత్త చట్టం తీసుకొచ్చేందుకు కేంద్రం సిద్ధమైన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే ఆదాయపు పన్ను నూతన బిల్లు 2025ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టింది. అయితే ఈ బిల్లును తాజాగా కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకున్నట్లు తెలుస్తోంది. దీన్ని అప్‌డేట్ చేసి మళ్లీ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని నిర్ణయించినట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ కథనాలు వెల్లడించాయి. ఈ నూతన ఆదాయపు పన్ను బిల్లును ఈ యేడాది ఫిబ్రవరి 13న కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. దీనిపై విపక్షాలు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో ఈ బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపించారు. ఈ కమిటీ దీన్ని అధ్యయనం చేసి జులై 21న తమ నివేదికను పార్లమెంట్‌కు సమర్పించింది.

# వెనిజులా అధ్యక్షుడిని పట్టిస్తే రూ.430కోట్లు రివార్డు!




**వాషింగ్టన్, ఆగస్టు 8:** అమెరికాలో డ్రగ్స్ వ్యాప్తిని, హింసను ప్రేరేపించేందుకు ప్రయత్నిస్తున్నారంటూ వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోపై అగ్రరాజ్యం మండిపడుతోంది. ఈ ఆరోపణలతో మదురోను అరెస్టు చేయాలని శతవిధాలా ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలోనే మదురో అరెస్టుకు సహకరిస్తే ఏకంగా 50 మిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో దాదాపు 430 కోట్లు ముట్టజెబుతామంటూ సంచలన ప్రకటన చేసింది. డొనాల్డ్ ట్రంప్ ఫస్ట్ టర్మ్ లో ఈ నజరానా 15 మిలియన్ డాలర్లు ఉండగా జో బైడెన్ ప్రెసిడెంట్ అయ్యాక ఈ రివార్డును 25 మిలియన్ డాలర్లకు పెంచారు. తాజాగా ఈ మొత్తాన్ని 50 మిలియన్ డాలర్లకు పెంచుతున్నట్లు అమెరికా అటార్నీ జనరల్ పామ్ బాండీ ఎక్స్‌లో ఓ వీడియో పోస్టు చేశారు. 'అమెరికాలో డ్రగ్స్ వ్యాప్తికి, హింసను ప్రేరేపించేందుకు నికోలస్ మదురో ట్రెన్ డె అరాగువా, సినలో, కార్టల్ ఆఫ్ ది సన్స్ వంటి వాటిని వినియోగిస్తున్నారు' అని పామ్ బాండీ ఆరోపించారు. ఇప్పటివరకు నికోలస్ మదురోకు సంబంధించిన 7 టన్నుల కొకైన్ తో పాటు ఆయన సన్నిహితులకు సంబంధించిన 23 టన్నుల కొకైన్‌ను డ్రగ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అడ్మినిస్ట్రేషన్ సీజ్ చేసిందని బాండీ వెల్లడించారు. వెనెజువెలా, మెక్సికోలలోని డ్రగ్ మాఫియాకు ఇదే ప్రధాన ఆదాయ వనరుగా మారిందన్నారు. ఫెంటెనిల్ స్మగ్లింగ్‌తో కూడా మదురోకు సంబంధాలున్నాయని బాండీ పేర్కొన్నారు. ఇప్పటికే 2020 మార్చిలో ఆయనపై దక్షిణ న్యూయార్క్ డిస్ట్రిక్ట్‌లో కేసులు నమోదైనట్లు చెప్పారు. కాగా, మదురోకు సంబంధించిన ప్రైవేట్ జెట్‌లు, తొమ్మిది వాహనాలు సహా 700మిలియన్ డాలర్ల విలువైన ఆస్తులను అమెరికాలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ సీజ్ చేసింది.

# కాంగ్రెస్‌వన్నీ ఓటు బ్యాంకు రాజకీయాలే: అమిత్‌షా

**సీతామర్హి (బీహార్), ఆగస్టు 8 :** బీహార్‌లో ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్)ను వ్యతిరేకించడాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్ షా తీవ్రంగా తప్పుబట్టారు. కొన్ని పార్టీలు దేశప్రయోజనాల్ని పక్కన పెట్టి, ఓటు బ్యాంకు పాలిటిక్స్‌కు ప్రాధాన్యత ఇవ్వడం వల్లే ఇదంతా జరుగుతోందని ఆయన విమర్శించారు. శుక్రవారం అమిత్ షా బీహార్‌లో పర్యటించారు. సీతామర్హిలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతూ బీహార్‌లో ప్రతిపక్ష పార్టీలైన ఆర్జేడీ, కాంగ్రెస్‌లపై విరుచుకుపడ్డారు. చొరబాటుదారులు వారి ఓటు బ్యాంకు అని అందుకే ప్రతిపక్షపార్టీలు సర్‌ని వ్యతిరేకిస్తున్నాయని అమిత్ షా ఆరోపించారు. ఈ ఎస్ఐఆర్ అనే ప్రక్రియ దేశంలో మొదటి సారి జరగడం లేదని, ఈ విధానాన్ని మాజీ ప్రధాన మంత్రి



జవహర్‌లాల్ నెహ్రూ ప్రారంభించారని కేంద్ర మంత్రి చెప్పారు. బీహార్‌లో త్వరలో ఎన్నికలు జరగబోతున్నాయి. నేను ఇక్కడికి వచ్చేముందు నన్ను విలేకర్లు సర్ గురించి ప్రశ్నల మీద ప్రశ్నలు సంధించారు. అయితే, దీని గురించి నేను ప్రజలను అడగాలనుకుంటున్నాను. మనం ఓటర్ల జాబితా నుండి వలసదారులను తొలగించకూడదా అన్నారు. లాలూ ప్రసాద్ యాదవ్ ఎవరిని రక్షించాలనుకుంటున్నారు బయటి నుండి వచ్చి బీహార్ ప్రజల ఉద్యోగాలు లాక్కునే బంగ్లాదేశీయులను మీరు రక్షించాలనుకుంటున్నారా, అంటూ అమిత్ షా ఆర్జేడీ టార్గెట్‌గా ప్రశ్నలు సంధించారు. అటు, కాంగ్రెస్ పైనా అమిత్ షా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

# తమిళనాడుకు సొంత విద్యావిధానం

## ఆవిష్కరించిన సిఎం స్టాలిన్!



**చెన్నై, ఆగస్టు 8:** కేంద్ర ప్రభుత్వం, తమిళనాడు మధ్య హిందీ వివాదం కొనసాగుతున్న వేళ ఓ కీలక పరిణామం చోటుచేసుకుంది. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ శుక్రవారం తమ ప్రజల కోసం సొంతంగా రాష్ట్ర విద్యా విధానాన్ని ఆవిష్కరించారు. కేంద్రం తీసుకొచ్చిన జాతీయ విద్యావిధానానికి కౌంటర్‌గా ఆయన ఈ నూతన విద్యావిధానాన్ని ప్రవేశపెట్టబోతున్నారు. చెన్నైలోని అన్నా సెంటినరీ లైబ్రరీ ఆడిటోరియంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో స్టాలిన్ ఈ రాష్ట్ర విద్యావిధానాన్ని ఆవిష్కరించారు. కేంద్రం చెబుతోన్న త్రిభాషా సూత్రాన్ని తోసిపుచ్చుతూ ద్విభాషా అజెండాతో దీన్ని రూపొందించారు. ఈ ముసాయిదా పాలసీని రూపొందించేందుకు 2022లో విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ మురుగేశన్ నేతృత్వంలో 14 మంది సభ్యుల కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ గతేడాది తమ ప్రతిపాదనలను సిఎంకు అందించింది. దాన్ని పరిశీలించిన స్టాలిన్ సర్కార్ తాజాగా నూతన విద్యావిధానాన్ని ఆవిష్కరించింది. మాతృభాషతో పాటు ఆంగ్లం, కృత్రిమ మేధ, సైన్స్ రంగాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చేలా ఈ స్టేట్ ఎడ్యుకేషన్ పాలసీని రూపొందించారు. అంతేకాదు నీట్ లాంటి ప్రవేశ పరీక్షలను తమిళనాడు ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే కొత్త విద్యా విధానంలో ప్రవేశపరీక్షకు బదులుగా మార్కుల ఆధారంగా ప్రవేశాలు ఇవ్వాలని నిర్ణయించారు. 11, 12 తరగతుల మార్కుల ఆధారంగా ఆర్ట్స్, సైన్స్ వంటి కోర్సుల్లో యూజీ ప్రవేశాలు కల్పించేలా కొత్త పాలసీలో ప్రతిపాదనలు చేశారు. త్రిభాషా సూత్రాన్ని తప్పనిసరి చేసే జాతీయ విద్యావిధానం అమలు విషయంలో కొంతకాలంగా కేంద్రం, తమిళనాడుల మధ్య వివాదం కొనసాగుతోంది. హిందీ భాషను తమపై బలవంతంగా రుద్దాలని కేంద్రం ప్రయత్నిస్తోందని స్టాలిన్ సర్కారు ఆరోపిస్తోంది. జాతీయ విద్యావిధానాన్ని అమలుచేయడం లేదన్న కారణంతో సమగ్ర శిక్ష పథకం కింద రాష్ట్రానికి అందాల్సిన రూ.2,152 కోట్ల నిధులను కేంద్రం మంజూరుచేయడం లేదని ఆరోపణలు చేసింది.

# ట్రంప్‌ను ఎలా డీల్‌చేయాలో మోడీకి సలహా ఇస్తా: నెతన్యాహు



**జెరూసలెం,ఆగస్టు 8:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ఎలా వ్యవహరించాలనే అంశంపై భారత ప్రధాని నరేంద్ర మోదీకి కొన్ని సూచనలు ఇవ్వగలనని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ, అధ్యక్షుడు ట్రంప్ ఇద్దరూ తనకు అత్యంత సన్నిహితులని పేర్కొంటూ, ఈ విషయంలో తాను సహాయపడగలనని ఆయన సూచనప్రాయంగా తెలిపారు. ఇజ్రాయెల్‌లో పర్యటిస్తున్న భారతజర్నలిస్టుల బృందంతో మాట్లాడుతూ నెతన్యాహు ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ, అధ్యక్షుడు ట్రంప్ ఇద్దరూ నాకు మంచి స్నేహితులు. ట్రంప్‌తో డీల్ చేసే విషయంలో మోదీకి కొన్ని సలహాలు ఇవ్వాలనుకుంటున్నాను. అయితే, ఆ విషయాలను నేను బహిరంగంగా కాకుండా పర్సనల్ గా చెబుతాను అని స్పష్టం చేశారు. త్వరలోనే తాను భారత్‌లో పర్యటించాలని ఆశిస్తున్నట్లు కూడా నెతన్యాహు తన మనసులోని మాటను బయట పెట్టారు.

# 30 ఏళ్ల తర్వాత ఆ కుర్చీపై కొత్త వ్యక్తి...!!???

## - వేణును వరించిన ఎండగండి బ్యాంకు కుర్చీ
## - త్వరలో కొలువు దీరనున్న కూటమి పాలకవర్గం




ఉండి, ఆగస్టు 8, (ప్రభాతవార్త) : ఎండగండి కో-ఆపరేటివ్ రూరల్ బ్యాంక్ పేరు చెప్పగానే అందరికీ గుర్తుకు వచ్చేది పివిఎల్ అనే పేరు. అయితే ఇకపై నుంచి ఆ పరిస్థితి కనిపించదు. 30 ఏళ్ల సుదీర్ఘ పాలన తరువాత ఎండగండి కోఆపరేటివ్ రూరల్ బ్యాంకు కుర్చీ ఆ గ్రామానికి చెందిన మంతెన రవి వర్మ (వేణు)కు వరించింది. పూర్తి వివరాల్లోకెళితే రైతుల సంక్షేమం కోసం 1955వ సంవత్సరంలో ఎండగండిలో కో-ఆపరేటివ్ రూరల్ బ్యాంకు ను ఏర్పాటు చేశారు. ఉండి మండలంలోని ఎండగండి, ఉణుదుర్రు, పాందువ్వ, ఆండి గ్రామాలతోపాటు పాలకోడేరు మండలంలోని ఎన్ కొండేపాడు, మైప, కోరుకొల్లు, తదితర గ్రామాలకు చెందిన రైతులకు ఈ బ్యాంకు సేవలందిస్తోంది. ప్రస్తుతం రెండు వేలకు పైబడి సభ్యులను కలిగి ఉన్న ఈ బ్యాంకు సుమారు 34 కోట్ల రూపాయల డిపాజిట్లను కలిగి ఉంది. ఒక కోటి 50 లక్షలు షేర్ ధనంతో రైతులకు సేవలందిస్తూ జాతీయస్థాయిలో ఉత్తమ బ్యాంకుగా అవార్డులను సైతం గెలుచుకుంది. ఈ బ్యాంకు వ్యవస్థాపక అధ్యక్షులుగా చెరుకువాడ విశ్వనాథరాజు పనిచేశారు. ఆయన తరువాత అప్పటి ఆకివీడు సమితి ప్రెసిడెంట్ పెన్మెత్స అప్పలరాజు సోదరుడు జోగిరాజు పనిచేశారు. మూడవ అధ్యక్షులుగా చెరుకువాడ అప్పలరాజు మూడు ఏళ్ల పాటు పనిచేసిన అనంతరం పెన్మెత్స గోపాలకృష్ణరాజు ఈ బ్యాంక్ అధ్యక్షులుగా పనిచేశారు. 1955 నుంచి 2024వ సంవత్సరం వరకు పెన్మెత్స వెంకట లక్ష్మీ నరసింహ రాజు (పివిఎల్) సుదీర్ఘకాలంగా పనిచేశారు. 2024లో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత అధికార పిఎసి కమిటీలు ఏర్పాటు చేసింది. పివిఎల్ తన 30 ఏళ్ల పాలనాకాలంలో బ్యాంకు ను అన్ని విధాల అభివృద్ధి చేస్తూ రైతులకు విశేష సేవలు అందించారు. ఎక్కడా అవినీతికి తావు లేకుండా రైతుల డిపాజిట్లకు భరోసా కల్పిస్తూ వారికి అవసరమైన రుణాలను అందించారు. అలాగే రైతులకు అవసరమైన ఎరువులు, పురుగుమందులను, సబ్సిడీ ధరలకే అందించారు. బ్యాంకు పరిధిలోని గ్రామాల్లో ప్రజలకు బ్యాంకు అందిస్తున్న సేవలకు నిదర్శనంగా జాతీయస్థాయిలో ఉత్తమ బ్యాంకుగా ఎండగండి కోపరేటివ్ రూరల్ బ్యాంకు ఎంపిక అయింది. ఈ క్రమంలో బ్యాంకు అధ్యక్షులు పివిఎల్ అప్పటి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శరత్ పవర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డును సైతం అందుకున్నారు. 2019 నుంచి 24 వరకు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా డీసీసీబీ అధ్యక్షులుగా పనిచేసిన పివిఎల్ కు ఎండగండి బ్యాంక్ అధ్యక్ష పదవే పునాదిగా చెప్పవచ్చును. కాంగ్రెస్ పాలనలోనూ, తెలుగుదేశం ప్రభుత్వంలోనూ, వైసిపి పాలనలోనూ బ్యాంక్ అధ్యక్ష పదవి ఎన్నికల్లో పివిఎల్ కు పోటీ లేదు. బ్యాంకు అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికవుతూ బ్యాంకు పాలకవర్గ కమిటీలో అందరికీ సముచిత స్థానం కల్పించిన పివిఎల్ ఇకనుంచి బ్యాంకు సేవలకు దూరం కానున్నారు. కూటమి ప్రభుత్వం బ్యాంకు నూతన అధ్యక్షులుగా ఎండగండి కి చెందిన మంతెన రవి వర్మ వేణును నియమించింది. దీంతో ఎండగండి బ్యాంకు పేరు చెప్పగానే వినిపించే పివిఎల్ పేరు కొంత కాలానికి మార్చి పలకాల్సిన ఆ ప్రాంత ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. ఏది ఏమైనా వేణు పివిఎల్ మాదిరిగానే ఆదర్శవంతమైన పాలన అందిస్తారని పలువురు ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# లక్ష గాజుల అలంకరణ తో దర్శనమిచ్చిన మావుళ్ళమ్మ

## - అమ్మవారికి బంగారు పుష్పాలు విరాళం





భీమవరం ఆగష్టు 9 ప్రభాతవార్త : భీమవరం ఇలవేలుపు శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థానం నందు శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందర్భంగా శ్రీ అమ్మవారికి తలపెట్టిన లక్ష గాజులతో అలంకరణకు.. విశేషం గా స్పందించిన భక్తులు వచ్చి సమర్పించిన సుమారు 9 లక్షల పై చిలుకు గాజులలో.. అలంకారం నిర్వహించారు. వేలాది మంది భక్తులు సమర్పించిన గాజులతో అలంకారం చేసారు. అత్యంత విశేషం గా అలంకరణ చేసిన శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ని భక్తుల దర్శనం కోసం దేవాలయం మండపం ప్రత్యేక మడమపం ఏర్పాటుచేశారు. ఆలయ ప్రధాన అర్చకులు మద్దిరాల మల్లికార్జున శర్మ, ఆలయ సహాయ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ ఈ ఏర్పాట్లు పర్యవేక్షించారు. తెలియచేసినారు. కొంతమంది అజ్ఞాత భక్తులు శ్రీ అమ్మవారికి సుమారు 11 లక్షల విలువ చేసే 108 బంగారు పుష్పములును స్థానిక శాసన సభ్యులు పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీ ఛైర్మన్ పులపర్తి రామాంజనేయులు చేతుల మీదగా శ్రీ అమ్మవారికి అందించారు. వీరికి ఆలయ ప్రధాన అర్చకులు మద్దిరాల మల్లికార్జున శర్మ పూజలు ఆశీర్వచనం నిర్వహించినారు. ఆలయ సహాయ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ శేషవస్త్రం ప్రసాదాలు అందించారు. అనంతరం స్వర్ణ పుష్పార్చన కార్యక్రమం నిర్వహించారు. ఆకర్షనీయంగా ఉన్నా అమ్మవారి అలంకరణ చూసితన్మయత్వం చెందామని పలువురు భక్తులు వ్యాఖ్యనించారు. భీమవరం పరిసర ప్రాంతాలకి చెందిన వందలాది మంది సేవకులు గాజులు అలంకరణ కు గత మూడు రోజులుగా విశేషం గా సహకారం అందించారు. దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ భక్తుల సహకారానికి ధన్యవాదాలు తెలిపారు.

# రూ 535 కోట్ల వ్యయంతో 691 కిలోమీటర్ల రోడ్లు

## ఏపీలో కేంద్ర నిర్మించిన రహదారులపై స్పష్టత




**ఏలూరు ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్ర రహదారులు అభివృద్ధి మరియు నిర్వహణ కోసం తీసుకున్న చర్యలేంటి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ లిఖిత పూర్వక సమాధానం. గత మూడేళ్లలో హాకింద ఆంధ్రప్రదేశ్ తో పాటు వివిధ రాష్ట్రాలకు కేటాయించినహారహదారుల ప్రాజెక్టులపై సమాచారం, పురోగతిలో ఉన్న రోడ్ల వివరాలు, వాటి పొడవు, ఖర్చు కోరుతూ ఏలూరు ఎంపీ శ్రీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు లోక్ సభలో కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. సిఆర్ఐఎఫ్ పథకం కింద కేంద్రం విడుదల చేస్తున్న నిధుల వివరాలు. ప్రస్తుత సంవత్సరంతో సహా గత మూడేళ్ళలో రూ: 535 కోట్ల వ్యయంతో ఆంధ్రప్రదేశ్ లో 691హాకిలోమీటర్ల పొడవునా నిర్మించిన 20 రాష్ట్ర రహదారి ప్రాజెక్టులు పూర్తయ్యాయని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. ఏపీలో ప్రస్తుతం రూ: 1,256 కోట్ల వ్యయంతో 534 కిలోమీటర్ల పొడవు గల 55 రాష్ట్ర రహదారి ప్రాజెక్టులు కింద నిర్మాణంలో ఉన్నాయని కేంద్రమంత్రి గడ్కరీ చెప్పారు. అంతేకాకుండా రూ: 1,928 కోట్ల వ్యయంతో 718 కిలోమీటర్ల పొడవైన మరో 57 రాష్ట్ర రహదారి ప్రాజెక్టులను కూడా కేంద్రం ఆమోదించిందని కేంద్ర మంత్రి తెలిపారు. "సిఆర్ఐఎఫ్ చట్టం-2000" నిబంధనలు ప్రకారం కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు తగిన నిధులు కేటాయిస్తుందని కేంద్ర మంత్రి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు

జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: శ్రీ ముత్యాలమ్మ ఆలయంలో ఆలయ నిర్మాణ కర్త బవిరిశెట్టి మురళి కృష్ణ పద్మ కుమారి దంపతుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రావణ శుక్రవారం మూడు వారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ఆలయం ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ ఆదిత్య మిశ్రా బ్రహ్మత్వంలో అమ్మవారి ఉత్సవ విగ్రహానికి లఘున్యాస పూర్వకంగా పంచామృత ఏకవార రుద్రాభిషేకాలు జరిగాయి సాయంత్రం అమ్మవారి మూలవిరాట్ కి 27 నక్షత్ర కుంభ సూర్య చంద్ర నక్షత్ర గజ వృషభ సింహ హారతులు ఇచ్చారు. ఈ హారతులు చూడటం వల్ల ఎవరు నక్షత్ర లాభం వారికి అందుతుందని పురో హితులు తెలిపారు. విజఅమ్మవారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్య లో ఆలయానికి వచ్చి అమ్మవారిని దర్శించుకున్న భక్తులు. నారాయణ చోడవరపు రంగా రమణ తదితరులు అమ్మవారిని దర్శించుకుని అమ్మవారు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



# కిక్కిరిసిన లక్ష్మమ్మ అంకమ్మ దేవాలయం - నేడే అన్నదానం



చాట్రాయి, ఆగస్టు 8, ప్రభాతవార్త : చాట్రాయి మండలం,ఆరుగొలను పేట గ్రామంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మమ్మ అంకమ్మ అమ్మవార్ల ఆలయం శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా భక్తులు కిక్కిరిశారు. ముఖ్యంగా మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు గావించారు. ఆలయ పూజారి ఆదిశేషు అమ్మవార్లకు అభిషేకం,కుంకుమర్చానలు, ప్రత్యేకంగా చేసి అమ్మవార్లను పసుపు అలంకరణ చేయగామహిళలు,భక్తులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున ఆలయానికి పోటెత్తారు. అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకొని అమ్మవారికి వస్త్రాలు పాల పొంగాళ్ళు నైవేద్యాలు సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు . ముస్లిం సోదరులు కూడా ఈ పూజా కార్యక్రమంలో పాల్గొనటం విశేషం. నేడే అన్నదానం లక్ష్మమ్మ అంకమ్మ అమ్మవార్ల ఆలయ పున ప్రతిష్ట ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఉదయం 11 గంటల నుండి అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించన్నట్లు తెలిపారు. అన్నదానానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

# ఆదివాసి దినోత్సవానికి తరలి రండి, మడకం



జీలుగుమిల్లి, ఆగస్టు-08, ప్రభాతవార్త: మండలంలోని పి నారాయణపురం తన వ్యవసాయ క్షేత్రంలో నేడు జరగనున్న అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నట్లు గోండ్వానా దండకారణ్య పార్టీ రాష్ట్ర కార్యదర్శి మడకం వెంకటేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఆదివాసి గిరిజనుడు విధిగా హాజరు కావాలని కోరారు. ఆదివాసీల హక్కులు, సంస్కృతి సంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

# ఐశ్వర్య దుర్గకు ప్రత్యేక పూజలు.



అత్తిలి –ఆగస్టు 9( ప్రభాతవార్త) అత్తిలి శివారు రామన్నపేటలో గల ఐశ్వర్య దుర్గ అమ్మవారికి శ్రావణ శుక్రవారం సందర్భంగా ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు చేబోలు రామలింగేశ్వర శర్మ ఆధ్వర్యంలో పూజాధికలు నిర్వహించి అమ్మవారిని విశేషంగా అలంకరించారు. అనంతరం అమ్మవారికి వివిధ హరతులు ఇచ్చారు. అధిక సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రతిభకు అవార్డులు



జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: ఇండియన్ టాలెంట్ ఒలింపియాడ్ 2024 – 25 లో స్థానిక ప్రతిభ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు అత్యధిక ప్రతిభ కనబరచి స్టేట్ టాపర్స్ గా నిలిచారు. ప్రతిభకు గోల్డెన్ స్కూల్ అవార్డు మరియు బెస్ట్ కోఆర్డినేటర్ అవార్డులు లభించాయి. ఎన్ హేమంత్ మ్యాథ్స్ ఒలింపియాడ్ లో స్టేట్ థర్డ్ టాపర్ అవార్డు సాధించి మెడల్ మరియు రూ. 1200 లు నగదు అవార్డును దక్కించుకున్నారు. కె.ఫణీష్ సోమిరెడ్డి సైన్స్ ఒలంపియాడ్ లో స్టేట్ ఫిఫ్త్ సాధించి మెడల్ రూ. 1000 నగదు అవార్డును సాధించుకున్నారు. మ్యాక్స్ ఒలింపియాడ్ లో ఎక్సలెన్స్ మెడల్స్ ను శివ నాగ, డింపుల్, వర్షిత రావు గెలుచుకున్నారు. ఇంగ్లీషు ఒలింపియాడ్ లో ఎక్సలెన్స్ మెడల్ ను ప్రజ్ఞత సరోజ్ గెలుచుకుంది. ఇంతటి ఘనవిజయాన్ని చేజిక్కించుకున్న ప్రతిభ ఇంగ్లీష్ మీడియం స్కూలుకు నేషనల్ లెవెల్ లో గోల్డెన్ స్కూల్ అవార్డును ఇండియన్ టాలెంట్ ఒలింపియాడ్ వారు బహూకరించారు. అదేవిధంగా బెస్ట్ కోఆర్డినేటర్ అవార్డు సైన్స్ టీచర్ చిరంజీవి మరియు మ్యాథ్స్ టీచర్ చిన్న బాబుకు ఇన్స్పైరింగ్ టీచర్స్ అవార్డ్స్ కూడా ప్రధానం చేశారు. ఈ సందర్భంగా గురువారం జరిగిన అభినందన సభలో విద్యార్థులను, ఉపాధ్యాయులను యాజమాన్యం వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు సత్యనారాయణ రెడ్డి, సుభాష్ రెడ్డి, సిందుషా రెడ్డి, ప్రిన్సిపాల్ కాసర సరోజా రెడ్డి, ఉపాధ్యాయులు బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# బిసిలకు ఇచ్చిన హామీలు తుంగలో తొక్కారు

## కూటమి ప్రభుత్వం పై వైసీపీ బిసి నేతల ధ్వజం



జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త : కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో బిసి లకు ఇచ్చిన హామీల్లో పది శాతం కూడా అమలు చెయ్యలేదని వైసీపీ బీసీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పత్రికావిలేకరుల సమావేశంలో విమర్శించారు. గత ప్రభుత్వం లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పథకాలలో పది శాతం ఈ ప్రభుత్వం ఇవ్వలేదని ఆరోపించారు. రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం అరాచకాలు సృష్టిస్తున్నదని ధ్వజమెత్తారు. స్థానిక బిసి నాయకుడు మున్సిపల్ కౌన్సిలర్ పి పి ఎన్ చంద్రరావు ఇంటి వద్ద జరిగిన సమావేశంలో మున్సిపల్ ఛైర్పర్సన్ బత్తిన లక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కూటమి ఇచ్చిన హామీలు అమలు చెయ్యడం లో కూటమి పాలకులు పూర్తి విఫలం చెందారని దుయ్య బట్టారు. జగన్ ఇచ్చిన పథకాల్లో కనీసం 10 శాతం కూడా ఇవ్వలేదన్నారు. కూటమి ప్రభుత్వం లో బీసీ లకు తీరని అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకుడు బత్తిన చిన్న, కౌన్సిలర్లు పి పి ఎన్ చంద్రరావు, ఎల్ వీ ఆర్, చిటికిన అచ్యుత రామయ్య, మల్లి బాబు,శ్రీధర్, చిప్పాడ వెంకన్న,నెట్రూ గణేష్ ,పెసర గంటి త్రిమూర్తులు, అమీర్ పెప్సీ,శ్రీను తదితర నాయకులు పాల్గొన్నారు.

# ధనహారం అలంకరణ

## శ్రీ మహాలక్ష్మి అమ్మవారు దర్శనం



పెనుమంట్ర-ప్రభాతవార్త : మండలంలోని మార్టేరు శివరాపేట శ్రీ లక్ష్మీ గణపతి భద్రాద్రి రామచంద్ర స్వామి వారి ఆలయంలో వేంచేసి ఉన్న శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి మూడో శ్రావణ శుక్రవారం మరియు వరలక్ష్మి వ్రతం సందర్భంగా మహాలక్ష్మి అమ్మవారు ధనహారం అలంకరణ లో దర్శనం ఇచ్చారు. అమ్మవారిని పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకున్నారు. అమ్మవారు దర్శనానంతరం భక్తులు అమ్మవారి తీర్థప్రసాదము స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# వైసిపి పార్టీ కాళీపట్నం పడమర గ్రామం అధ్యక్షులుగా

## కౌరు ఏడుకొండలు ఎన్నిక



మొగల్తూరు ఆగస్టు 8(ప్రభాతవార్త) ఇటీవల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, శుక్రవారం మాజీ శాసనసభ్యులు మరియు వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాదరాజు , న్యాయకత్వంలో కాళీపట్నం పడమర గ్రామంలో కార్యకర్తల సమావేశమై ఏకగ్రీవంగా కాళీపట్నం పడమర అధ్యక్షునిగా కౌరు ఏడుకొండలను నియమించడం జరిగింది అనంతరం, ఆయన మాట్లాడుతూ పార్టీ నాపై పెట్టిన బాధ్యతను, పార్టీ బలోపేతానికి . మా వైయస్సార్సీపి కుటుంబ సభ్యులను. గ్రామంలోని వైఎస్ఆర్సిపి కార్యకర్త లు ప్రజాప్రతినిధు లతో కలిసి గ్రామంలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి విజయం సాధించడానికి, శక్తి వంచన లేకుండా పనిచేస్తానని, పార్టీ అధ్యక్ష పదవి కేటాయించిన, వైయస్సార్సీపి కార్యకర్తలకు అభిమానులకు ప్రజాప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు

# జంగారెడ్డిగూడెం సొసైటీ అధ్యక్షుడిగా మానికల నాగేశ్వరరావు



జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త : పట్టణ సీనియర్ రైతు నాయకులు, మాజీ పట్టణ రైతు అధ్యక్షులు మానికల నాగేశ్వరావు సొసైటీ అధ్యక్షుడిగా నియమితులయ్యారు. పట్టణ అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్ సాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. మానికల నాగేశ్వరావు మాట్లాడుతూ సొసైటీ అధ్యక్షుడిగా నియమించినందుకు చాలా ఆనందదాయకమని, ముఖ్యమంత్రి చంద్రబాబుకి, శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ కి,ఎం.పీ పుట్టా మహేష్ కుమార్ కి,ధన్యవాదాలు తెలుపుతూ పార్టీకి, రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ తన కర్తవ్యాన్ని నిర్వర్తిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్, కౌన్సిలర్ నంబూరి రామచంద్రరాజు,రాష్ట్ర బి.సి కార్పొరేషన్ డైరెక్టర్ చిట్టిబోయిన రామలింగేశ్వర్రావు,రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి దాసరి శ్యాం చంద్ర శేషు,బొబ్బర రాజ్ పాల్,అల్లూరి రామకృష్ణ,సాయిల సత్యనారాయణ, రాజాన సత్యనారాయణ, మహంకాళి రాంబాబు, బూరుగుపల్లి సూరిబాబు,కరణం రాంబాబు, మానికల సూరిబాబు,గెడా సుబ్రహ్మణ్యం,తాళ్ళూరి వెంకటేష్, నాయుడు శ్రీను,ఎన్ని రాంబాబు,తోట సతీష్, మహేష్ పాల్గొన్నారు..

# మా సమస్య తీర్చండి అంటూ ఎమ్మెల్యే రోషన్ కుమార్ కు అర్జీ



జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: కామవరపుకోట పంచాయతీ వీర భద్ర కాలనిలో గత కొద్దీ సంవత్సరాలుగా ఇళ్ల లోకి వస్తున్న వర్షపు నీరు మళ్లించుటకు మరియు డ్రైనేజీ నిర్మాణం కొరకు వీరబాద్ర కాలనీ వాసులు శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ ని కలసి అర్జీ సమర్పించారు. వారితో గ్రామ పార్టీ నాయకులు వజీర్ ఖాన్ పాల్గొన్నారు. ఈ సమస్యపై స్పందించిన శాసన సభ్యులు ఈ సమస్య పరిష్కారానికి చొరవ చూపిస్తాను అని హామీ ఇచ్చారు. శాసన సభ్యులు ఇచ్చిన హామీ పై వీరబాద్ర కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.

# 9 నుంచి దేశభక్తిని ప్రేరేపించేలా జిల్లాస్థాయిలో పోటీలు



భీమవరం ఆగష్టు 9 ప్రభాతవార్త :: 74వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఈనెల 9 నుంచి 13వ తేదీ వరకు దేశభక్తిని ప్రేరేపించేలా జిల్లాస్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నామని శ్రీవిజ్ఞానవేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి తెలిపారు. శుక్రవారం భీమవరం వెంకట్రామ థియేటర్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన సమావేశంలో మాట్లాడారు. దేశభక్తిని అన్ని వర్గాల్లో ప్రేరేపించేలా జిల్లాస్థాయిలో మహిళ సంఘాలు, విద్యార్థులకు, మెప్మా మహిళలకు వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖన పోటీలను నిర్వహిస్తామని తెలిపారు. 11,12,13 తేదీల్లో పాఠశాల, కళాశాల విద్యార్థులకు పోటీలు జరుగుతాయని, గెలుపొందిన వారికి 17న జరిగే ముగింపు వేడుకల్లో బహుమతులను అందజేస్తామని తెలిపారు. మరెన్ని వివరాలకు 99123 22269 కు సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో అరసవల్లి సుబ్రమణ్యం, భట్టిప్రోలు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఇన్చార్జి మేనేజర్ గా మురళి



నరసాపురం ప్రభాతవార్త : గతంలో నరసాపురం మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్గా పనిచేసిన గుణ్ణం మురళీధర్ ఏపీ కమిషనర్ మరియు డైరెక్టర్ నుండి నరసాపురం కార్యాలయానికి బదిలీ అయ్యారని సమాచారం. రెవెన్యూ ఆఫీసర్ గా మరియు ఇన్చార్జి మున్సిపల్ మేనేజర్ గా ఆయన బాధ్యతలు స్వీకరించనున్నారు.

వార్త
విలేకరులు కావలెను
వార్త తెలుగుదిన పత్రిక నందు పని చేయుటకు ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి వివిధ మండల కేంద్రాలలో పని చేయుటకు విలేకరులు కావలెను.
ఏలూరు జిల్లా...
ఏలూరు, ద్వారకాతిరుమల, కామవరపుకోట, టి.నర్సాపురం, దెందులూరు, పెదవేగి, పోలవరం,కొయ్యలగూడెం
పశ్చిమ గోదావరి జిల్లా...
ఆకివీడు, గణపవరం, నిడమర్రు, ఆచంట, పాలకొల్లు, వీరవాసరం, యలమంచిలి, పెనుగొండ
ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింది ఫోన్ నెంబర్ కు సంప్రదించవలెను.
ఫోన్ : 9704502377

# శ్రావణ శుక్రవారం తో

## భక్తులతో పోటెత్తిన అమ్మ వార్ల ఆలయాలు





ఆగిరిపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త: శ్రావణమాసం శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన ఆగిరిపల్లి లోని శ్రీ శ్రీ దగ్గర బాలారావమ్మ తల్లి ఆలయం, తోటపల్లి, కనసానపల్లిలోని అమ్మవార్ల ఆలయాలు, ఆగిరిపల్లి మెట్ల కోనేరు సమీపంలో వేంచేసియున్న కనకదుర్గమ్మ ఆలయం మహిళా భక్తులతో పోటెత్తాయి. అమ్మ వార్ల కు కుంకుమ పూజలు నిర్వహించారు. వరలక్ష్మీ వ్రతం వేడుకలను మహిళలు సాంప్రదాయ రీతిలో వారి వారి గృహములలో ఘనంగా జరుపుకున్నారు. దుర్గిరాల బాలారావమ్మకు భక్తులు పాలాపొంగళ్ళు సమర్పించారు.ఆలయాల్లోని అమ్మ వార్లు వరలక్ష్మీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. శుక్రవారం తెల్లవారుజామునుండి మహిళలు ఆలయాలకు చేరుకొని వరలక్ష్మీ వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకొని, పాల పొంగళ్ళు సమర్పించడంతోపాటు, పూజలు చేసి అమ్మ వార్ల కు మొక్కులు చెల్లించుకున్నారు. ఆగిరిపల్లి వారాహి పుష్కరిణి సమీపములోని కనకదుర్గమ్మ ఆలయములో మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. రాత్రికి దుర్గిరాల బాలారావమ్మతల్లి అమ్మవారిని డప్పు వాయిద్యాలతో, రంగురంగుల విద్యుత్ దీపాలంకరణలతో, మేళ తాళాలతో గ్రామోత్సవం నిర్వహించారు.

## దసరా ఉత్సవాల పై సమీక్షా సమావేశం నిర్వహించిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి



నూజివీడు ఆగస్టు 8 ప్రభాతవార్త : నూజివీడు పట్టణంలో జరిగే దసరా ఉత్సవాల పై పట్టణ కిరాణా మర్చంట్ అసోసియేషన్ హాల్ నందు అధికారులు, నాయకులు, కమిటీ సభ్యులతో,రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు సమీక్షించారు.మంత్రివర్యులు మాట్లాడుతూ ప్రతీ ఏడాది వలె ఈ సంవత్సరం ఘనంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు.మైసూర్ ఉత్సవాలు తలపించేలా నూజివీడు ఉత్సవాలు నిర్వహించాలని మంత్రి నాయకులకు, అధికారులకు సూచించారు.దసరా ఉత్సవాల్లో ఎటువంటి ఆటంకాలు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా,పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్,వైద్య,తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి దసరా ఉత్సవాలు,ఘనంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. ఉత్సవాల్లో పాల్గొనే భక్తులకు, త్రాగునీరు,అందుబాటులో ఉంచాలని, మెడికల్ క్యాంపు నిర్వహించాలని.నాయకులు, ప్రభుత్వ యంత్రాంగం, కమిటీ సభ్యులు అంతా కలిసి సమన్వయంతో పనిచేసి దసరా పండుగను విజయవంతం చేయాలని మంత్రి అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పి, సత్యనారాయణ, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ఆర్, మురళీ కృష్ణ కుమార్, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎమ్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## పీఎం లంకలో దేశం తొలి అడుగు



నరసాపురం ప్రభాతవార్త :నరసాపురం మండలం పిఎం.లంక గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు డోర్ టు డోర్ క్యాంపెయినింగ్ నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు నిర్వహించారు ఈ కార్యక్రమానికి నరసాపురం మండల అధ్యక్షులు వాకాడ ఉమ మహేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన ప్రజోపయోగ పథకాల గురించి వివరించారు. పేదలకు సంక్షేమం, మహిళలకు ఆర్థిక స్థిరత్వం, యువతకు అవకాశాలు కల్పించే విధంగా చంద్రబాబు చేపట్టిన పథకాలు రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాది అని పేర్కొన్నారు. అలాగే, యువతకు విద్య మరియు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి నారా లోకేష్ గారు చేస్తున్న కృషి, ఐటీ రంగం, నూతన పరిశ్రమలు, స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాల ద్వారా నూతన అవకాశాలను కలిగిస్తున్న విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకార సహకార సంఘాల సమాఖ్య చైర్మన్ కొల్లు పెద్దిరాజు,పిరియా హాస్పిటల్ డైరెక్టర్ శంకరపు వెంకటేశ్వర్లు, చిన్న వెంకటేశ్వర్లు, తిరుమణి కృష్ణంరాజు, శంకరపు వరకుమార్, తిరుమాని అర్జున్, పొన్నమండ బాలకృష్ణ తిరుమాని ప్రసాద్, తిరుమాని రాజగోపాల స్వామి, తిరుమాని మురళి తిరుమాని హేమంత్, నాగిడి రాంబాబు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు


## అప్పిచెర్వు పాఠశాలకు బహుకరణ



పోదూరు, ప్రభాత వార్త: మండలంలోని అప్పిచెర్వు ప్రాథమిక పాఠశాలకు గురువారం సుమారు రూ. 10,000 విలువైన టీక్ వుడ్ బెంచ్ మరియు కుర్చీలను బహూకరించారు. తన చదువు చెప్పిన పాఠశాలకు కొంచెం మంచిచేయాలని ప్రతి ఒక్కరి హృదయంలో ఆలోచన కలగాలి. కాని ఆ ఆలోచనను కార్యరూపంలోకి తెచ్చే వారు అరుదు. అలాంటి అరుదైన వ్యక్తే కోలాటి సుబ్బారావు అప్పిచెర్వు గ్రామానికి చెందిన ఈ రిటైర్డ్ ఉపాధ్యాయుడు, తన తండ్రి కోలాటి చినవెంకన్న జ్ఞాపకార్థంగా ఒక సామాన్య గ్రామ పాఠశాలకు అమూల్యమైన సేవ అందించారు..ఇటీవల జరిగిన మెగా పేరెంట్ డే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సందర్భంగా సుబ్బారావు హామీ ఇచ్చారు. నేను చదివిన పాఠశాల కోసం నా వంతు సహాయం తప్పక చేస్తాను ఇచ్చిన మాట నిలబెట్టారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ డి.క్షేమమూర్తి గతాన్ని మర్చిపోకుండా విద్యకు చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ మళ్లీ పాఠశాలకు తిరిగి రాగలగడం గొప్ప విశేషమని అన్నారు.సుబ్బారావు అందించిన ఈ సహాయం పిల్లల భవిష్యత్తుకు బలం చేకూర్చుతుందని ప్రశంసించారు. ఈ కార్యక్రమం లో గ్రామ వార్డ్ మెంబర్ గోగులమండ లక్ష్మీదుర్గ, ఉపాధ్యాయులు ఎం.వి. రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల బెడద

## - గ్రామ సింహాలతో పెరుగుతున్న ప్రమాదాలు
## - అధికారులు దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని కోరుచున్న ప్రజలు





వేలేరుపాడు, ప్రభాతం వార్త : వీధి కుక్కల దాడిలో గాయాల పాలైన సంఘటనలు, పసిపిల్లలు చనిపోయిన ఘటనలు ఈ మధ్యకాలంలో అనేకంగా వింటున్నాం. అదేవిధంగా వేలేరుపాడు మండలంలో విచ్చలవిడిగా గుంపులు గుంపులుగా ఎక్కడ చూసినా గ్రామ సింహాలే దర్శనమిస్తున్నాయి. జూలై , ఆగష్టు నెలలలో గ్రామ సింహాల సంఖ్య మండలంలో అధికమయ్యింది. రాత్రి వేళల్లో పయనించే వాహనదారులను వీధి కుక్కలు హడలెత్తిస్తున్నాయి. చిన్నపిల్లల నుండి పెద్దవయసు వారి వరకు ఎప్పుడు ? ఎలా ?ఎగబడతాయో తెలియక భయంతో తిరుగుతున్నారు. కొంతమంది వాహనదారుల పైకి అమాంతం ఎగబడుతున్నాయి. కొన్నిచోట్ల వాహనాల క్రిందకు ఒక్కసారిగా రావడం వలన వాహనదారులు భయాందోళనలకు గురై అమాంతం పడిపోతున్నారు. వాహనదారులు తీవ్ర గాయాలపాలవుతున్నారు. ఒక్కొక్కసారి ప్రాణాలకే ప్రమాదం జరిగేది అనే విధంగా సంఘటనలు జరుగుతున్నాయి. అధికారులు గ్రామ సింహాల పైన దృష్టి సారించి తగు చర్యలు తీసుకొని ప్రమాదాలు జరగకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.



నర్సాపురం బార్ అసోసియేషన్కు అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన బూసి విశ్వేశ్వరరావును అభినందిస్తున్న న్యాయవాదులు. బార్ అసోసియేషన్ సభ్యులు. బిజెపి నాయకుడు గునిశెట్టి శ్రీనివాస్ చదలవాడ జ్ఞాన ప్రకాష్ వైసీపీ పట్టణ అధ్యక్షులు కామన బుజ్జి తదితరులు. నరసాపురం ప్రభాతవార్త

## అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవాన్ని జయప్రదం చేయండి

జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త: అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం ఈ నెల 9వ తేదీ శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు కోట రామచంద్రపురంలోని ఐటిడిఏ గ్రౌండ్స్ లో నిర్వహిస్తున్నామని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి రాములు నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన ప్రజా ప్రతినిధులు, వివిధ గిరిజన సంఘాల నాయకులు,ప్రజా సంఘాల సభ్యులు హాజరై జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరారు.

## నేతల నేత్రాల్లో వెలుగులు నింపేదే కూటమి సర్కార్

## బడుగులకు అండగా చంద్రపవన్లు



నరసాపురం ప్రభాతవార్త :నర్సాపురం పట్టణంలోని వీవర్స్ కమ్యూనిటీ భవనాలను ప్రత్యేక నిధులతో అభివృద్ధి చేస్తామని ప్రభుత్వ విప్ చీఫ్ శాసనసభ్యులు బొమ్మిడి నాయక అన్నారు స్థానిక 18 వ వార్డులో వనవులమ్మ ఆలయం వద్ద జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేతహో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో గురువారం పాల్గొని జండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల కష్టాలను తెలుసుకొని చేనేత మగ్గాలకు 200 యూనిట్లు కరెంటు అలాగే చేనేత మరమగాలకు 500 యూనిట్లు కరెంటు ఉచితంగా ఇస్తున్నట్టు ఎన్డీఏ ప్రభుత్వం ప్రకటించింది అన్నారు. నరసాపురం పట్టణంలోని చేనేత కులాలకు చెందిన పలు వీవర్స్ యూనిట్ భవనాల అభివృద్ధికి. బారెల్ గ్రౌండ్ (స్మశాన వాటిక) కి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తామని అన్నారు. మరో విశిష్ట అతిథి తెలుగుదేశం పార్టీహో నియోజకవర్గం ఇంచార్జ్ పో త్తూరు రామరాజు మాట్లాడుతూ నియోజకవర్గం లోని చేనేత సొసైటీలను మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకొని వాటి ద్వారా చేనేత కార్మికులకు గుర్తింపు కార్డులు త్వరలోనే ఏర్పాటు చేస్తామని అన్నారు. మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకిరామ్ మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా ఎన్డీఏ ప్రభుత్వం నేతన్నల పట్ల మంచి హృదయంతో వారికి కావలసిన ఏర్పాట్లు చేయడంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ధన్యవాదాలు తెలిపారు.. అనంతరం ప్రభుత్వ విప్ చీప్ ముమ్మిడి నాయకర్ చేతుల మీదుగా చేనేత కార్మికుల ను సత్కరించారు. ఈ కార్యక్రమానికి వీవర్స్ యూనిటెడ్ ఫ్రంట్ పట్టణ అధ్యక్షులు కనకం వర ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకారుల సంఘ చైర్మన్ కొల్లు పెద్దిరాజు. మాజీ ఏఎంసీ చైర్మన్ కొప్పాడి రవీంద్రనాథ్ ఠాగూర్. మాజీ కౌన్సిలర్లు గోరు సత్యనారాయణ. మా ఊరి పెద్ద సత్యనారాయణ. సమతం చిన్న. వలవల నాని. సిర్రం నాగేంద్ర. ఆనం ఆనంద్ కుమార్. వీవర్స్ యునైటెడ్ ఫ్రంట్ కార్యదర్శి ఒగ్గు సత్యనారాయణ కోశాధికారి సమతం శివ. ఆంధ్రప్రదేశ్హో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బూడిద జోగేశ్వరరావు. సమతం వెంకటేశ్వర్లు. మోటుపల్లి దుర్గా ప్రసాద్. ఉరీటుకూరి దుర్గా ప్రసాద్. బట్ట స్వామి. తమ్మిశెట్టి శ్రీను. భక్తుల రామకృష్ణ. అతుకుల ప్రసాద్. సమతం గణేష్. వాసా రామలింగం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పలువురు చేనేత కార్మికులను సత్కరించారు. వాసా భద్రయ్య భద్రమ్మ దంపతులతో పాటు పదిమంది దంపతులను ఘనంగా సత్కరించారు. వారికి పూలమాలలు వేసి శాలువాలు కప్పారు.

## వైసిపి యూత్ అధ్యక్షుడు గోపాలరావుకు అభినందనలు

మొగల్తూరు ఆగస్టు 8 (ప్రభాతవార్త) కాళీపట్నం గ్రామ వైయస్సార్ యూత్ కమిటీ అధ్యక్షుడిగా మోకా గోపాలరావు శుక్రవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పశ్చిమగోదావరి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముదునూరు ప్రసాద్ రాజు నాయకత్వంలో యూత్ బలోపేతానికి తమ శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ప్రకటించారు. పార్టీ నాయకులు అందరి సహకారంతో యూత్ కమిటీకి ఒక ప్రత్యేక గుర్తింపు తీసుకు వస్తానని గోపాలరావు పేర్కొన్నారు. యూత్ కమిటీ అధ్యక్షుడు మోకా గోపాలరావును వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అభినందనలు తెలిపారు.

## అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవాన్ని జయప్రదం చేయండి

జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త: అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం ఈ నెల 9వ తేదీ శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు కోట రామచంద్రపురంలోని ఐటిడిఏ గ్రౌండ్స్ లో నిర్వహిస్తున్నామని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి రాములు నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన ప్రజా ప్రతినిధులు, వివిధ గిరిజన సంఘాల నాయకులు,ప్రజా సంఘాల సభ్యులు హాజరై జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరారు.

## 108 తమలపాకుల దండలతో బాల త్రిపుర సుందరి అమ్మవారికి అలంకరణ



భీమవరం ఆగష్టు 9 ప్రభాతవార్త : వరలక్ష్మి వ్రతం శ్రావణ శుక్రవారం సందర్భంగా భీమవరం మెంటే వారి తోటలోని శ్రీబాల త్రిపుర సుందరి అమ్మవారికి 108 తమలపాకుల దండలతో (10 వేల తమలపాకులు) ప్రత్యేక అలంకరణ చేశారు. ఆలయ అభివృద్ధి కమిటీ పర్యవేక్షణలో ఆలయ అర్చకులు కొమ్ము శ్రీనివాస్ చే అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. దాతలు సూర్యనారాయణ, అరుణ దంపతులు, జగదీష్, భవ్యశ్రీ, రాజేష్ యాదవ్, కళ్యాణి దంపతులు, సహస్ర సాయి, దన్విత్ సాయి కృష్ణ, దన్విక ల సహకారంతో అమ్మవారికి కుంకుమ పూజలు చేసి 108 తమలపాకుల దండలతో పూజ చేసి ప్రత్యేక అలంకరణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, బాలత్రిపుర సుందరి అమ్మవారి మహిళ బృందం పాల్గొన్నారు.

# కొత్తపల్లి లో ఫ్రైడే కార్యక్రమం



ఆత్తిలి / గణపవరం– ఆగష్టు 9 ( ప్రభాత వార్త ):గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కొత్తపల్లి సచివాలయ పాత గ్రామ పంచాయతీ ఆపీసు ఏరియాలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జె విల్సన్ బాబు, ఎంపీహెచే ఎస్ఎం. బాలమురళి కృష్ణ పాల్గొని మలేరియా పై అవగాహన కల్పించారు. దోమల బారిన పడకుండా ఇంటి ఇరు ప్రక్కల తడి లేకుండా పొడిగా ఉంచు కొనుట ద్వారా దోమలు పుట్టవని, దోమలు కుట్టుట ద్వారా వచ్చే మలేరియా, డెంగు ,చికెనుగునియా. వ్యాధులు అరికట్ట వచ్చని తెలియజేశారు. వ్యక్తిగత పరిశుభ్రత, క్లోరినేషన్ చేసిన నీటిని త్రాగుట, ఆకుపచ్చనీ ఆకుకూరలు , తీసు కోవడం వల్ల కొన్ని వ్యాధులు రాకుండా ఉంటాయని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో యూ . మేరీ, రత్నం ఏ ఎన్ ఎం .ఎం నల్లయ్య, ఆశా కార్యకర్తజె. ప్రభావతి పాల్గొ న్నారు.

# అది ఓటు హక్కు హరించే పన్నాగం




నరసాపురం, ఆగస్టు 8:– ప్రభాత వార్త :ఓటర్ల హక్కులను హరించే ,ఎస్ ,ఐ ,ఆర్ ను వ్యతిరేకిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిరసన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కవురు పెద్దిరాజు పట్టణ కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు ఇరువురు మాట్లాడుతూ ఎస్, ఐ ,ఆర్ (స్పెషల్ ఇంటెనేసి రివీస్ నెస్ ) వల్ల దేశంలో కోట్లాదిమంది ప్రజలకు రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కును కోల్పోతారన్నారు, కేంద్రంలో మోడీ ప్రభుత్వం రాజ్యాంగ వ్యవస్థలను బలహీన పరిచే విధంగా వ్యవహరిస్తుందన్నారు, ఎన్నికల కమిషన్ను బిజెపి కనుసనల్లో పెట్టుకుని వారికి అనుకూలంగా ఉన్న వాటర్ జాబితాలను రూపొందించుకుంటుందన్నారు, మహారాష్ట్ర జరిగిన ఎన్నికల్లో వాటర్ జాబితాలలో అవక తవకలు జరిగాయనే అనుమానాలు తేటతెలమవుతున్నాయన్నారు, అదేవిధంగా బీహార్ ఎన్నికల్లో అవలంబించే విధంగా ఎస్,ఐ,ఆర్ ద్వారా లక్షలాది ఓట్లు తొలగించే ఏర్పాట్లు చేయటం రాజ్యాంగ హక్కులను కాలరాయటమేనన్నారు, భారతదేశంలో 18 ఏళ్లు నిండిన పౌరులందరికీ రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కును హరించే విధంగా ఎన్నికల కమిషన్ కేంద్ర ప్రభుత్వం వాటర్ జాబితాలో అవకతవకలకు పాల్పడుతున్న విషయాలు పై న్యాయ వ్యవస్థ జోక్యం చేసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యులు బూడిద జోగేశ్వరరావు నోములకొండ పొగాకు నారాయణరావు కొడి లక్ష్మణ్ జి ఆజాద్ మండల కమిటీ సభ్యులు కౌరు నరసింహస్వామి పున్నమి అప్పలనాయుడు పైల అప్పలనాయుడు కాకర్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవం

## సిబిఆర్ ట్రస్టు ద్వారా రూ.2లక్షల - ప్రకటించిన ఎమ్మెల్యే బాలరాజు



జంగారెడ్డిగూడెం ప్రభాతవార్త : పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ఆదివాసీల అభ్యున్నతికి కట్టుబడి ఉన్న నాయకుడిగా మరోసారి తన బాధ్యతను నిరూపించుకున్నారు. ఆగస్టు 9న జరగనున్న “ప్రపంచ ఆదివాసి దినోత్సవం” సందర్భంగా జరిగే కార్యక్రమాల నిర్వహణకు ఆయన సిబిఆర్ ట్రస్టు నుండి రూ. 2 లక్షల రూపాయలు ప్రకటించారు. ఈ సందర్భంగా కేఆర్ పురం ఐటీడీఏ కార్యాలయంలో, ఏలూరు జిల్లా కి చెందిన ఏడుమండలాల అధికారులతో పాటు ఆదివాసీ సంఘాల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాల్సిన అవసరం ఉంది. ఆదివాసీలకు విద్య, వైద్యం, జీవనోపాధి అవకాశాలు కల్పించడమే నిజమైన అభివృద్ధి. ఈ దినోత్సవం వారి గౌరవానికి గుర్తుగా జరగాలి. ఆదివాసీల సాంస్కృతిక విలువలను నిలబెట్టాలంటే సామూహికంగా కృషి చేయాలి” అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని భారీ స్థాయిలో, అట్టహాసంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను శీఘ్రంగా పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో అధికారులు, సంఘాల నాయకులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. పోలవరం నియోజకవర్గంలో ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసం ప్రతి స్థాయిలో సమర్థవంతంగా పనిచేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## బధిరోన్నత పాఠశాల 40వ వార్షికోత్సవ వేడుకల్లో అందరూ భాగస్వాములు కావాలి .



భీమవరం ఆగష్టు 9 ప్రభాతవార్త : భీమవరం శ్రీవెంకటేశ్వర బధిరోన్నత (మూగ చెముడు) పాఠశాల 40వ వార్షికోత్సవ వేడుకల్లో అందరూ భాగస్వాములు కావాలని, నా సంపూర్ణ సహకారం అందిస్తానని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. బధిరోన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు, బధిర క్రీడాకారుల అసోసియేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10న నిర్వహించబోయే 40వ వార్షికోత్సవ వేడుకలకు సహకారం అందించాలని కోరుతూ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే అంజిబాబు కు వినతిపత్రాన్ని అందించారు. టిటిడి నిర్వహిస్తున్న ఈ పాఠశాలలో అనేక మంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారని, వారందరిని కూడా ఈ వేడుకల్లో సత్కరించుకోవడం గొప్ప విశేషమని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. వార్షికోత్సవ కమిటీ గౌరవాధ్యక్షులు చెరుకువాడ రంగసాయి, అధ్యక్షులు సిహెచ్ తాతారావు మాట్లాడుతూ రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో ఈ పాఠశాలలోని పూర్వ విద్యార్థులు జీవనోపాధి సాగిస్తున్నారని అన్నారు. సెప్టెంబర్ 10వ తేదీన శ్రీ వెంకటేశ్వర బదిరోన్నత పాఠశాల 40వ వార్షికోత్సవాన్ని డిఎన్నార్ రామకృష్ణ సభ భవనంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. సుమారు 400 మంది పాల్గొంటున్నారని అన్నారు. కార్యక్రమంలో వేడుకల సభ్యులు గొట్టుముక్కల శ్రీనివాస్ రాజు, రామచంద్ర రావు, జి గంగాధర్, శ్రీనివాస్ రెడ్డి, జి అప్పల స్వామి, పొత్తూరి బాపిరాజు, పత్తి హరివర్ధన్, యర్రంశెట్టి శివకృష్ణ, కొప్పినిడి బాబీ, రెడ్డి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభకు అవార్డులు

జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: ఇండియన్ టాలెంట్ ఒలింపియాడ్ 2024 – 25 లో స్థానిక ప్రతిభ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు అత్యధిక ప్రతిభ కనబరచి స్టేట్ టాపర్స్ గా నిలిచారు. ప్రతిభకు గోల్డెన్ స్కూల్ అవార్డు మరియు బెస్ట్ కోఆర్డినేటర్ అవార్డులు లభించాయి. ఎన్ హేమంత్ మ్యాథ్స్ ఒలింపియాడ్ లో స్టేట్ థర్డ్ టాపర్ అవార్డు సాధించి మెడల్ మరియు రూ. 1200 లు నగదు అవార్డును దక్కించుకున్నారు. కె. ఫణీష్ సోమిరెడ్డి సైన్స్ ఒలంపియాడ్ లో స్టేట్ ఫిఫ్త్ సాధించి మెడల్ రూ. 1000 నగదు అవార్డును సాధించుకున్నారు. మ్యాక్స్ ఒలింపియాడ్ లో ఎక్సలెన్స్ మెడల్స్ ను శివ నాగ, డింపుల్, వర్షిత రావు గెలుచుకున్నారు. ఇంగ్లీషు ఒలింపియాడ్ లో ఎక్సలెన్స్ మెడల్ ను ప్రజ్ఞత సరోజ్ గెలుచుకుంది. ఇంతటి ఘనవిజయాన్ని చేజిక్కించుకున్న ప్రతిభ ఇంగ్లీష్ మీడియం స్కూలుకు నేషనల్ లెవెల్ లో గోల్డెన్ స్కూల్ అవార్డును ఇండియన్ టాలెంట్ ఒలింపియాడ్ వారు బహూకరించారు. అదేవిధంగా బెస్ట్ కోఆర్డినేటర్ అవార్డు సైన్స్ టీచర్ చిరంజీవి మరియు మ్యాథ్స్ టీచర్ చిన్న బాబుకు ఇన్స్పైరింగ్ టీచర్స్ అవార్డ్స్ కూడా ప్రధానం చేశారు. ఈ సందర్భంగా గురువారం జరిగిన అభినందన సభలో విద్యార్థులను, ఉపాధ్యాయులను యాజమాన్యం వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు సత్యనారాయణ రెడ్డి, సుభాష్ రెడ్డి, సిందుషా రెడ్డి, ప్రిన్సిపాల్ కాసర సరోజా రెడ్డి, ఉపాధ్యాయులు బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# డి వార్మింగ్ డే టాస్క్ ఫోర్స్ సమావేశం

ఆత్తిలి / గణపవరం ( ప్రభాత వార్త )గణపవరం మండల కార్యాలయము లో గణపవరం మండల అభివృద్ధి అధికారి ఆర్. బేబీ శ్రీ, లక్ష్మి,, తహసీల్దార్, ఆధ్వర్యంలో గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పిప్పర ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వైద్యాధికారి డాక్టర్ పి. కీరణ్మయి డాక్టర్.కే. ఓంకార్ నాథ్ డాక్టర్.శ్రీ దివ్య, మండల విద్యాశాఖ అధికారి జి బాలయ్య ఆధ్వర్యంలో నేషనల్ డి వార్మింగ్ డే సందర్భంగా మండల టాస్క్ పొర్స్ సమావేశం నిర్వహించారు. అభివృద్ధి అధికారి శ్రీ లక్ష్మి,మాట్లాడుతూ మండలం లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లలో అంగనవాడి కేంద్రములలో, కాలేజీలలోఈనెల 12వ న నులిపురుగు మందులు స్కూల్లో ఇస్తారని తెలిపారు. పిప్పర పీహెచ్ సీ పరిదిలో 5650, గణపవరం పీహెచ్ సీ పరిధిలో లో 6242 మంది పిల్లలకు ఆల్బెండజోలు బిళ్ళలు వేయవలసి ఉందని తెలిపారు.



# 25 థియేటర్లలో 'అఖండ2 :తాండవం' రిలీజ్



**బాలకృష్ణ నందమూరి,** బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను, రామ్ ఆచంట, గోపీ ఆచంట, 14 రీల్స్ ప్లస్, ఎం తేజస్విని ప్రెజెంట్స్ 'అఖండ 2: తాండవం' డబ్బింగ్ పూర్తి చేసిన బాలకృష్ణ సెప్టెంబర్ 25న థియేటర్లలో రిలీజ్ 'గాడ్ ఆఫ్ ది మాసెస్' నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను డైనమిక్ అండ్ పవర్ ఫుల్ ఫోర్త్ కొలాబరేషన్ లో మోస్ట్ అవైటెడ్ హైఆక్టేన్ సీక్వెల్ 'అఖండ 2: తాండవం' తో రాబోతున్నారు. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ దశలో ఉన్న ఈ చిత్రం హై బడ్జెట్, టాప్ ప్రొడక్షన్ వాల్యూస్ తో భారీ స్థాయిలో నిర్మించబడుతోంది. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట నిర్మించిన ఈ ప్రాజెక్ట్‌ను ఎం తేజస్విని నందమూరి సగర్వంగా సమర్పిస్తున్నారు. థియేట్రికల్ రిలీజ్ సమీపిస్తున్నందున, మిగిలిన అన్ని పోస్ట్‌ప్రొడక్షన్ పనులను షెడ్యూల్ కంటే ముందే పూర్తి చేయడానికి టీం అవిశ్రాంతంగా కృషి చేస్తోంది.

తాజాగా 'అఖండ 2: తాండవం' కోసం బాలకృష్ణ డబ్బింగ్ పూర్తిచేశారు. ఇది సినిమా పనుల్లో ఒక ముఖ్యమైన మైల్ స్టోన్. మిగతా పోస్ట్‌ప్రొడక్షన్ పనులు కూడా ఫుల్ స్పీడ్‌లో జరుగుతున్నాయి. సీజీ వర్క్, రీరికార్డింగ్, ఇంకా మిగతా టెక్నికల్ పనులన్నీ ఒకేసారి చేస్తున్నారు. ఈ నెలాఖరుకల్లా పెండింగ్ పనులు మొత్తం పూర్తవుతాయి. మరో మూడు వారాల్లో ఫస్ట్ కాపీ రెడీ అవుతుంది. ఈ దసరాకు, అంటే సెప్టెంబర్ 25న సినిమా థియేటర్లలోకి వస్తుందని మేకర్స్ మరోసారి తెలియజేశారు. ఈ సినిమా టీజర్ ఇప్పటికే ఇంటర్నెట్‌లో సంచలనం సృష్టించింది. నందమూరి బాలకృష్ణను మునుపెన్నడూ లేని విధంగా ఫెరోషియస్ అవతారంలో కనిపిస్తూ అభిమానులనిప్రేక్షకులని కట్టిపడేశారు. ఈభారీ ప్రాజెక్ట్‌లో టాలీవుడ్ లక్కీ చార్మ్ సంయుక్త ముఖ్యపాత్రలోనటిస్తున్నారు. ఆమెతో పాటు ఎప్పుడూ వెర్సటైల్‌గా ఉండే ఆది పినిశెట్టి, ఇంటెన్సిటీ, డెప్త్ ఉన్నఒ కీలక పాత్రలో కనిపించ నున్నారు. హర్షాలి మల్హోత్రా ఈ సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెడుతున్నారు. ఆమె కూడా స్టోరీలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారు. ఈసినిమాకోసంఅద్భుతమైన టెక్నికల్ టీం పని చేస్తోంది. ఎస్. థమన్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించగా, సి.రాంప్రసాద్ డీవోపీగా వర్క్‌చేస్తు న్నారు. ఎడిటింగ్‌ను తమ్మిరాజు నిర్వహిస్తుండగా, ఏఎస్. ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్. భారీ అంచనాలు ఉన్న ఈ చిత్రానికి వరుస అప్‌డేట్స్‌తో ప్రమోషన్లు ముమ్మరం చేయడానికి మేకర్స్ సిద్ధమవు తున్నారు. నటీనటులు: గాడ్‌ఆఫ్‌మాసెస్ నందమూరి బాలకృష్ణ, సంయుక్త, ఆది పినిశెట్టి, హర్షాలి మల్హోత్రా. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: బోయపాటి శ్రీనునిర్మాతలు: రామ్ ఆచంట, గోపి, ఆచంట, బ్యానర్: 14 రీల్స్ ప్లస్ సమర్పణ: ఎం తేజస్విని నందమూరి, సంగీతం: థమన్ ఎస్ డిఓపి: సి.రాంప్రసాద్, సంతోష్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: కోటి పరుచూరి, ఆర్ట్: ఏఎస్ ప్రకాష్, ఎడిటర్: తమ్మిరాజు, ఫైట్స్: రామ్‌లక్ష్మణ్, పిఆర్ఓ : వంశీ శేఖర్, మార్కెటింగ్: ఫస్ట్ షో.



# కనకావతిగా రుక్మిణి వసంత్ ఫస్ట్ లుక్

**వరమహాలక్ష్మీ** పండుగ శుభ సందర్భంగా సినిమాటిక్ ఎపిక్ కాంతార చాప్టర్ 1నుంచి కనకావతి పాత్రలో హీరోయిన్ రుక్మిణి వసంత్ పాత్ర ఫస్ట్ లుక్‌ను హోంబాలే ఫిల్మ్స్ లాంచ్ చేసింది. రిషబ్ శెట్టి రచన, దర్శకత్వం వహించిన ఈ చిత్రం 2022 బ్లాక్‌బస్టర్ కాంతారకు ప్రీక్వెల్. ఈ ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులు, విమర్శకుల నుండి ప్రశంసలు పొందింది. మేకర్స్ రిషబ్ శెట్టి పుట్టినరోజున అతని ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు,. ఫస్ట్ లుక్ సోషల్ మీడియాలో భారీ సంచలనం సృష్టించింది. ఇటీవల విడుదలైన మేకింగ్ వీడియో కూడా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ఇప్పుడు, కనకావతిగా రుక్మిణి వసంత్ పాత్రలో కనిపించిన ఫస్ట్ లుక్ సినిమా చుట్టూ ఉన్న ఉత్సాహాన్ని మరింత పెంచింది. ఈ చిత్రం కాంతార యూనివర్స్‌లో మరో అద్భుతమైన అధ్యాయం కానుంది. అర్వింద్ ఎస్. కాశ్యప్ అద్భుతమైన సినిమాటోగ్రఫీ, బి.అజనీష్ లోకనాథ్ అందించిన సంగీతం, హోంబలే ఫిలిమ్స్ విజయ్ కిరగందూర్ వరల్డ్ క్లాస్ ప్రొడక్షన్ వాల్యూస్‌తో సినిమా విజువల్ వండర్‌గా ఉండబోతుంది. కాంతార చాప్టర్ 1 ప్రపంచవ్యాప్తంగా అక్టోబర్ 2, 2025న కన్నడ, తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్ భాషలలో గ్రాండ్‌గా విడుదల కానుంది.

# ఎస్‌కె ఎంటర్టైన్మెంట్ 'జటాధర' ఎపిక్ టీజర్

**రెబల్ స్టార్ ప్రభాస్** లాంచ్ చేసిన సుధీర్ బాబు, సోనాక్షి సిన్హా, జీస్టూడియోస్, ప్రేరణఅరోరా, ఎస్ కే ఎంటర్టైన్మెంట్ 'జటాధర' ఎపిక్ టీజర్ నవ దళపతి సుధీర్ బాబు, బాలీవుడ్ పవర్‌హౌస్ సోనాక్షిసిన్హా ప్రధాన పాత్రలలో నటిస్తున్న మోస్ట్ ఎవైటెడ్ సూపర్ నేచురల్ మైథలాజికల్‌థ్రిల్లర్ జటాధర. అద్భుతమైన సినిమాటిక్ అందించే ఈ పాన్‌ఇండియా ద్విభాషా చిత్రానికి వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వవహించారు. హైఆక్టేన్ విజువల్స్, పౌరాణిక ఇతి వృత్తాలతో ఈ చిత్రం గ్రేట్ సినిమా టిక్ ఎక్స్ పీరియన్స్ అందించ బోతుంది. రెబల్ స్టార్ ప్రభాస్ ఈ చిత్రం టీజర్‌ను లాంచ్ చేశారు. టీజర్ విజువల్ వండర్ గా వుంది. లోభం త్యాగం, చీకటి దైవత్యం మధ్య జరిగే పోరాటంని అద్భుతంగా ఆవిష్కరించారు. ఆకాశమంత ఆరాధన కలిగించేలా శివుని సాక్షాత్కారం టీజర్‌లో స్పిరిచువల్ హైపాయింట్.



టీజర్ మిస్టరీ, పవర్, హైస్టేక్స్ మైథాలజీతో నిండిన ప్రపంచాన్ని పరిచయం చేసింది. సుధీర్ బాబు ప్రజెన్స్ డివైన్ వైబ్స్ కలిగించింది. త్యాగంతో పుట్టిన రక్షకుడిగా కనిపించిన పాత్రలో ఆయన లుక్ అదిరిపోయింది. సోనాక్షి కలకలం సృష్టించే శక్తిగా కనిపించింది. ఈ మైథాలజికల్ సూపర్‌నేచురల్ థ్రిల్లర్ హై ఆక్టేన్ స్టోరీటెల్లింగ్, మైండ్‌బ్లోయింగ్ విజువల్స్ అదరగొట్టింది. స్కేల్, మేకింగ్, బ్యాక్‌గ్రౌండ్‌స్కోర్, ఎక్జిక్యూషన్ అన్నింట్లో నూ ఈ టీజర్ ఒక అద్భుతమైన మైథాలజికల్ స్పెక్టకిల్ రాబోతుందనే హింట్ ఇచ్చింది. 'జటాధర'లో ఇండియన్ హెరిటేజ్‌ని కటింగ్‌ఎడ్జ్ గ్రాఫిక్స్, హై కాన్సెప్ట్ నేరేటివ్‌తో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతినిపంచబోతుంది. ప్రతి ఫ్రేమ్‌లోనూ గ్రాండియర్ కనిపించింది. రిచ్ సెట్స్, అద్భుతమైన సినిమాటోగ్రఫీ, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, ఎపిక్ స్టోరీటెల్లింగ్‌తో'జటాధర' బిగ్ సినిమాటిక్ ఈవెంట్ కానుంది.

జీ స్టూడియోస్, ప్రెర్ణా అరోరా ప్రెజెంట్ చేస్తున్న ఈ సినిమాను ఉమేష్ కుమార్ బన్సాల్, ప్రెర్ణా అరోరా ప్రొడ్యూస్ చేస్తున్నారు. మ్యూజిక్ జీ మ్యూజిక్ కో., క్రియేటివ్ డైరెక్షన్ దివ్య విజయ్. జీ స్టూడియోస్ స్ట్రాటజిక్ విజనరీ ఉమేష్ కుమార్ బన్సాల్ మద్దతుతో, ప్రొడ్యూసర్స్ శివిన్ నారంగ్, నిఖిల్ నందా, అరుణ అగర్వాల్, శిల్ప సింగాల్, కోప్రొడ్యూసర్స్ అక్షయ్ కేజ్రివాల్, కుస్సుం అరోరా ఈ ప్రాజెక్ట్ కు మద్దత్తు ఇస్తున్నారు. టాయిలెట్: ఎక్ ప్రేమ్ కథ, ప్యాడ్‌మాన్, పరి వంటి హిట్స్ ఇచ్చిన ప్రెర్ణా అరోరా మళ్లీ హైకాన్సెప్ట్ సినిమాను రూపొందిస్తున్నారు. జానర్ బౌండరీలు చెరిపేసే కాన్సెప్ట్‌తో,'జటాధర' ఈ ఏడాది మోస్ట్ అవైటెడ్ థియేట్రికల్ రిలీజ్‌లలో ఒకటిగా వస్తోంది. దేశవ్యాప్తంగా థియేట్రికల్ రిలీజ్ ప్లాన్ చేస్తున్న 'జటాధర' ఇండియా సినిమాలో నెక్స్ట్ మైథాలజికల్ ఎపిక్‌గా మారబోతోంది.

# 'దిప్యారడైజ్' స్టైలిష్ అవతార్‌లో నాని



**నేచురల్‌స్టార్** నాని ,శ్రీకాంత్ ఓదెల, సుధాకర్ చెరు కూరి, ఎస్ఎల్‌వి సినిమాస్ గ్లోబల్ యాక్షనర్ 'ది ప్యారడైజ్' నుంచి మును ఎన్నడూ చూడని రగ్గడ్, స్టైలిష్ అవతార్‌లో జడల్‌గా నాని ఫస్ట్ లుక్ రిలీజ్‌నేచురల్‌స్టార్‌నాని మోస్ట్ ఎవైటెడ్ గ్లోబల్ యాక్షనర్ 'ది ప్యారడైజ్' లో ఇంతకు ముందు ఎన్నడూ చేయని క్యారెక్టర్ చేస్తున్నారు. దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో, ఎస్ఎల్‌వి సినిమాస్ బ్యానర్ పై నిర్మాత సుధాకర్ చెరుకూరి అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ నిర్మిస్తున్నారు. ది ప్యారడైజ్ నుండి నేచురల్ స్టార్ నాని ఫస్ట్ లుక్ విడుదలై అభిమానులు, ప్రేక్షకుల నుండి అద్భుతమైన రెస్పాన్స్ అందుకుంది. నాని నెవర్ బిఫోర్ లుక్ టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. రగ్గడ్ మీసం, గెడ్డం, రెండు జడలతో కనిపించిన నాని అదిరిపోయే ఫస్ట్ లుక్ ని రిలీజ్ చేశారు మేకర్స్. ఆ రెండు జడలే ఆయనకు పేరుగా మారాయి. ఇందులో ఆయన పాత్ర పేరు "జడల్". పేరు చాలా యూనిక్‌గా వుంది. పోస్టర్ కంపోజిషన్ మరింత ఫైర్ పెంచింది. ఆయన వెనక, కత్తులుబుల్లెట్లతో తయారైన ఒక భారీ రౌండ్ వీల్ ఒక రకమైన డేంజర్‌ని చూస్తోంది. పొగమంచులో ఎగిరే కాకులు ప్రతి ఎలిమెంట్‌లోనూ సింబాలిజం కట్టిపడేస్తోంది. అనే క్యాప్షన్ మరింత క్యూరియాసిటీ పెంచింది. ప్రస్తుతం ఈ ఫస్ట్ లుక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఇటీవల వచ్చిన "రా స్టేట్మెంట్" గ్లింప్స్ తర్వాత ఈ సినిమా నుండి వచ్చే ప్రతి అప్‌డేట్‌కి అంచనాలు ఆకాశాన్ని తాకాయి. ఇప్పుడు నాని ఫస్ట్ లుక్‌తో, ఆ అంచనాలను మేకర్స్ నెక్స్ట్ లెవల్ కి తీసుకెళ్లారు. డైరెక్టర్ శ్రీకాంత్ విజన్, డీటైలింగ్ గురించి దేశం మొత్తం మాట్లాడుతోంది. కేవలం పోస్టర్ కంటెంట్‌తోనే హైప్ మల్టీఫోల్డ్‌గా పెరిగిపోయింది. దసరా తర్వాత నాని శ్రీకాంత్ ఓదెల మరోసారి కలిసి చేస్తున్న ఈ సినిమా, హైదరాబాద్‌సికింద్రాబాద్ నేపథ్యంలో సాగే ఇంటెన్స్ పీరియడ్ యాక్షన్ డ్రామాగా రాబోతోంది. ఈ చిత్రంలో రాఘవ జూయాల్ ఒక కీలక పాత్రలో కనిపించనుండగా, రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్ అందిస్తున్నారు. సినిమాటోగ్రఫీని సి. సాయి, ఎడిటింగ్ నవీన్ నూలి, ప్రొడక్షన్ డిజైన్ అవినాష్ కొల్లా చేస్తున్నారు. ది ప్యారడైస్ 2026 మార్చి 26న థియేటర్లలోకి రానుంది. తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్, స్పానిష్ మొత్తం ఎనిమిది భాషల్లో రిలీజ్ అవుతూ, కొత్త బెంచ్‌మార్క్ సెట్ చేయబోతోంది. యూనివర్సల్ కంటెంట్‌తో పాన్‌వరల్డ్ రిలీజ్ అవుతూ భారతీయ సినిమాను గ్లోబల్ మ్యాప్‌లో మరింత ఎత్తుకు తీసుకెళ్లనుంది.

# 'పులిచర్ల కాంబో' మూవీ లాంచ్

**హీరోయిన్ అంజలి,** 9క్రియేషన్స్, డైరెక్టర్‌రాజశేఖర్‌రెడ్డిపులిచర్లకాంబోమూవీ గ్రాండ్ లాంఛ్ బ్యూటిఫుల్, టాలెంటెడ్ హీరోయిన్ అంజలి లీడ్ రోల్‌లో 9 క్రియేషన్స్ నిర్మాణంలో డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి పులిచెర్ల రూపొందిస్తున్న కొత్త మూవీ హైదరాబాద్ లోని మూవీ ఆఫీస్‌లో పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ చిత్రానికి రాజచంద్రశేఖర్ రెడ్డి కందుల నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి పులిచర్ల గతంలో సుడిగాలి సుధీర్‌తో "సాఫ్ట్ వేర్ సుధీర్", "గాలోడు" అనే కమర్షియల్‌గా సక్సెస్‌ఫుల చిత్రాలు రూపొందించి దర్శకుడిగాతన ప్రతిభ నిరూపించు కున్నారు. అంజలితో చేస్తున్న ఈ లేడీ ఓరియెంటెడ్ ఫిలిం ఆయన కెరీర్‌లో మరో స్పెషల్ మూవీ కానుంది .డిఫరెంట్ కాన్సెప్ట్‌తో లేడీ ఓరియెంటెడ్ జానర్‌లో సినిమా తెరకెక్కనుంది. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ త్వరలో ప్రారంభించనున్నారు. ఈసినిమాకు ప్రముఖసినిమాటోగ్రాఫర్‌సి. రాంప్రసాద్ కలర్ ఫుల్ విజువల్స్ అందించనున్నారు. ఈ చిత్రానికి పనిచేసే ఇతర నటీనటుల, సాంకేతిక నిపుణుల వివరాలు త్వరలో వెల్లడించనున్నారు. నటీనటులు : అంజలి, తదితరులు. డీవోపీ : సి.రాంప్రసాద్, బ్యానర్: 9 క్రియేషన్స్, పిఆర్ఓ: జీఎస్ కే మీడియా (సురేష్ శ్రీనివాస్), ప్రొడ్యూసర్: రాజచంద్రశేఖర్ రెడ్డి కందుల, రచన, దర్శకత్వం: రాజశేఖర్ రెడ్డి పులిచర్ల.





# 'బ్యాడ్ బాయ్' నుంచి సాంగ్ రిలీజ్

**నాగశౌర్య,** రామ్ దేశినా, శ్రీనివాసరావు చింతలపూడి, శ్రీ వైష్ణవి ఫిల్మ్స్ ప్రొడక్షన్ నంబర్ 1'బ్యాడ్ బాయ్ కార్తీక్' కలర్ ఫుల్ ఫస్ట్ సింగిల్ నా మావ పిల్లనిత్తానన్నాడే రిలీజ్ హీరో నాగశౌర్య అప్ కమింగ్ అవుట్ అండ్ అవుట్ యాక్షన్ ఎంటర్టైనర్ బ్యాడ్ బాయ్ కార్తీక్. ఈ మూవీకి రామ్ దేశినా (రమేష్) దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో నాగశౌర్య జోడిగా విధి హీరోయిన్‌గా నటిస్తోంది. శ్రీ వైష్ణవి ఫిల్మ్స్ బ్యానర్‌పై శ్రీనివాసరావు చింతలపూడి నిర్మిస్తున్నారు. నాగశౌర్య క్యారెక్టర్ ఇంటెన్స్ నేచర్ ని ప్రజెంట్ చేసిన ఈ సినిమా ఫస్ట్ లుక్ కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ ఫస్ట్ సింగిల్ నా మావ పిల్లనిత్తానన్నాడే సాంగ్ రిలీజ్ చేసి మ్యూజిక్ ప్రమోషన్స్ ని కిక్ స్టార్ట్ చేశారు. ఈ సాంగ్‌ని మెలోడీ మాస్టర్ హారిస్ జయరాజ్ వైబ్రెంట్ అండ్ ఫుట్ టాపింగ్ నెంబర్‌గా కంపోజ్ చేశారు. కాసర్ల శ్యామ్ రాసిన లిరిక్స్ మాస్ ని ఆకట్టుకునేలా వున్నాయి. కారుణ్య, హరి ప్రియ తమ ఎనర్జిటిక్ వోకల్స్ తో మెస్మరైజ్ చేశారు. ఈ సాంగ్‌లో నాగశౌర్య, విధి కెమిస్ట్రీ కలర్ ఫుల్ గా వుంది. నాగశౌర్య డ్యాన్స్ మూమెంట్స్ అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సాంగ్ కి సోషల్ మీడియాలో అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. ఈ చిత్రంలో సముద్రఖని, సీనియర్ నరేష్, సాయికుమార్, వెన్నెల కిషోర్, మైమ్ గోపి, శ్రీదేవి విజయ్‌కుమార్, వెన్నెల కిషోర్ వంటి ప్రముఖ తారాగణం కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# మ్యూజికల్ లవ్ స్టోరీ కపుల్ ఫ్రెండ్లీ



యూవీ కాన్సెప్ట్స్, సంతోష్ శోభన్ మూవీ "కపుల్ ఫ్రెండ్లీ" టీజర్ రిలీజ్, త్వరలో తెలుగు, తమిళంలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తున్న సినిమాసంతోష్ శోభన్ హీరోగా నటిస్తున్న సినిమా "కపుల్ ఫ్రెండ్లీ". ఈ చిత్రంలో మానస వారణాసి హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ ఈచిత్రాన్ని తెలుగు, తమిళ భాషల్లో గ్రాండ్‌గా నిర్మిస్తోంది. అజయ్‌కుమార్ రాజు.పి కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రానికి అశ్విన్ చంద్రశేఖర్ దర్శకత్వం వహిస్తున్నారు. మ్యూజికల్ రొమాంటిక్ లవ్ స్టోరీ మూవీగా "కపుల్ ఫ్రెండ్లీ" సినిమా తెరకెక్కుతోంది. నేడు ఈ సినిమా తెలుగుతో పాటు తమిళంలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ మేకర్స్. సాయంత్రం 4.24 నిమిషాలకు "కపుల్ ఫ్రెండ్లీ" సినిమా టీజర్ రిలీజైంది. చెన్నై నగరం బ్యాక్ డ్రాప్‌లో సాగే ఈ ప్రేమ కథా చిత్రం ప్రేక్షకులకు ఒక కొత్త ఫీల్ ఇవ్వనుంది. నటీనటులు: సంతోష్ శోభన్, మానస వారణాసి, తదితరులు. టెక్నికల్ టీమ్: ఆర్ట్ మైఖేల్ బీఎఫ్ఏ, ఎడిటర్: గణేష్ శివ, డీవోపీ: దినేష్‌పురుషోత్తమన్, మ్యూజిక్: ఆదిత్య రవీంద్రన్, ఎగ్జిక్యూటివ్‌ప్రొడ్యూసర్: ఎస్ఎస్‌వర్మ‌సమర్పణ: యూవీ క్రియేషన్స్, నిర్మాణం : యూవీ కాన్సెప్ట్స్, అజయ్‌కుమార్ రాజు పి, పీఆర్ఓ. : జీఎస్ కే మీడియా (సురేష్ శ్రీనివాస్)రచన, దర్శకత్వం: అశ్విన్ చంద్రశేఖర్ .

# గౌరీ ఫిలింస్ ప్రొడక్షన్ నం1 'పెళ్లిలో పెళ్లి'

**సుఖకర్త ఫిలింస్,** గౌరీ ఫిలింస్ ప్రొడక్షన్ నెం.1 మూవీ "పెళ్లిలో పెళ్లి" టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ లాంఛ్, త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతున్న సినిమా గౌరి ఫిలింస్ తో కలిసి సుఖకర్త ఫిలింస్ ప్రొడక్షన్ నెం.1గా "పెళ్లిలో పెళ్లి" చిత్రాన్ని నిర్మిస్తోంది. ఈ చిత్రంలో శివ సాయిరిషి, సంస్కృతి గోరే, విష్ణు ప్రియ, ఉమా మహేశ్వరరావు, తనికెళ్ల భరణి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. గణేష్ కోలి నిర్మిస్తున్న "పెళ్లిలో పెళ్లి" సినిమాకు శ్రీకాంత్ సంబరం దర్శకత్వం వహిస్తున్నారు. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ సినిమా టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ లాంఛ్ తో పాటు బ్యానర్ లాంఛ్ కార్యక్రమాన్ని హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ నటుడు తనికెళ్ల భరణి, యంగ్ హీరో ఆకాష్ జగన్నాథ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నటుడు తనికెళ్ల భరణి మాట్లాడుతూ, "పెళ్లిలో పెళ్లి" లో సినిమా ఈవెంట్ జరుగు తుంటే బయట కుండపోత వర్షం కురుస్తోంది. ఆ పరమేశ్వరుడు గంగ రూపంలో ఆశీర్వాదం పంపించాడు అనిపిస్తోంది. ఆయన "పెళ్లిలో పెళ్లి" సినిమాతో హిట్ అందుకుని బాలీవుడ్ లో సినిమాలు చేసేంతగా ఎదగాలని కోరుకుంటున్నా. డైరెక్టర్ శ్రీకాంత్ సంబరం ప్రతిభావంతుడు. హైదరాబాద్ లో సినిమా చేయడం సులువే కానీ షోలాపూర్ కు 24 క్రాఫ్టుల వాళ్లను తీసుకెళ్లి చాలా స్పీడ్ గా సినిమా రూపొందించాడు. అతనికి కూడా మంచి ఫ్యూచర్ ఉండాలని కోరుకుంటున్నా. అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎల్ రాజా మాట్లాడుతూ, "పెళ్లిలో పెళ్లి" సినిమా ఈవెంట్ కు వచ్చిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. ఈ సినిమాకు మంచి కథ కథనాలతో పాటు పాటలు, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ కుదిరాయి. ఈ సినిమాకు పనిచేసే అవకాశం ఇచ్చిన మా ప్రొడ్యూసర్ గణేష్ కోలికి థ్యాంక్స్. కంప్లీట్ ఎంటర్ టైనింగ్ మూవీ ఇది. ఈ సినిమాలో తనికెళ్ల భరణి ఒక ఇంపార్టెంట్ రోల్ చేశారు. నెక్స్ట్ రాబోయే ఈవెంట్స్ లో ఈ చిత్రం గురించి మరింతగా మాట్లాడుతా. అన్నారు. హీరోయిన్ సంస్కృతి గోరే మాట్లాడుతూ, "పెళ్లిలో పెళ్లి" సినిమా మా అందరికీ ఎంతో ఇంపార్టెంట్. ఈ సినిమాలో నటించే అవకాశం ఇచ్చిన మా దర్శక నిర్మాతకు థ్యాంక్స్ చెబుతున్నానన్నారు. నటి దివిజ మాట్లాడుతూ, "పెళ్లిలో పెళ్లి" సినిమాలో నటించే అవకాశం రావడం చాలా హ్యాపీగా ఉంది. ఈ సినిమా మా ప్రొడ్యూసర్ గణేష్ కోలి లేకుంటే ఇంత గ్రాండ్‌గా రెడీ అయ్యేది కాదు. ఈ టీమ్ తో కలిసి వర్క్ చేసిన ఎక్స్‌పిరియన్స్ మర్చిపోలేను.



"పెళ్లిలో పెళ్లి" అనే మంచి మూవీతో మీ ముందుకు త్వరలోనే రాబోతున్నాం. అన్నారు. హీరో శివ సాయిరిషి మాట్లాడుతూ, మా మూవీ ఈవెంట్ కు వచ్చి సపోర్ట్ చేస్తున్న ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. భరణికి, ఆకాష్ జగన్నాథ్ అన్నకు థ్యాంక్స్. ఎంఎల్ రాజా మంచి సాంగ్స్ ఇచ్చారు. మా మూవీ గురించి నెక్స్ట్ ప్రెస్ మీట్స్‌లో మాట్లాడుతా, త్వరలోనే రిలీజ్ కు వస్తున్న మా "పెళ్లిలో పెళ్లి" సినిమాను ఆదరిస్తారని కోరుకుంటున్నా. అన్నారు. ప్రొడ్యూసర్ గణేష్ కోలి మాట్లాడుతూ, సినిమా మేకింగ్ మీద అభిరుచితో "పెళ్లిలో పెళ్లి" చిత్రాన్ని ప్రొడ్యూస్ చేశాను. నేనూ మీతో పాటే థియేటర్స్ లో చూడబోతున్నా. ఎ. డైరెక్టర్ శ్రీకాంత్ సంబరం మాట్లాడుతూ, మా ఈవెంట్ కు పిలవగానే వచ్చిన ఆకాష్ జగన్నాథ్‌కి థ్యాంక్స్. ఆయనను ఇన్వైట్ చేసేప్పుడు నేను దేవుడిలా భావించే పూరి జగన్నాథ్‌ని కలిశాను. షోలాపూర్‌కు తెలుగు వాళ్లు వెళ్లి వందేళ్లవుతోంది. భరణి మా మూవీలోకీ రోల్ చేశారు. ఈ చిత్రం మా అందరికీ ఒక ఎమోషనల్ జర్నీ. ఆ ఎమోషన్ ప్రేక్షకులకు కూడా రీచ్ అవుతుందని నమ్ముతున్నాం. ఎంఎల్ రాజా ఇచ్చిన మ్యూజిక్ మా మూవీకి సోల్ లాంటిది. మాలాంటి కొత్త వాళ్లకు సపోర్ట్ ఇచ్చి నిలబెట్టాల్సింది మీరే. అన్నారు. యంగ్ హీరో ఆకాష్ జగన్నాథ్ మాట్లాడుతూ, ఇది పోస్టర్ లాంఛ్‌లా లేదు ప్రీ రిలీజ్ ఈవెంట్ లా గ్రాండ్ గా చేశారు. ఈ సినిమా టీమ్ చూస్తుంటే అంతా యంగ్ స్టర్స్ ఉన్నారు. ఎంకరేజ్ చేస్తున్న ప్రొడ్యూసర్ గణేష్ కోలికి, డైరెక్టర్ శ్రీకాంత్‌కి నా అభినందనలు. ఈ సినిమాలో కీ రోల్ చేసి ఈ టీమ్ కు సపోర్ట్‌గా ఉన్న భరణికి కూడా థ్యాంక్స్. సినిమా కూడా మంచి కంటెంట్‌తో ఆకట్టుకుంటుందనే నమ్ముతున్నా. టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్. అన్నారు.

# రాఘవ లారెన్స్ హీరోగా 'బుల్లెట్టు బండి'



**యువ సామ్రాట్** నాగచైతన్య లాంచ్ చేసిన రాఘవ లారెన్స్ 'బుల్లెట్టు బండి' థ్రిల్లింగ్ టీజర్ డైరీ సినిమాతో సక్సెస్ సాధించిన నిర్మాత ఫైవ్ స్టార్ క్రియేషన్స్ కతిరేసన్ మళ్లీ దర్శకుడు ఇన్నాసి పాండియన్‌తో జట్టుకట్టారు. రాఘవ లారెన్స్ హీరోగా సూపర్‌నేచురల్ యాక్షన్ థ్రిల్లర్ 'బుల్లెట్టు బండి' చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. రాఘవ లారెన్స్‌తో పాటు ఆయన తమ్ముడు ఎల్విన్ కూడా లీడ్ రోల్ చేస్తున్నారు. ఫాస్ట్ పేస్‌తో సాగే ఈ సినిమా తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో ఒకేసారి తెరకెక్కుతోంది. యువసామ్రాట్ నాగచైతన్య ఈరోజు బుల్లెట్టు బండి టీజర్‌ను లాంచ్ చేశారు. 80, 90ల్లో అభిమానుల డ్రీమ్ గర్ల్‌గా వెలుగొందిన డిస్కో శాంతి శ్రీహరి ఈ సినిమా ద్వారా 28 ఏళ్ల తర్వాత సినీ రంగంలోకి తిరిగి అడుగుపెడుతున్నారు. 1997 తర్వాత ఆమె సినిమాల్లో నటించలేదు. ఈ సినిమాలో ఆమె ఒక ముఖ్యమైన పాత్ర పోషించారు. చెన్నై, తేంకాసి, కేరళతో పాటు పలు అద్భుతమైన లొకేషన్లలో షూట్ జరిగింది. వైశాలి రాజ్, సునీల్, అరవింద్ ఆకాష్, కాళీ వెంకట్, రంగరాజ్ పాండే, ఆర్. సుందరరాజన్, చామ్స్, శివ శరా, కేపీవై వినోత్, విజే థనికై, సెంద్రాయన్ వంటి పలువురు నటులు ముఖ్య పాత్రల్లో నటించారు. దర్శకుడు ఇన్నాసి పాండియన్ మాట్లాడుతూ, ఇది ఫుల్ లెంగ్త్ సూపర్‌నేచురల్ యాక్షన్ థ్రిల్లర్. ఈ జానర్‌ను ఆడియన్స్‌కు టీజర్ అద్భుతంగా కన్వే చేస్తోంది. మొదట ఈ కథను నా డెబ్యూ ఫిల్మ్‌గా డైరెక్ట్ చేయాలనుకున్నా, కొన్ని కారణాల వల్ల సాధ్యపడలేదు. కాబట్టి ఇప్పుడు రెండో సినిమాగా చేశాను. నన్ను ఎంతగానో సపోర్ట్ చేసిన నిర్మాతలకి థ్యాంక్స్." అన్నారు.

# జొన్న పొట్టుతో బొమ్మలు



మనసు పెట్టాలే కానీ... మన చుట్టూ ఉన్న వ్యర్థాలతోనూ అద్భుతాలు చేయొచ్చు. అలాంటి ప్రయత్నంలోనే వెల్లి చాచేయా... మొక్కజొన్న పొట్టుతో అందమైన బొమ్మల్ని రూపొందించారు. దీంతో తాను ఉపాధి పొందడంతో పాటు మరికొందరికి ఆర్థిక భరోసా కల్పిస్తోంది. మరి ఈ పర్యావరణహిత ప్రయాణాన్ని మనమూ తెలుసుకుందామా! వెల్లి చాచేయాది మణిపూర్‌లోని సేనాపతి ఏర్పాటు ఓ మారుమూల గ్రామం. ఆమె జీవనోపాధికోసం పూలను సేకరించిన అమ్మేది అయితే, ఓ రోజు కూరగాయల వ్యర్థాలు పారేస్తున్నప్పుడు... మెత్తగా ఉండే మొక్కజొన్న పొట్టు ఆమెను ఆకర్షించింది. చక్కటి టెక్స్చర్, ఆకృతితో ఉన్న దానితో ఏదైనా చేయొచ్చా అన్న ఆలోచన చేసిందట. వాటిని అందంగా తీర్చిదిద్దేందుకు ప్రయోగాలెన్నో చేసింది. చివరికి పీచు, పొట్టు, పొత్తు... అన్నీ ఉపయోగించి అందమైన అమ్మాయి బొమ్మను రూపొందించింది. దానికి అక్కడక్కడా రంగులద్దింది. ఆపై ఆ బొమ్మను తన పూల దుకాణంలో పెట్టిందట. మొదట్లో ఎవరూ అది వ్యర్థాలతో చేసిందని అనుకోలేదట. ఖాతాదారుడు ఒకరు దాన్ని కొలుగోలు చేయడానికి ముందుకు రావడంతో.. దాన్ని వ్యాపారంగా మలచుకోవాలి. మొక్కజొన్న పొట్టు, సేకరించి ఎండబెట్టి వాటిని బొమ్మల్లా మార్చడం ఆరంభిం చింది. వాటికి సహజ రంగులద్ది.



సహజపదార్థాలతో చేసిన ఈ బొమ్మ బయోడిగ్రేడబుల్ కూడా కావడంతో అమ్మకాలు పెరిగాయి. లక్షల రూపాయల ఆదాయమూ అందుతోంది. అంతా చేత్తోనే చేయడం, దీనికి ఎక్కువ సమయం పట్టడం వంటి కారణాలతో మరికొంతమంది మహిళలకూ ఈ కళను నేర్పించింది. వారూ దీన్ని వ్యాపారంగా మలచుకుని ఇంటి నుంచే స్వయం ఉపాధిని అందుకుంటున్నారు. మంచి ఆలోచన కదూ! □

# ఆప్యాయత, అనురాగాలకు ప్రతీక రాఖీ పౌర్ణమి



శ్రావణమాసం రాగానే అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే ఓ గొప్ప పండుగ రాఖీ పండుగ. అన్నదమ్ములకు రాఖీ కట్టాలని అక్కాచెల్లెళ్ళు ఎంతో ఆశగా ఎదురు చూస్తుంటారు. అలాగే అన్నదమ్ములు కూడా రక్షాబంధన్ వేడుక కోసం ఎదురు చూస్తుంటారు. ఈ పండుగని రక్షాబంధన్ అని, రాఖీ పౌర్ణమి అని, జంధ్యాల పౌర్ణమి అని పిలుస్తారు. రక్షాబంధన్ పవిత్రమైన బంధం. అన్నా చెల్లెళ్ళ మధ్య అక్క తమ్ముళ్ళ మధ్య స్వచ్ఛమైన, నిష్కల్మషమైన ప్రేమకు నిదర్శనమే ఈ రాఖీ పండుగ. శ్రావణమాసంలో వచ్చే పౌర్ణమి తిధినాడు ఈ పండుగని జరుపుకుంటారు సోదరి కట్టే రాఖి సోదరునిపై గల అమితమైన ప్రేమకు ఓ తీపి గుర్తు. అంతేకాదు సోదరుల చేతికి రాఖీ కట్టి వారు పది కాలాలపాటు చల్లగా ఉండాలంటూ మనసారా కోరుకునే వ్యక్తి సోదరి. సోదరుడు రాఖీ కట్టిన సోదరిని అనుక్షణం కంటికి రెప్పలా కాపాడు కుంటానని హామీ ఇస్తాడు. సోదరీమణుల ఆప్యాయత, సోదరుల అనురాగం అమ్మా నాన్నల్లో సగమై తోడు నీడై ఉండే అన్నల పండుగ రాఖీ. ఒకే అమ్మ కడుపున పుట్టిన ఈ రక్తసంబంధం జీవితాంతం ఆనందంగా కొనసాగాలని, ఒకరికొకరు రక్షణగా ఉండాలని ఓ చిన్ని రంగుపూల తాడు సాక్షిగా కోరుకుంటారు. సోదరుడు కూడా తనకు రాఖీ కట్టిన సోదరిని జీవితాంతం కంటికి రెప్పలా కాపాడుకుంటూ కష్టసుఖాల్లో తోడుగా ఉంటానని రాఖీ పండుగ గుర్తు చేస్తుంది. రక్షాబంధన్‌లో "రక్ష" అంటే రక్షించడం అని అర్థం. అందుకే ప్రతి ఒక్క సోదరి తమ సోదరులకు రక్షా సూత్రం కడతారు. ఈ రక్షాబంధన్ కి సంబంధించిన అనేక పురాణ కథలు ప్రాచుర్యంలో ఉన్నాయి. ఈ పురాణ గాధల గురించి మనం మన పిల్లలకి, తరువాతి తరాల వారికి తెలియజేయాల్సిన అవసరం ఉంది. అందులో మనం ఒక కథ గురించి తెలుసుకుందాం. ఇంద్రుని ఇంటిపై ఓ రాక్షసి దాడి చేసి ఆక్రమించుకుంటుంది. అప్పుడు ఇంద్రుని సతీమణి రాక్షసి గురించి చెప్పి తనకు సహాయం చేయమని శ్రీ మహా విష్ణువు వద్దకు వెళ్ళి వేడుకుంటుంది. అప్పుడు ఇంద్రుని కాపాడటానికి విష్ణువు తన మణికట్టు చుట్టూ ఒత్తితో తయారు చేసిన ఓ పవిత్రమైన దారాన్ని కట్టాలని సూచిస్తాడు సచీదేవికి. అప్పుడు సచీదేవి ఆ విధంగానే విష్ణుమూర్తి చేతికి పవిత్రమైన దారాన్ని కడుతుంది. సోదరి కోరిక మేరకు విష్ణు దేవుడు ఆ రాక్షసిని నాశనం చేస్తాడు. అప్పటి నుంచి రాఖీ పౌర్ణమి వెలుగులోకి వచ్చింది. ఈ పండుగకి సంబంధించి మరో కథ కూడా ప్రాచుర్యంలో ఉంది. పురాణాల ప్రకారం శ్రీకృష్ణుడు శిశుపాలుని రక్షించే క్రమంలో సుదర్శన చక్రాన్ని ప్రయోగించినప్పుడు శ్రీకృష్ణుని చూపుడు వెలికి గాయం అవుతుంది. అది గమనించిన ద్రౌపది తన పట్టుచీర కొంగును చింపి శ్రీకృష్ణుడి చేతికి కడుతుంది. అప్పుడు శ్రీకృష్ణుడు ద్రౌపదికి ఒక హామీ ఇస్తాడు. ఎల్లవేళలా నీకు నేను ఓ అన్నగా అండగా ఉంటానని భరోసానిస్తాడు. ఇదిలా ఉండగా ఒకసారి దుశ్శాసనుడు నిండు సభలో ద్రౌపదికి వస్త్రాపహరణ చేసి అవమానిస్తున్న సమయంలో శ్రీకృష్ణుడు ఓ అన్నగా ఆమెను కాపాడే క్రమంలో రక్షణగా నిలిచాడు అని మన పురాణాలు చెబుతున్నాయి. ఈ రెండు పురాణ గాధలు కూడా శ్రావణమాసంలో పౌర్ణమి రోజున జరగడం గొప్ప విశేషం. అందుకే ఈ రోజున సోదర సోదరీమణుల మధ్య ఉన్న ప్రేమానురాగాలకు గుర్తుగా రాఖీ పండుగని మనమంతా జరుపుకుంటున్నాము. చాలామందికి రాఖీ ఎప్పుడు కట్టాలి అనే సందేహం ఉంటుంది. రాఖీ భద్రా ముహూర్తంలో కట్టాలి. దీనిని గురించి తెలుసుకుందాం. పురాణాల ప్రకారం సూర్యుని





కుమార్తె భద్రమాత. సూర్య భగవానుడికి, ఛాయాదేవికి జన్మించినటువంటి భద్ర శనిదేవుని సోదరి. ఈమె లోకాన్ని తన గుప్పెట్లో పెట్టుకోవాలనే సంకల్పంతో అందరిని ఇబ్బంది పెడుతుంటుంది. అప్పుడు బ్రహ్మదేవుడు భద్రకు బుద్ధి చెప్పాలనుకొంటాడు. ఆమె నిత్యం అంతటా సంచరిస్తూ ఉంటుంది. ఆమె ఎక్కడ ఉంటే అక్కడ మంచిది కాదు అని చెప్తారు. కాబట్టి మనం ప్రతిరోజు కూడా కరణమని, నక్షత్రమని, యోగమని, దుర్ముహూర్తమని ఇవన్నీ మనకి తటస్త పడుతుంటాయి. ముఖ్యంగా ఈ రాఖీ పండుగ రోజున రాఖీ కట్టేటప్పుడు ఈ భద్రా ముహూర్తం అనేది చూసుకోవాలి. భద్ర ఉన్నచోట మంచిది కాదు కాబట్టి భద్రా ముహూర్తం చూసుకొని రాఖీ కట్టాలి. అయితే ఈ 2025వ సంవత్సరంలో ఆగస్టు 9వ తేదీ శ్రావణ పౌర్ణమి రోజున ఉదయం సూర్యోదయం లోపలే భద్ర ముహూర్తం వెళ్లిపోతుంది. కాబట్టి సూర్యోదయం తర్వాత ఆరు గంటల నుంచి మధ్యాహ్నం ఒక గంట 30 నిమిషాలలోపు రక్షాబంధన్‌ని కట్టుకోవచ్చు. ఈ రాఖీ కట్టే ముందు తలస్నానం చేసి కొత్త బట్టలు ధరించి రాఖిని దేవుడి మందిరంలో పెట్టి దీపారాధన చేయాలి. ఆపై తిపి పదార్థాన్ని నివేదన చేయాలి. సోదరుని నుదుట కుంకుమ పెట్టి హారతి ఇచ్చి మంత్రం పఠించి రాఖీ కట్టాలి. ఈ రాఖీ కట్టేటప్పుడు పట్టించాల్సిన మంత్రం **"యేన బద్ధో బలిరాజా/ దానవేంద్రో మహాబలః/ తేన త్వమభి బద్నామి/ రక్ష మాచల మాచల"** (దీని అర్థం ఓ రక్షా బంధమా మహా బలవంతుడు రాక్షస రాజు అయిన బలి చక్రవర్తిని బంధించాము కాబట్టి నేను నిన్ను రక్షిస్తున్నాను) అంటూ ఈ మంత్రాన్ని జపించి రాఖీ కట్టాలి కట్టిన తర్వాత అన్న దగ్గర ఆశీర్వాదం తీసుకొని తీపి పదార్థం తినిపించాలి. సోదరుడు సోదరికి ఓ చక్కని బహుమతిని ఇస్తాడు. ఈ రాఖీ పౌర్ణమిని "జంధ్యాల పౌర్ణమి" అని అంటారని అనుకున్నాం కదా. దాని గురించి కూడా తెలుసుకుందాం. వివాహాది శుభకార్యాలలో ఉపనయనానికి కూడా ఎంతో ప్రాధాన్యత ఉంది. మొదటిసారి ఉపనయనం(ఒడుగు) చేసుకున్నటువంటి వటువు శ్రావణ పౌర్ణమి వరకు ఆ జంధ్యాన్ని ధరిస్తాడు. ఈ శ్రావణ పౌర్ణమి రోజున ఉపనయనయనం రోజున కట్టిన జంధ్యాన్ని తీసివేసి పూజ చేసుకుని కొత్త జంధ్యాన్ని ధరిస్తాడు. ఇలా మొదటిసారి ఉపనయనం అయిన వటువు ఈ రోజునే జందాన్ని మారుస్తాడు కాబట్టి ఈ రాఖీ పౌర్ణమిని 'జంధ్యాల పౌర్ణమి' అని కూడా అంటారు. అలాగే ఇంతకుముందు ఉపనయన చేసుకున్న వారు కూడా ఉన్న జంధ్యం మార్చి కొత్త జంధ్యం ధరిస్తారు శుభాలు కలగాలని. ఇంతటి విశిష్టతలు సంతరించుకున్న ఈ రాఖీ పౌర్ణమిని సోదర సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయతలకు, అనురాగాలకి, అభిమానానికి చిహ్నంగా పురాణ కాలం నుంచి మనమంతా జరుపుకుంటున్నాము. ఇలా మనమంతా వసుదైక కుటుంబంలోని వ్యక్తులు లాగా ఆ చంద్రార్కం ఈ భూమి ఆకాశాలు ఉన్నంతవరకు చిరంజీవిలుగా వెలిగిపోవాలని కోరుకుంటూ సోదరులందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు, జేజేలు, వందనాలు.

- పింగళి భాగ్యలక్ష్మి

# సంప్రదాయ 'కటాన్' చీరెలు

ఫ్యాషన్ ఫ్యాషన్



అన్ని మాసాల్లో మగువలు మనసు పారేసుకునేది ఏదంటే శ్రావణం అని కచ్చితంగా చెప్పేస్తాం కదూ! ఇది కేవలం పూజలు, వ్రతాలకే కాదు... మోడరన్ నెట్‌వర్కింగ్‌కో నెలవే అదనంగా పెళ్లి సందడి: ప్రతిఒక్కరూ సంప్రదాయానికి ప్రతిరూపం సిద్ధమవుతారు. బీరువాలోని పట్టుచీరలూ బయటికి వచ్చేస్తాయి. వరలక్ష్మీ వ్రతానికి అయితే ఓ కొత్త పట్టుచీర మన కలెక్షన్లలో చేరిపోతుడా అన్నట్టు ఈ వ్రతానికి ఏ చీర కొన్నారు? ఏం కొనాలని ఆలోచిస్తోంటే 'కటాన్'కి ఓటేయొచ్చు బనారసీ పట్టుచీర తెలుసుగా! దానిలో ఓ రకమే ఈ కటాన్, మొగలుల కాలం నాటినుంచీ ఉందట. ఫ్యాషన్ ప్రపంచంలో దీని గురించిన పేరేంటో తెలుసా? 'ఎవర్గ్రీన్' అనే! కట్టుకున్నవారికి ఎలిజెంట్ లుక్‌ని తెస్తుంది. ఈ చీర తయారీకి స్వచ్ఛమైన మల్బరీ సిల్క్ దారాల్ని మెలితిప్పి నేస్తారట. దీనివల్ల చీర దృఢంగానే కాదు... మెత్తగా, మృదువుగానూ ఉంటుందట. కాబట్టే, ప్రపంచవ్యాప్తంగా ఈ చీరలకు ఆదరణ ఎక్కువ. జరీవర్క్, గంటలు, నెమళ్లు, మోటిఫ్లతో కూ వాటిని సంప్రదాయ కటాన్లనీ... ముదురు రంగుల్లో ఆధునిక డిజైన్లను అద్దుకున్న వాటిని మోడరన్ కటాన్ చీరలనీ పిలుస్తారు. నిజానికి ఎక్కువగా తయారయ్యేది వారణాసిలోనే కానీ పుట్టుక జరిగింది మాత్రం పర్షియాలో అని చెబుతారు











# ఆరోగ్య భాగ్యం

+ చింతగింజలను తేనెతో గంధముతీసి పచ్చకూర్పరమును చేర్చి కంటిలో వేసుకొనిన కన్నులు నిర్మలముగా వుండును. + మజ్జిగలో సుద్ద (సున్నము) కలిపి రాసిన కాలిన పుండ్లు మానును. □

# చెలి చిట్కా

## పొన్నగంటి కూర ప్రయోజనం-2



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి


**ఆరోగ్య ప్రయోజనాలు:** అధిక పోషక విలువలున్న పొననగంటికూర అనేక ఆరోగ్యప్రయోజనాల్ని కల్గిస్తుంది. **కన్ను :** కంప్యూటర్ల ముందు కూర్చుని పనిచేసేవారికి, వీడియోగేమ్స్, సెల్, టివిలు ఎక్కువగా చూసేవారికి, ఎండలో ఎక్కువగా తిరిగేవారికి, ఎండలో పనిచేసేవారికి, యు.వి.లైట్ ప్రభావాన్ని తగ్గించి అనేక కంటిసమస్యల్ని రాకుండా ఆరికడుతుంది. పిల్లల్లో రేచీకటి, దృష్టి లోపాలు రాకుండా కళ్ళజోడు అవసరం లేకుండా చేస్తుంది. అలాగే వృద్దాప్యంలో వచ్చే కంటి సమస్యలు శుక్లాలు, అంధ్యత్వం ఆప్తాల్మియా, కంటికలక, కంటికురుపులు కంటిచూపుకి, కంటి క్రింద నల్లని వలయాలు వంగి దాదాపు 100 రకాల కంటిసమస్యల్ని రాకుండా, తగ్గించే అద్భుతమైన ఆకుకూర. **స్థూలకాయం :** బరువు తొగ్గాలనుకునేవారు దీన్ని తీసుకుండే మంచిది. పిల్లలు బరువు పెరగాలనుకునేవారు పప్పు, నెయ్యితో తింటే బరువు పెరుగుతారు. గోధుమ, బియ్యం, ఓట్స్‌లో కంటే 30% అధిక ప్రోటీన్స్ ఉండడం వల్ల పిల్లలు, స్త్రీలు, వృద్ధులకి మంచిది. **బి.పి/గుండె ఆరోగ్యం :** దీనిలోని పోషకాలు రక్తం గడ్డకట్టడాన్ని మెరుగుపరు స్తుంది. చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ మోతాదు, పరిమణాన్ని కాపాడుతుంది. రక్తప్రసరణని మెరుగుపరిచి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.గుండెకి బలాన్ని చేకూర్చి గుండె పోటు, గుండెజాబ్బులు రాకుండా కాపడుతుంది. **ఇమ్యూనిటీ :** ఆకుకూరలోని విటమిన్ సి, ఆంటి ఆక్సిడెంట్స్ వల్ల బాక్టీరియల్, వైరల్, ఫంగల్ ఇన్ఫెక్షన్స్ వర్షాకాలంలో రాకుండా రోగనిరోధకతని పెంపొందిస్తుంది. వర్షా కాలంలో ఎక్కువగా వచ్చే జలుబు, దగ్గు, గొంతునొప్పి, క్షయ, ఆస్థా, బ్రాంకైటిస్, ఇంటర్ మిటెంట్ జ్వరాలు, కఫ సంబంధమైన, దీర్ఘకాలిక వ్యాధులకి ఇది మంచి ఆహారం, కరోనా, హెచ్ఐవి, సార్స్ వంటి క్రొత్త వైరస్ వ్యాధులకి మంచి ఔషధం, **లివర్‌స్ప్లీన్ :** త్రాగుబోతుల్లో, డ్రగ్స్ వాడేవారిలో, దీర్ఘకాలిక అనారోగ్యాల వల్ల లివర్ మందకొడిగా పనిచేయడం వల్ల వచ్చే అనేక అనారోగ్యకర కాలేయ వ్యాధులకి మంచి ఆహారంగా ఔషధంగా పనిచేస్తుంది. కాలేయ కణజాలాన్ని, దాని తీరుని మెరుగుపరుస్తుంది. స్ప్లీన్‌వ్యాధులకిది మంచిది. లివర్‌ని డీటాక్స్ చేస్తుంది. **ఎముకలు :** దీనిలోని అధిక కాల్షియం, ఫాస్పరస్ మెగ్నీషియం వంటి పోషకాల వల్ల పిల్లలు ఎత్తు పెరుగుతారు. పిప్పిపళ్ళు, చిగుళ్ళ సమస్యలురావు. శాశ్వత దంతాలు త్వరగా వస్తాయి. ఎముకల ఎదుగుదలకి, ధృఢత్వానికి చాలా మంచిది. దీనివల్ల నడుంనొప్పి, తుంటి నొప్పి, ఆస్టియోఫోరోసిస్, మెడనొప్పి, కీళ్లనొప్పులు, మెకాళ్ళనొప్పులు, కండరాల, నరాల నొప్పులు తగ్గుతాయి. **జీర్ణక్రియ :** ఆకలిని కల్గించి, శరీరంలో వేడిని తగ్గించి చలువ చేస్తుంది. అజీర్ణం, ఎసిడిటీ, మొలలు, వాంతులు విరేచనాలు మల బద్ధకం, అరుచి, నోరుదుర్వాసన, నోటి అల్సర్‌ని తగ్గిస్తుంది. కడుపులో నులిపురుగుల్ని లేకుండా జీర్ణక్రియని మెరుగుపరుస్తుంది. **సౌందర్య పోషణ: జుట్టు:** వెంట్రుకలకి పోషణనిచ్చే బయోటిన్ సమృద్ధిగా ఉండడం వల్ల జుట్టు రాలడం, తెల్లబడడం వంటి కేశ సమస్యలు తగ్గి జుట్టు వత్తుగా, నల్లగా ఉంటుంది. **చర్మం:** దీనిలోని సహజసిద్ధమైన నూనెలు, పోషకాలు చర్మం సహజ సౌదర్యాన్ని కల్గిస్తుంది. చర్మంకాంతితో, మృదువుగా ఉంటుంది. మొటిమలు, నల్లని మచ్చలు, మంగు మచ్చలు, అధిక పుటు మచ్చలు, బ్లాక్‌హెడ్స్, దురదలు, మంటలు, అరిచేయి, అరికాళ్ల పగుళ్ళు, రక్త స్రావాలు, పుండ్లు, గాయాలు వంటి చర్మవ్యాధుల్ని తగ్గిస్తుంది. □

# నిమిత్తమాత్రులం!

కలియుగంలో న్యాయం ధర్మాలను, నీతి నిజాయితీలను పరిరక్షించే బాధ్యతను ఏడుకొండలవాడు తీసుకున్నాడు. ఎవరైనాసరే తిరుమల పవిత్రతకు భంగం కలిగిస్తే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. ఇది చాలా విషయాలలో చాలా సార్లు రుజువైంది కూడా. భక్తవశంకరుడై, కోరిన కోరికలు తీర్చే కలియుగ దైవమై భాసిల్లుతున్నాడు శ్రీనివాసుడు. భక్తులందరికీ వారివారి మనోసంకల్పాను సారంగా వరాలిచ్చి, వరాల దేవుడన్న బిరుదును గ్రహించాడు. వేంకటాద్రిపై వెలసిన శ్రీ వేంకటేశ్వరస్వామి అత్యంత ప్రభావం కలవారనే విషయం మనకందరికీ తెలిసిందే! వేంకటేశ్వరుడు యొక్క దివ్యమంగళ విగ్రహంలో కనిపించే తేజస్సు, ఆయన సన్నిధానంలో ఎంత సేపయినా అలాగే నిలిచిపోదామా అనే కోరికను కలిగిస్తుంది. కానీ, ఆయన దివ్యరూపాన్ని ఒక్క నిమిషానికి మించి చూడలేము. కారణం 'క్యూ' వరుసలో నిలబడే భక్తుల రద్దీయే! స్వామివారిని దర్శించి, అర్చించిన ప్రతివారి హృదయం అత్యంత ఆనందంతో నిండిపోతుంది. మొక్కుబడులు తీసుకోవడంలో ఆయనకు ప్రత్యేక ఆనందం ఉన్నట్టుంది. ఎన్ని జన్మలెత్తినా ఆయన రూపం నిత్యం మన మనస్సులో నిలబడి పోతుందంటే అతిశయోక్తికాదు. నిత్యకల్యాణం, పచ్చతోరణమై విలసిల్లే తిరుమల క్షేత్రాన్ని కలియుగ వైకుంఠం అంటారు. ఆయన మహిమలు అనంతం. నిత్యం స్వామివారికి జరిగే దీప దూప నైవేద్య అర్చన కార్యక్రమాన్ని, ఆయనకు జరుపబడే ఉత్సవాలను కోటానుకోట్ల భక్తులు చూసి తరిస్తున్నారు. □


ఆధ్యాత్మికం

# పరిమళంతో జ్ఞాపకశక్తి మెరుగు..



పరిమళద్రవ్యాల వాసనలతో బయటకి తేవొచ్చని పిట్స్ బర్గ్‌స్కూల్ ఆఫ్ మెడిసిన్ పరిశోధన బృందం తాజాగా ఓ అధ్యయనంలో తేల్చింది. జ్ఞాపకం తెచ్చుకోవడం కోసం తీవ్రంగా ఆలోచించేటప్పుడు మెదడు వెంటనే స్పందించాల్సి ఉంటుంది. అయితే తీవ్ర ఒత్తిడివల్ల మెదడులోని అక్కడి భాగం నియంత్రణకు గురవుతుంది. ఈ సమస్య ఉన్న కొందరికి కాఫీ గింజలు, లవంగ మొగ్గలు, నారింజ ఎసెన్షియల్ ఆయిల్ వంటివాటితో చేసిన కొన్నిరకాల పరిమళనద్రవ్యాల వాసనలను చూపించారు. దాంతో దూరమైన వారి జ్ఞాపకాలు క్రమేపీ తిరిగి రావడం మొదలయ్యాయి. చిన్న చిన్న విషయాలను అమ్మకిస్తే **జాగ్రత్తగా దాస్తుందని**, పిల్లలు వస్తువులను మనకిస్తారు. తీరా తిరిగి వాళ్లడిగినప్పుడే చిక్కంతా. జాగ్రత్తగా దాచిపెట్టామని మాత్రమే గుర్తుంటుంది. అయితే.. ఎంతకూ జ్ఞాపకం రాదు. పని ఒత్తిడి, ఆందోళన, కుంగుబాటు వంటివి ఎదురైనప్పు జ్ఞాపకశక్తి దూరమవుతుంది. అలాగే మెనోపాజ్ సమయంలోనూ ఇది తగ్గుతుంటుంది. దీన్ని తిరిగి తీసుకు రావడంలో పరిమళద్రవ్యాలు సహాయపడతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. మెదడులో మరుగున పడే జ్ఞాపకాలను తిరిగి కూడా ఒత్తిడి మర్చిపోయేలా చేస్తోంది. అందుకే ఉదయం ఇంటిపని మొదలుపెట్టేటప్పుడు లేదా రాత్రి నిద్రపోయే ముందు గదిని సహజసిద్ధమైన పరిమళాలతో నింపితే చాలు. జ్ఞాపకశక్తిని కాపాడుకోవచ్చు. మరిగించిన ముప్పావుకప్పు నీటిలో నాలుగు టేబుల్‌స్పూన్ల తులసి ఆకులు వేసి రెండు నిమిషాలు మరగనిచ్చి చల్లార్చాలి. దీన్ని వడకట్టి స్ప్రే సీసాలో నింపాలి. ఇందులో ముప్పావు కప్పు డిస్టిల్డ్ వాటర్, అయిదు చుక్కల నిమ్మ ఎసెన్షియల్ ఆయిల్ వేసిబాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ఇల్లంతా స్ప్రే చేస్తే చాలు. అలాగే చిన్న గిన్నె లేదా మట్టికుండలో గుప్పెడు నారింజపండు ముక్కలు ఏడెనిమిది లవంగాలు, చిన్నచిన్నగా కట్ చేసిన అయిదారు దాల్చినచెక్క ముక్కలను వేయాలి. ఇవి మునిగేలా నీటిని పోసి బాగామరిగిస్తే చాలు. ఇల్లంతా సువాసనతో నిండుతుంది. కుండీలో విరిసిన గులాబీలు నాలుగింటిని వాజ్‌లో ఉంచి భోజనబల్ల లేదా టీపాయిపై సర్దాలి. గులాబీల పరిమళం జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తూనే ఉల్లాసంగానూ ఉంచుతుంది. □

# జలుబుకు శొంఠి



వర్షాలు పడుతున్నాయి. ఈ ముసురుకి జలుబు, దగ్గు, జ్వరం.. ఇట్టే వచ్చేస్తుంటాయి. వీటితో పాటు అజీర్తి, వికారం వంటి వాటిని త్వరగా తగ్గించడానికి శొంఠి చక్కటి పరిష్కారం. ఇది మరెన్నో ఆరోగ్య ప్రయోజనాలనూ అందిస్తుంది. అవేంటో? ఇంతకీ దీన్ని ఎలా వాడాలో చూద్దామా.. ఆగని తుమ్ములు, జ్వరం వచ్చిన భావన.. ఏపనీ చేయనివ్వవు. ఇలాంటప్పుడు శొంఠిపొడికి చిటికెడు బెల్లం ముక్క కలిపి రోజూ తిని చూడండి. జలుబు పరారవుతుంది. లేదంటే చిన్న శొంఠి ముక్క, రెండు లవగంగాలు, కాస్త పసుపు, ఉప్పు నీళ్లల్లో వేసి మరిగించి, గోరువెచ్చగా ఉన్నప్పుడు తాగితే సరి. గొంతు గరగర తగ్గుతుంది. ఈ కాలంలో అన్నం తినేటప్పుడు మొదటి ముద్దలో కాస్త శొంఠి పొడి, ఆవునెయ్యి కలిపి తినండి ఇది జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. అజీర్తిని పోగొట్టి, ఆకలిని పుట్టిస్తుంది. వేడి నీళ్లల్లో శొంఠి పొడిని కలిపి మరగించి, అరచెంచా తేనె కలిపి తాగితే, ఇది శరీరంలోని కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తుంది. □

## వరల్డ్ టెస్ట్ ఛాంపియన్..
# టీమిండియాకు అగ్ని పరీక్ష



## 5 మ్యాచ్‌ల్లో 2 గెలుపు
### మరో ఐదు సిరీస్‌లను గెలవాల్సిందే

**న్యూఢిల్లీ:** ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025-27 సైకిల్‌లో పాల్గొనడం టీమిండియాకు పెద్ద అగ్ని పరీక్ష అయింది. ఇప్పటికే ఇంగ్లాండ్‌తో సిరీస్ ఆడిన తర్వాత, వెస్టిండీస్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, న్యూజిలాండ్, ఆస్ట్రేలియాతో టెస్ట్ సిరీస్‌లు ఆడాల్సి ఉంది. ఇటీవల ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్‌ను టీమిండియా ఆడింది. ఈ రెండు జట్ల మధ్య జరిగిన 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ 2-2తో డ్రాగా ముగిసింది. ఈవిధంగా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్ సైకిల్‌లో టీమ్ ఇండియా ఇప్పటివరకు 5 మ్యాచ్‌లు ఆడింది. వాటిలో రెండు గెలిచి, మరో రెండింటిలో ఓడిపోయి, ఒకటి డ్రాగా ముగిసింది. ఫలితంగా డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో ప్రస్తుతం టీమిండియా మూడవ స్థానంలో ఉంది. ఇప్పుడు ఈ సైకిల్‌లో టీమ్ ఇండియా మరో ఐదు జట్లతో టెస్ట్ సిరీస్‌లు ఆడాల్సి ఉంది. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనాలంటే వీటన్నింటినీ గెలవడం టీమిండియాకు చాలాముఖ్యం. ఇందులో భాగంగా టెస్ట్ సిరీస్‌ల షెడ్యూల్ సెప్టెంబర్ 9 నుండి ప్రారంభమయ్యే 2025 ఆసియా కప్‌లో టీం ఇండియా ఆడాల్సి ఉంది. ఆ టోర్నీ చివరి మ్యాచ్ సెప్టెంబర్ 29న జరుగుతుంది. ఇది ముగిసినతర్వాత, భారత జట్టు అక్టోబర్ 2025లో స్వదేశంలో వెస్టిండీస్‌తో రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడుతుంది. మొదటి టెస్ట్ మ్యాచ్ అక్టోబర్ 2 నుండి అహ్మదాబాద్‌లో, రెండవ మ్యాచ్ అక్టోబర్ 10 నుండి ఢిల్లీలో జరుగుతుంది. ఈ టెస్ట్ సిరీస్ తర్వాత, శుభ్‌మాన్ గిల్ అతని, బృందం నవంబర్ నెలలో స్వదేశంలో దక్షిణాఫ్రికాతో రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడాల్సి ఉంది. మొదటి టెస్ట్ మ్యాచ్ నవంబర్ 14 నుండి, రెండవ టెస్ట్ మ్యాచ్ నవంబర్ 22 నుండి ప్రారంభం అవుతాయి. దక్షిణాఫ్రికాతో టెస్ట్ సిరీస్ ఆడిన తర్వాత, భారత జట్టు ఆగస్టు 2026లో శ్రీలంకలో పర్యటిస్తుంది. ఈ పర్యటనలో రెండు జట్ల మధ్య రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ జరుగుతుంది.

ఈ మధ్యలో టీం ఇండియా టి20 ప్రపంచ కప్ 2026, ఒఐడి టి20 మ్యాచ్‌లు ఆడాలి. భారత దేశం నవంబర్ 2026లో న్యూజిలాండ్‌లో రెండు టెస్ట్ మ్యాచ్‌లు, మూడు వన్డేలు, ఐదు టి20 మ్యాచ్‌లు ఆడనుంది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్ సైకిల్‌లో టీమ్ ఇండియా తన చివరి టెస్ట్ సిరీస్‌ను 2027 జనవరిలో ఆస్ట్రేలియాతో ఆడనుంది. ఈ టెస్ట్‌ను టీమ్ ఇండియా స్వదేశంలో ఆడనుంది. టీమిండియా మిగిలిన ఐదు మ్యాచ్‌ల్లో ఎంత వరకూ ఆధిక్యం సాధించి వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌కు అర్హత సాధిస్తుందనేది ప్రశ్నార్థక మవుతోంది.



### బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో..
## సెమీ ఫైనల్‌కు భారత్ బాక్సర్లు
### దేశానికి 14 పతకాలు ఖరారు

**న్యూఢిల్లీ:** ఆసియా బాక్సింగ్ ఛాంపియన్‌షిప్-2025, అండర్ 19లో ఐదుగురు భారతీయ పురుష బాక్సర్లు సెమీఫైనల్‌కు చేరుకున్నారు. దీంతో యువత విభాగంలో భారత్‌కు మొత్తం 14 పతకాలు ఖాయం అయ్యాయి. థాయిలాండ్‌లోని బ్యాంకాక్‌లో జరుగుతున్న ఈ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ సెమీ ఫైనల్స్‌లో ఐదుగురు భారతీయ పురుషుల బాక్సర్లు, తొమ్మిది మంది మహిళా బాక్సర్లు తమ తమ వెయిట్ కేటగిరీలలో సెమీఫైనల్‌కు చేరుకుని పతకాలను ఖాయం చేసుకున్నారు. శివం (55 కిలోలు), మోసమ్ సుహాగ్ (65 కిలోలు), రాహుల్ కుందు (75 కిలోలు), గౌరవ్ (85 కిలోలు), హేమంత్ సంగ్వాన్ (90 కిలోలు) తమ ప్రత్యర్థులను అద్భుతంగా ఓడించి, అండర్ 19 విభాగంలో భారత్ 12 పతకాలతో తిరిగి వచ్చేలా చూసుకున్నారు. ఉదయం సెషన్‌లో ఉజ్బెకిస్తాన్‌కు చెందిన అబ్దులాజీజ్ అబ్దునజరోవ్‌పై పూర్తిగా ఆధిపత్యం చెలాయించిన శివం 5:0 తేడాతో విజయం సాధించి భారత విజయ యాత్రను ప్రారంభించాడు. ఆ తర్వాత మోసమ్ సుహాగ్ 65 కిలోల క్వార్టర్ ఫైనల్స్‌లో కిర్గిజ్‌స్థాన్‌కు చెందిన ముఖమ్మద్ అలింబెకోవ్‌పై 3:2 తేడాతో విజయం కొనసాగించాడు. ఆ తర్వాత రాహుల్ కుందు దక్షిణ కొరియాకు చెందిన యుంజో జియోంగ్‌పై విరుచుకుపడ్డాడు. రిఫరీ చివరికి 75 కిలోల పోటీని ఆపవలసి వచ్చింది. గౌరవ్ చివరి నాలుగు దశల్లో 85 కిలోల విభాగంలో చైనీస్ తైపీకి చెందిన కువాంగ్ యావో చెంగ్‌పై, 90 కిలోల బరువు విభాగంలో హేమంత్ సంగ్వాన్ ఉజ్బెకిస్తాన్‌కు చెందిన ముహమ్మద్రిజో సిద్దికోవ్‌పై విజయం సాధించారు. అయితే, 90+ కిలోల బరువు విభాగంలో ఇరాన్‌కు చెందిన అబ్బాస్ ఘర్షస్బీపై విజయం సాధించడంలో క్రిష్ విఫలమయ్యాడు.

### ప్రపంచ క్రీడల్లో.. టాప్ సీడ్
## అభిషేక్, మధుర నిష్క్రమణ



**న్యూఢిల్లీ:** ప్రపంచ క్రీడలు-2025లో టాప్ సీడ్ భారత కాంపౌండ్ మిక్స్‌డ్ జట్టు క్వార్టర్స్‌లో నిష్క్రమించింది. అయితే వ్యక్తిగత కాంపౌండ్ ఈవెంట్లలో నలుగురు భారతీయ ఆర్చర్లు ర్యాంకింగ్ రౌండ్‌కు చేరుకున్నారు. శుక్రవారం చైనాలోని చెంగ్డులో జరిగిన క్రీడల్లో అభిషేక్ వర్మ-మధుర ధమన్ గోంకర్‌లతో కూడిన టాప్ సీడ్ భారత కాంపౌండ్ మిక్స్‌డ్ జట్టు క్వార్టర్ ఫైనల్‌లో నిష్క్రమించింది. ఈ జంట క్వార్టర్ ఫైనల్లో (151-154) దక్షిణ కొరియా మిక్స్‌డ్ టీమ్ జోడీ యాయున్ మూన్-యున్వో లీ చేతిలో ఘోర పరాజయాన్ని ఎదుర్కొన్నారు. అభిషేక్ 80/80తో పరిపూర్ణ స్కోరు సాధించినప్పటికీ పతకం లేకుండానే పోటీ నుండి నిష్క్రమించారు. షాంఘై ప్రపంచ కప్ ఛాంపియన్ మధుర దారుణంగా ఆడింది. 8వ రింగ్‌లో మూడు షాట్లు కొట్టి 71/80 స్కోర్ చేసింది. ఇక నలుగురు ఆర్చర్లు అభిషేక్, మధుర, పర్నీత్ కౌర్, రిషబ్ యాదవ్ క్వార్టర్ ఫైనల్స్‌లో తమ స్థానాన్ని బుక్ చేసుకోవడంతో పతక ఆశలు సజీవంగానిలిచాయి. అభిషేక్, రిషబ్ వరుసగా ప్యూర్టో రికన్, గ్వాటెమాలన్ ఆర్చర్లపై సునాయాస విజయాలు సాధించి పురుషుల కాంపౌండ్ ఈవెంట్‌లో తమ స్థానాన్ని బుక్ చేసుకున్నారు. షూటాఫ్‌లో పర్నీత్ ఐదవ సీడ్ మెక్సికన్ ఆర్చర్ మరియానా బెర్నాల్‌పై విజయం సాధించింది.

## హండ్రెడ్ లీగ్‌లో..
## సూపర్ ఛార్జర్స్ విక్టరీ
### 8 వికెట్ల తేడాతో వెల్స్‌ఫైర్ ఓటమి

**న్యూఢిల్లీ:** ద హండ్రెడ్ లీగ్-2025లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ కావ్యామారన్ ఓనర్‌షిప్‌లోని నార్త్రన్ సూపర్ ఛార్జర్స్ తొలి విజయం సాధించింది. వెల్‌షఫైర్‌తో జరిగిన మ్యాచ్‌లో 8 వికెట్ల తేడాతో గెలు పొందింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన వెల్ష్‌ఫైర్ నిర్ణీత 100 బంతుల్లో 9 వికెట్లు నష్టానికి 143 పరుగులు చేసింది. వెల్ష్‌ఫైర్ ఇన్నింగ్స్‌లో జానీ బెయిర్‌స్టో (42), స్టీవ్ స్మిత్ (29) మాత్రమే చెప్పుకోదగ్గ స్కోర్లు చేశారు. కెప్టెన్ టామ్ ఏబెల్ 18, లూక్ వెల్స్ 0, టామ్ కొహ్లర్ కాడ్‌మోర్ 10, సైఫ్ జైబ్ 13, పాల్ వాల్టర్ 15, క్రిస్ గ్రీన్ 3, డేవిడ్ షేన్ 0, జోష్ హల్ 3 (నాటౌట్), రిలే మెరిడిత్ 7 (నాటౌట్) పరుగులు చేశారు. సూపర్ ఛార్జర్స్ బౌలర్లలో ఇమాద్ వసీం, మాథ్యూ పాట్స్, ఆదిల్ రషీద్ తలో 2 వికెట్లు తీయరగా, మొహ్మద్ అమిర్, టామ్ లాస్ చెరో వికెట్ దక్కించుకున్నారు. అనంతరం బరిలోకి దిగిన సూపర్ ఛార్జర్స్ మరో 11 బంతులు మిగిలి ఉండగానే కేవలం 2 వికెట్లు కోల్పోయి 144 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. జాక్ క్రాలే (38 బంతుల్లో 67, 5 ఫోర్లు, 4 సిక్సర్లు), హ్యారీ బ్రూక్ (15 బంతుల్లో 25 నాటౌట్, ఫోర్,2 సిక్సర్లు) విధ్వంసకర ఇన్నింగ్స్‌లు ఆడి సూపర్ ఛార్జర్స్‌ను విజయతీరాలకు చేర్చారు. డేవిడ్ మలాన్ (29 బంతుల్లో 41, 4 ఫోర్లు, 2 సిక్సర్లు) కూడా సుడిగాలి ఇన్నింగ్స్ ఆడాడు. వెల్ష్‌ఫైర్ బౌలర్లలో రిలే మెరిడిత్‌కు 2 వికెట్లు దక్కాయి. కాగా ఈ సీజనుకు ముందే కావ్యా నేతృత్వంలోని సన్ గ్రూప్ నార్త్రన్ సూపర్ ఛార్జర్స్‌లోని మొత్తం వాటాను కొనుగోలు చేసింది.

## హాకీ ఛాంపియన్‌గా పంజాబ్




**న్యూఢిల్లీ:** హాకీ ఇండియా సబ్ జూనియర్ పురుషుల జాతీయ ఛాంపియన్‌షిప్-2025లో హాకీ పంజాబ్ జట్టు ఛాంపియన్‌గా నిలిచింది. డివిజన్ ఎ ఫైనల్‌లో హాకీ జార్ఖండ్‌ను 4-3 తేడాతో ఓడించి పంజాబ్ జట్టు విజేతగా నిలిచింది. జార్ఖండ్, పంజాబ్ మధ్య శుక్రవారం జరిగిన ఫైనల్ మ్యాచ్ హోరాహోరీగా సాగింది. ఈ పోరులో రెండు జట్లు చివరి విజిల్ వరకు పోరాడాయి. జార్ఖండ్ రెండో క్వార్టర్‌ను ఘనంగా ప్రారంభించిన ఆశిష్ తని పూర్తి (21వ నిముషం) మరియు అనిష్ డంగ్‌డంగ్ (24వ నిముషం) వరుసగా రెండు గోల్స్ చేశారు.అయితే, అక్షిత్ సలారియా (29), వరీందర్ సింగ్ (30) వరుసగా గోల్స్ చేయడంతో హాకీ పంజాబ్ త్వరగా స్కోరును సమం చేసింది. జార్ఖండ్‌కు చెందిన సుఖ గురియా (42) ఆటను తన జట్టుకు అనుకూలంగా మార్చుకోవడానికి ప్రయత్నించాడు, కానీ పంజాబ్‌కు చెందిన మన్దీప్ సింగ్ (45, 53) డబుల్ గోల్స్ చేయడంతో పంజాబ్ జట్టు 15వ హాకీ ఇండియా సబ్ జూనియర్ పురుషుల జాతీయ ఛాంపియన్‌షిప్ 2025 ఛాంపియన్‌గా నిలిచింది. ఇక కాంస్య పతక పోరులో ఉత్తరప్రదేశ్ హాకీ జట్టు చేతిలో హాకీ మధ్యప్రదేశ్ ఓటమి చెందడంతో టోర్నమెంట్‌లో మూడో స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ ఈవెంట్ చివరి రోజున, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్ మధ్య జరిగిన మ్యాచ్ మొదటి అర్ధభాగంలో రెండు గోల్స్ ఆధిక్యంలో ఉంది. అయితే, చివరి రెండు క్వార్టర్లలో ఉత్తర ప్రదేశ్ మధ్యప్రదేశ్ జట్టును ఓడించింది,

## వాణిజ్యం

# కృత్రిమమేధలో జిపిటి5తో జాగ్రత్త



**న్యూయార్క్, ఆగస్టు 8:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ప్రపంచంలో మరో పెను సంచలనం నమోదైంది. టెక్ దిగ్గజం ఓపెన్ ఎఐ తన సరికొత్త, అత్యంత శక్తిమంతమైన ఎఐ మోడల్ జిపిటి5ను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసింది. ఈ అత్యాధునిక టెక్నాలజీని వినియోగదారులందరికీ ఉచితంగా అందుబాటులోకి తెస్తున్నట్లు ప్రకటించడం టెక్ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఈ నేపథ్యంలో టెస్లా సిఇఒ ఎలాన్ మస్క్, మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్లను ఉద్దేశించి చేసిన ఒక వ్యాఖ్య ఇప్పుడు ప్రకంపనలు సృష్టిస్తోంది. ఎలాన్ మస్క్ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ, ఓపెన్‌ఎఐ మైక్రోసాఫ్ట్‌ను బతికుండగానే మింగేస్తుందంటూ సత్య నాదెళ్లకు సూటి హెచ్చరిక జారీ చేశారు. ఎఐ రంగంలో ఓపెన్‌ఎఐకి మైక్రోసాఫ్ట్ ప్రధాన భాగస్వామిగా ఉన్న

### మైక్రోసాఫ్ట్ సిఇఒకు ఎలాన్ మస్క్ అలర్ట్!

తరుణంలో మస్క్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఓపెన్‌ఎఐ సిఇఒ సామ్ ఆల్ట్‌మన్ మాట్లాడుతూ, ఇది ఆర్టిఫిషియల్ జనరల్ ఇంటెలిజెన్స్ (ఎజిఐ) దిశగా వేసిన అతిపెద్ద ముందడుగు అని అభివర్ణించారు. జిపిటి3ని ఒక హైస్కూల్ విద్యార్థితో, జిపిటి4ని కాలేజీ విద్యార్థితో పోల్చిన ఆయన, జిపిటి5 ఒక పిహెచ్‌డీ స్థాయి నిపుణుడితో సమానమని అన్నారు. దీని సామర్థ్యం చూసి తాను భయపడ్డానన్నారు.

తాను పరిష్కరించలేకపోయిన ఒక క్లిష్టమైన సమస్యను జిపిటి5 సునాయాసంగా పరిష్కరించినప్పుడు, తాను పనికిరానివాడినని అనిపించిందని ఆల్ట్‌మన్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఎలాన్ మస్క్ హెచ్చరికపై మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్ల హుందాగా స్పందించారు. గత 50 ఏళ్లుగా ఇలాంటి ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. ప్రతిరోజూ కొత్త విషయాలు నేర్చుకోవడం, భాగస్వామ్యాలు, పోటీ అన్నీ ఉంటాయి. మా అజూర్ ప్లాట్‌ఫామ్‌పై గ్రాక్ 4 కోసం ఎదురుచూస్తున్నాం, గ్రాక్ 5 కోసం కూడా ఆసక్తిగా ఉన్నామని నాదెళ్ల బదులిచ్చారు. మైక్రోసాఫ్ట్ తన 365 కోపైలట్, గిట్‌హబ్ కోపైలట్, అజూర్ ఎఐ ఫౌండ్రీ వంటి అన్ని ప్రధాన ఉత్పత్తులలో జిపిటి 5ను అనుసంధానించినట్లు ఆయన ప్రకటించారు. మరోవైపు, తన సొంత ఎఐ ప్లాట్‌ఫామ్ గ్రాక్‌ను వెనకేసుకొచ్చిన మస్క్, ఇప్పటికీ గ్రాక్ 4 హెవీ మోడలే అత్యంత శక్తిమంతమైనదని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, ప్రముఖ ఎఐ కోడింగ్ ఎడిటర్ కర్సర్ ఎఐ కూడా తమ ప్లాట్‌ఫామ్‌లో జిపిటి5ను ఉచితంగా అందిస్తున్నట్లు ప్రకటించింది. తాము పరీక్షించిన వాటిలో ఇదే అత్యంత తెలివైన కోడింగ్ మోడల్ అని తెలిపింది. జీపీటీ5 ఉచితంగా అందుబాటులోకి రావడంతో ఏఐ రంగంలో పోటీ మరింత తీవ్రరూపం దాల్చింది.



## నాకు బోర్డు సంపూర్ణ మద్దతు
### - ఇంటెల్ సిఇఒ

**సియాటెల్, ఆగస్టు8:** కంప్యూటర్ చిప్ దిగ్గజం ఇంటెల్ కార్పొరేషన్ సిఇఒ లిప్ బు టాన్ తనకు కంపెనీ బోర్డుసభ్యుల మద్దతు పూర్తిగా ఉందని తెలిపారు. తనపై తప్పుడు ప్రచారానికి సంబంధించి వివరణ ఇచ్చేందుకు శ్వేతసౌధాన్ని సంప్రదించామన్నారు. అమెరికా, ఆర్థిక జాతీయభద్రతను మెరుగుపరిచేలా ఉన్న అధ్యక్షుడి లక్ష్యాలను పంచు కుంటానన్నారు. గతంలో తాను పనిచేసిన వాల్డన్ ఇంటర్నేషనల్; కాడెన్స్ డిజైన్ సిస్టమ్స్ గురించి తప్పుడు సమాచారం వ్యాప్తిచేసార న్నారు. ఎల్లవేళలా తాను అత్యున్నత స్థాయి న్యాయనైతిక విలువలకే కట్టుబడి ఉన్నానని ఆయన ఉద్యోగులకు రాసిన లేఖలో తెలిపారు. ప్రస్తుత కీలక స్థితిలో ఇంటెల్‌కార్పొరేషన్‌కు నాయకత్వం వహించడం కేవలం ఉద్యోగం కాదని అదొక గౌరవమని, నాపేరుప్రతిష్టలు కేవలం విశ్వాసంతోనే సాధించుకున్నట్లు చెప్పారు.మలేసియాలో పుట్టిపెరిగిన లిప్‌బుటాన్ వివాదాస్పద వ్యక్తంగా పేరుపడ్డారు. రాజీనామా చేయాలని అంటూ అమెరికా అధ్యక్షుడు తన ట్రూత్ మీడియా పోసు పెట్టడంతో అగ్గిరాజుకుంది. టాన్ తాను సొంతంగా వెంచర్‌ఫండ్లు స్థాపించి వందలాదిచైనా కంపెనీల్లో పెట్టుబడులు పెట్టినట్లు ప్రచారం జరిగింది. వాటిలోకొన్ని చైనా మిలిటరీ సంస్థలుకూడా ఉన్నట్లు ఒక అంతర్జాతీయ వార్తాసంస్థ వెల్లడించడంతో అగ్గిరాజేసుకుంది.

## సెన్సెక్స్, నిఫ్టీలకు నష్టాలు తెచ్చిన ట్రంప్ కామెంట్స్

**ముంబయి, ఆగస్టు 8:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీల్లో నష్టాలు కొనసాగుతున్నాయి. రష్యా చమురు పరంగా సమస్య పరిష్కారం అయ్యేంత వరకూ భారత్‌తో వాణిజ్య చర్చలు ఉండబోవంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌చేసిన వ్యాఖ్యలు మన మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపించాయి. దీనికితోడు ఎఫ్ఐఐల అమ్మకాలు, తొలిత్రైమాసిక ఫలితాలు ఇన్వెస్టర్లను మెప్పించలేకపోయాయి. దీనితోసూచీలు వరుసగా ఆరోవారంలోకూడా నష్టాల్లోనే ముగిసాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఎయిర్‌టెల్ వంటి కంపెనీల షేర్లు అమ్మకాల ఒత్తిడిని చవిచూసాయి. 24,400ను నిఫ్టీ తాకలేకపోయింది. మూడునెలల కనిష్టానికి చేరింది. ఇన్వెస్టర్ల సంపదగా భావించే బిఎస్ఇలో నమోదిత కంపెనీల మొత్తం విలువలు రూ.5 లక్షల కోట్లు క్షీణించి రూ.440లక్షలకోట్లకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 80,478.01 పాయింట్లవద్ద ప్రారంభం అయి రోజంతా నష్టాల్లోనే కదలింది. ఇంట్రాడేలో 79,775.84 వద్దకనిష్టాన్ని తాకింది. చివరికి 765.47 పాయింట్ల నష్టంతో 79,857.79వద్ద ముగిసింది. నిఫ్టీసైతం 232 పాయింట్లనష్టంతో 24,363.30 వద్ద స్థిర పడింది. డాలరుతోరూపాయి మారకం విలువలు 87.71గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో భారతి ఎయిర్‌టెల్, టాటామోటార్స్, కోటక్ మహీంద్ర మహీంద్ర అండ్ మహీంద్ర, యాక్సిస్ బ్యాంకు షేర్లునష్టాల్లోముగిసాయి.

### ఐపిఒ నుంచే దూసుకుపోతున్న
## ఎన్ఎస్డీఎల్ షేర్లు..!

**ముంబయి, ఆగస్టు 8:** అంతర్జాతీయంగా పేరు పొందిన డిపాజిటరీ సంస్థ నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్(ఎన్ఎస్‌డిఎల్) సంస్థ షేర్లు దూసుకుపోతున్నాయి. మూడురోజుల క్రితమే మార్కెట్‌లోకి వచ్చిన సంస్థ వరుసగా లాభాల్లో కొనసాగుతోంది.

ఐపిఒ ఇష్యూధర రూ.800 కాగా ప్రస్తుతం రూ.1324 వద్ద ట్రేడ్ అవు తోంది. తొలి పబ్లిక్ ఇష్యూలో భాగంగాషేర్లు దక్కించుకున్నవారికి 60శాతానికి పైగా ప్రతిఫ లాన్ని అందించింది. అంటే ఐపిఒలో ఎవరైనా రూ.లక్ష ఇన్వెస్ట్‌చేసి ఉంటే వారిసొమ్ము మూడు రోజుల్లోనే రూ.1.60 లక్షలు దాటిందని అంచనా వేస్తున్నారు ఈ ఐపిఒలో క్యూఐబి కోటా 103 రెట్లు కొనుగోళ్లు జరిగింది.

## ట్యారిఫ్ ఎఫెక్ట్! ఆర్డర్లు నిలిపివేసిన వాల్‌మార్ట్, అమెజాన్!




**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయం భారత వస్త్ర పరిశ్రమను పెను సంక్షోభంలోకి నెట్టింది. భారత వస్తువులపై ఏకంగా 50 శాతం సుంకం విధిస్తున్నట్లు ఆయన ప్రకటించడంతో వాల్‌మార్ట్, అమెజాన్, టార్గెట్, గ్యాప్ వంటి దిగ్గజ రిటైల్ సంస్థలు భారత్ నుంచి ఆర్డర్లను తక్షణమే నిలిపివేశాయి. ఈ మేరకు భారత ఎగుమతి దారులకు శుక్రవారం సమాచారం అందినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. పరిశ్రమకు ఏటా 4 నుంచి 5 బిలియన్ డాలర్ల (దాదాపు రూ. 35 వేల కోట్లకు పైగా) నష్టం వాటిల్లుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. వెల్‌స్పన్ లివింగ్, గోకుల్‌దాస్ ఎక్స్‌పోర్ట్స్, ఇండో కౌంట్, ట్రైడెంట్ వంటి ప్రధాన భారతీయ ఎగుమతి సంస్థలపై ఈ నిర్ణయం తీవ్ర ప్రభావం చూపనుంది. ఈ కంపెనీలు తమ మొత్తం అమ్మకాల్లో 40 నుంచి 70 శాతం వరకు అమెరికా మార్కెట్‌పైనే ఆధారపడి

అమెరికాలోని కొనుగోలుదారులు తమకు లేఖలు, ఈమెయిళ్ల ద్వారా ఈ విషయం తెలియజేశారని, తదుపరి ఆదేశాలు వచ్చేవరకు వస్త్రాలు, టెక్స్‌టైల్స్ రవాణాను నిలిపివేయాలని కోరినట్లు ఎగుమతిదారులు చెబుతున్నారు. పెరిగిన సుంకాల భారాన్ని పంచుకోవడానికి అమెరికన్ కంపెనీలు అంగీకరించడం లేదు. మొత్తం భారాన్ని భారత ఎగుమతిదారులే భరించాలని స్పష్టం చేస్తున్నాయి. ఈ కొత్త సుంకాల వల్ల ఎగుమతి ఖర్చులు 30 నుంచి 35 శాతం వరకు పెరిగే అవకాశం ఉండటంతో ఈ భారాన్ని మోయడం అసాధ్యమని పరిశ్రమ వర్గాలు అంటున్నాయి. ఈ పరిణామం ఫలితంగా అమెరికాకు వెళ్లే ఆర్డర్లు 40 నుంచి 50 శాతం వరకు పడిపోవచ్చని, తద్వారా భారత ఉన్నాయి. ఈ పరిస్థితి మన పోటీ దేశాలైన బంగ్లాదేశ్, వియత్నాంలకు వరంగా మారే ప్రమాదం ఉంది. ఆ దేశాలపై అమెరికా కేవలం 20 శాతం సుంకాన్నే విధిస్తోంది. దీంతో భారత ఎగుమతిదారులు తమ మార్కెట్ వాటాను కోల్పోతామని ఆందోళన చెందుతున్నారు. ఇది భారత పరిశ్రమకు పెద్ద ఎదురుదెబ్బ అని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీ అభిప్రాయపడింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 36.61 బిలియన్ డాలర్ల విలువైన భారత టెక్స్‌టైల్స్, వస్త్రాల ఎగుమతుల్లో అమెరికా వాటానే 28 శాతంగా ఉంది. తాజా పరిణామాలతో భారత ఎగుమతిదారులు తీవ్ర గందరగోళంలో పడిపోయారు.

## 12.5% పెరిగిన ఎస్‌బిఐ నికరలాభం!




**న్యూఢిల్లీ, ఆగస్టు 8:** దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో అద్భుతమైన ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. 2025-26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-జూన్ త్రైమాసికానికి గాను రూ. 19,160 కోట్ల నికర లాభాన్ని ఆర్జించినట్టు శుక్రవారం వెల్లడించింది. గతేడాది ఇదే సమయంతో పోలిస్తే ఇది 12.5 శాతం అధికం. గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో బ్యాంకు నికర లాభం రూ. 17,035 కోట్లుగా ఉంది. బ్యాంకు నిర్వహణ లాభం కూడా గణనీయంగా పెరిగింది. గతేడాదితో పోలిస్తే 15.49 శాతం వృద్ధితో రూ. 30,544 కోట్లకు చేరినట్టు ఎస్‌బిఐ తెలిపింది. అయితే, రుణాలపై వచ్చే వడ్డీకి, డిపాజిట్లపై చెల్లించే వడ్డీకి మధ్య వ్యత్యాసమైన నికర వడ్డీ ఆదాయం మాత్రం దాదాపు స్థిరంగా రూ. 41,072.4 కోట్ల వద్ద నిలిచింది. ఈ త్రైమాసికంలో ఎస్‌బిఐ ఆస్తుల నాణ్యత మరింత మెరుగుపడటం విశేషం. బ్యాంకు స్థూల నిరర్థక ఆస్తులు 1.83 శాతానికి తగ్గగా, నికర నిరర్థక ఆస్తులు 0.47 శాతానికి పరిమితమయ్యాయి. మంచి రుణాలు మొండి బకాయిలుగా మారే రేటును సూచించే స్లిప్పేజ్ రేషియో కూడా 0.75 శాతానికి తగ్గింది. ఇది బ్యాంకు ఆర్థిక పటిష్ఠతకు సంకేతంగా నిలుస్తోంది. వివిధ రంగాలకు అందించే రుణాల్లోనూ బ్యాంకు బలమైన వృద్ధిని నమోదు చేసింది. ముఖ్యంగా చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎస్ఎంఇ)కు ఇచ్చే రుణాలు వార్షిక ప్రాతిపదికన 19.10 శాతం పెరిగాయి. వ్యవసాయ రుణాలు 12.67 శాతం, రిటైల్ రుణాలు 12.56 శాతం చొప్పున వృద్ధి చెందాయి. కార్పొరేట్ రుణాలు 5.7 శాతం పెరిగాయి. మరోవైపు, బ్యాంకు వద్ద కరెంట్, సేవింగ్స్ ఖాతాల్లోని (కాసా) డిపాజిట్లు 8 శాతం పెరిగాయి. బ్యాంకు మొత్తం అడ్వాన్సులు రూ. 42.5 లక్షల కోట్లకు చేరాయి.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.